A-0000250

Vol. VIII
No. 1

8th July, 1974,
(Monday)
18th Ashadh, 1896 S.E.

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

	Pages
Oral Answers to Questions.	.. 1
Written Answers to Questions (Unstarred Questions)	.. 24
Privilage Motion:	
re: Convening of meeting of Venakatagiri Panchayat Samithi on 3rd July 1974 during the meeting days of the Assembly —(Ruling given: disallowed).	.. 40
Business of the House	.. 45
Matters under Rule 341:	
re: Police lathi charge on 5-7-1974 on the inmates of Social Welfare hostels in the twin cities.	. 45
Calling attention to matters of Urgent Public Importance:	
re: Government's decision to allot houses to Govt. employees before retirement.	.. 49
re: Need for reinstatement of the Labourers of the Continental Company, Visakhapatnam.	.. 51
re: Implementation of the Government's policy of employment to the "Sons of the Soil".	.. 54

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1975

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker: Sri P. Ranga Reddy

Deputy Speaker: Sri Syed Rahmat Ali

Panel of Chairmen:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

Secretary : Sri A. Shanker Reddy,
B. A., LL. B.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Purnananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

Pages

Statement by Minister for Health and Medical :

re: Problem of drug adulteration and the steps to combat the same . 58

Statement (by Minister for Social Welfare):

re: Burning of Harijan huts of Ramannapalli, Cuddapah District. . 59

Papers laid on the Table:

1. Ad Hoc Regulations to A. P. Public Service Commission Regulation, 1963. .. 63
2. Amendment to Rule 6 of A. P. Distillary Rules, 1970. . 63
3. Amendment to Medical Attendance Rules relating to Dy. Speaker, Dy. Chairman, Chief Whip. Parliamentary Secretaries, M.L.As., and M.L.Cs , 63
4. Annual Accounts of A. P. State Road Transport Corporation, 1972-1973. . 63
5. Annual Administration Report of A. P. S. R. T C., for 1972-1973. 64

Government Bill:

A. P. (Krishna and Godavari Delta area) Drainage Cess (Amendment) Bill, 1974

—(Introduced). .. 64

Point of Order

re: Supply of Printed Policy Statements on Demands in advance. 64

Voting of Demands for (1974-75)

Demand No. XXXIV—Agriculture. .. 66
Demand No. XXXVI—Animal Husbandry. 66
Demand No. XXXII— Dairy Development. . 66
Demand No. XXXVII—Fisheries. .. 66
Demand No. XXXIX—Forests, . 66
Demand No. XXXIII—Cooperation. .. 66

Appendices. Discussion—(Contd). .. 87

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES
OFFICIAL REPORT

Thirty Eighth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 8th July 1974
The House met at Half-past-Nine of the Clock
(Mr Speaker Sri P. Ranga Reddy in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS 9.30 a. m.

LOSS SUSTAINED BY AGRO INDUSTRIES CORPORATION

720—

* 3910 Q.— Sri M. Narayan Reddi (Bhodan):—Will hon. the Chief Minister be pleased to state

(a) the year-wise investment made by the Central and State Governments in Andhra Pradesh State Agro-Industries Corporation Limited since its inception in March, 1968 to 31-3-73;

(b) the year-wise loss from March 1968 to March 1973 and the cumulative loss sustained by this Corporation by 31-3-73 and the reasons for such huge losses;

(c) whether the Government have instituted any detailed enquiry or investigation into the affairs of the Corporation to ascertain the 'real reasons' for the loss; and

(d) if so, the outcome of such investigation and the action taken thereon?

Hon the Chief Minister (Sri J. Vengala Rao):—

(a) & (b) The particulars are placed on the table of the House.

(c) No, Sir,

(d) Does not arise.

* n asterisk before the name indicates correction by the Member.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

(a)

	Central	State	Total
	Rs.	Rs.	Rs.
March, 1969 to June 1969	1,47,00,000	1,53,00,000	3,00,00,000
July, 1969 to June 1970	—	—	—
July, 1970 to June 1971	24,20,000	25,00,000	49,20,000
July, 1971 to June 1972	—	25,00,000	25,00,000
July, 1972 to June 1973	73,80,000	52,00,000	1,25,80,000
	2,45,00,000	2,55,00,000	5,00,00 000

(b)

		Profit/Loss	Cumulative loss
March, 1968 to 30-6-1969	(+)	1,43,036	—
1-7-1969 to 30-6-1970	(—)	21,14,392	19,71,356
1-7-1970 to 30-6-1971	(—)	55,71,881	75,43,237
1-7-1971 to 30-6-1972	(—)	35,88, 88	1,11,27,225
1-7-1972 to 30-6-1973	(—)	46,11,000	1,57,38,225

(Provisional figures–subject to audit)

(శ్రీ) జె. వెంగళరావు :—(ఎ), (బి). వివరాలు సభాసమక్షమందు వుంచ బడ్డాయి. (సి) లేదండి. (డి) ఉద్భవించదు

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు):—అయిదు కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వము, కేంద్రప్రభుత్వము పెట్టుబడి పెట్టారు. ఇందులో ముప్పాతిక వంతులు నష్టము కలిగింది. ఈ నష్టం రావడానికి కారణాలు ఏమిటి? ట్రాక్టరులు ఇండస్ట్రీస్ కార్పొరేషను కాంపౌండునిండా పడి వున్నాయి. ఇందులో జరిగిన అవకతవకలకు బాధ్యులు ఎవరు? తీసుకున్న చర్యలుఏమి?

(శ్రీ) జె వెంగళరావు :—దీనిలో 1,57,38,000 రూ లు వరకూ లాస్ వుంది అయినప్పటికి ఇందులో అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంటునుంచి తీసుకున్న వాటిలో చాలావరకూ పనికిరాని మెషనరివుంది. సర్‌ప్లస్ స్టాఫ్ వున్నారు.

(శ్రీ) డి. వెంకటేశం (కుప్పం).—ఇయర్ వైజు టోటల్ లాస్ 1,57,38,000 రూ లు వరకూ వుందన్నారు 1973 నుంచి 1974 వరకూ యీ లాస్ ఎంతో తెలిసినదా? అయితే ఎంత?

(శ్రీ) జె. వెంగళరావు :—30-6-73 వరకూ లాస్ 1,57,38,000 రూ.లు.

(శ్రీ) సి వి కె రావు (కాకినాడ) :—1,57,38,225 రూ.లు 1972-73 వరకూ వచ్చిన క్యుమిలేటివ్ లాస్ 1971-72 వరకూ వచ్చిన లాస్ 1,11,27,225 రూ లు .1970-71 వరకూ వచ్చినది 75,43,237, 1969-70 కి 19,71,356 ఇదంతా టోటల్ చేయాలి

Let us know what that is He has given that from 1-7-1969 to 1970 the cumulative loss is Rs. 19,71,356 and from 1-7-1970 to 30-6-1971 it is Rs. 75,43,237..

Mr. Speaker :—Your question is whether the loss from 1968 to 1973 is cumulative loss. Let us find out.

(శ్రీ) జె. వెంగళరావు:—మొదటినుంచి వచ్చిన లాస్ రూ 1,58,37,000 లు.

Sri C. V. K. Rao :—I would challenge that thing. Because in the answer it has been stated Profit/Loss and for 1968-69 it is plus and for 1969-70 it is minus and the cumulative loss is shown. Yearwise it has been shown. For 1972-73 it is Rs 1 57,38,.25. And this is put... ..

మిస్టర్ స్పీకర్ :—సెకండు కాలములో ప్రాఫిట్ అండ్ లాస్ అని ఇచ్చారు.

(శ్రీ) జె వెంగళరావు :—అన్ని కలిపి క్యుములేటివ్ లాస్ వుంది.

Sri C. V. K. Rao :—If it is so, it is wrong way of putting things.

(శ్రీ) జె. వెంగళరావు :—ఒక సంవత్సరం మాత్రమే ప్రాఫిట్ వచ్చింది. మిగతా సంవత్సరాలు లాస్ వచ్చింది.

(శ్రీ) కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—లాస్‌ను రికూవ్ చేయాలంటే మహారాష్ట్ర మాదిరిగా కార్పొరేషను ఫెర్టిలైజరు ప్లాంటు పెట్టి ప్రాఫిట్ గెయిన్ చేయాలి ప్రభుత్వం ఫైనాన్షియల్ ఎయిడ్ యిచ్చి ఆ విధంగా చేస్తారా?

(శ్రీ) జె. వెంగళరావు :—నారాయణరెడ్డిగారు ఛయిర్‌మన్‌గాను, ప్రభాకరరావుగారు మరొక సభ్యులు ఆ బోర్డులో వున్నారు. వారు అంతా స్టడి చేస్తున్నారు. అభిప్రాయభేదాలు యిందులో ఏమీ లేవు. ఈ సంస్థ ప్రజలకు వుపయోగపడకుండా వుంది. హైర్ చార్జెస్‌కూడా చాలా ఎక్కువగా వున్నాయి. అసలు

యిది పుంచాలా తీసివేయాలా అనేది వుంది. పుంచితే ఎలాగ నడిపించాలనేది కూడా ఆలోచనలో వుంది.

Sri A Sreeramulu (Eluru):—The total loss is Rs. 1,57,38,225. That means this Corporation has already eaten nearly 1/3 of the capital investment. I would like to know what exactly is the nature of these losses. Is it in regard to transactions of purchase and sale of machinery or is it in regard to hiring of the machinery or top heavy administration or is it due to swindling of money by the people who are put in charge?

(శ్రీ) జె వెంగళరావు —అన్నిటిలో వుండవచ్చు, ఎందుకంటే పూర్వం అగ్రికల్చరల్ డిపార్టుమెంటులో వుండే మెషనరీ 142 లక్షలు ట్రాన్స్‌ఫరు చేశారు. 54 లక్షలు లాస్ వుంది. ఇందులో ఓవర్ హెడ్ చార్జెస్ ఎక్కువగా వున్నాయి సర్‌ప్లస్ స్టాఫ్ ను యిక్కడకు ట్రాన్స్‌ఫరు చేశారు మెషనరీ వుపయోగంలో వుండడంలేదు. అయిదారు నెలలబట్టి యిది ప్రజలకు వుపయోగంగా వుండడంలేదు, ఏమిచేయాలా అని ఆలోచిస్తున్నాను హయిర్ చార్జస్ కూడా చాలా ఎక్కువగా వున్నాయి. మెషనరీ వుంది సరిగా పనిచేయడంలేదు

(శ్రీ) వి శ్రీకృష్ణ (మంగళగిరి):—మూడు వంతుల వరకూ తినడానికి కారణాలు చాలా వున్నాయి. ఈ నష్టము వాలుగయిదు సంవత్సరాలనుంచి వుంది. ఇది కవరు చేయడానికి అగ్రికల్చరల్ డిపార్టుమెంటు నుంచి వేరేది ట్రాన్స్‌ఫరుచేసి ఒక వ్యాపారంమాదిరిగా చేశారు ఎరువుల డిస్ట్రిబ్యూషనుకూడా వారికే అప్పచెప్పారు ఒక కమిటీ వేశారు తిరిగి బోర్డుకూడా వేశారనుకోండి. ఈ లాస్ యీ విధంగా వుండడానికి కారణాలు ఇన్‌వెస్టుగేటుచేయడానికి ఒక టెక్నికల్ కమిటివేసి ఇకముందు ఇలాంటివి జరగకుండా చూస్తారా?

9.40 a.m. (శ్రీ) జె వెంగళరావు.—ఇప్పుడు ఈ కమిటీ బోర్డు. మామూలు బోర్డు ఏక్స్‌పైర్ అయిపోతే అందులో నాన్ ఆఫీషియల్సును వేసాము అది కొత్త కమిటీ కాదు. ఆ ప్లేస్‌లో వేసాము. మీరు చెప్పినట్లుగా టెక్నికల్ ఏక్స్‌పర్ట్సుతో ఒక కమిటీ వేయాలనే ఆలోచన ఉన్నది మంచి అనుభవంగలవారిని చూసి వేయాలి. అసలు దీనిని రెక్టిఫై చేయడమా లేక దానిని వైండ్ అప్ చేయడమా అనే రెండు అలోచనలు ఉన్నాయి. వాటిని గురించి ఆలోచించాలి.

(శ్రీ) కె రంగదాసు (కొల్లాపూర్):—దీనికి దాదాపు 1000 మంది టెక్నిషియన్సును ప్రభుత్వం అప్పగించడం ద్వారా ఎక్కువ నష్టం వచ్చిందనేది ప్రచారంలో ఉన్నది. మీరు ఇచ్చింది 5 కోట్ల రూపాయలు. 1000 మందిని దానికి అంటకట్టి నిర్మాణంగా పనిచేయించుకోనందువల్ల ఇంత నష్టంవచ్చింది. కాబట్టి వారిని ఎక్కడనుంచి అయితే పంపించారో అక్కడికి వాపస్ తీసుకొని ఆ లాస్ నుంచి తొలగించడానికి ప్రయత్నం ఏమైనా చేస్తారా?

(శ్రీ) జె. వెంగళరావు:—మెషినరీతోబాటు దగ్గరదగ్గరగా 291 మందిఎక్‌స్ట్రా స్టాఫ్‌ను ట్రాన్స్‌ఫర్ చేసారు రానురాను రిట్రెంచిమెంటుచేయడం, కొంత మందిని అబ్‌జార్బు చేయడం చేస్తున్నారు. సుమారు 45 లక్షలు రూపాయలు ఎంప్లాయీస్ ఓవర్ హెడ్ చార్జెస్ క్రింద ఖర్చుఅయింది.

(శ్రీ) వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—అధ్యక్షా, ఇచ్చిన స్టేటు మెంటులోని కూడిక తప్పు 2 1/2 కోట్ల లాస్‌లో ఉంది అయితే దీనికి మనం ఎంత పెట్టుబడి పెడితే అంత సెంట్రల్ గవర్నమెంటు పెట్టుబడి పెడుతుంది. అందుచేత ఇది నేచురల్‌గా వచ్చినటువంటి లాస్ మాత్రంకాదు ఇందులో కొంత ఫ్రాడ్‌కూడా ఉంది, సెంట్రల్ గవర్నమెంటునుంచి ఎయిడ్ వచ్చేటటువంటి సంస్థ ఇది. లాస్ వచ్చిందని రద్దుచేయడం కంటె దీనికి కారణాలు కనుక్కొని దానిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నిస్తారా? భవిష్యత్తులో ఫెర్టిలైజర్సే కాకుండా ట్రాక్టర్సు, పైర్సు, ఇతర ఇంప్లిమెంట్సు దీనిద్వారా సరఫరా చేస్తే రైతులకు ఎక్కువగా లాభం ఉంటుందేమో పరిశీలించి లాభాలు వచ్చేట్లు మార్చడం కోసం ఎందుకు ప్రయత్నం చేయరు?

(శ్రీ) జె. వెంగళరావు :—రద్దుచేస్తాము అని నేను చెప్పలేదు దానిని మార్చడానికి ప్రయత్నం చేస్తాము.

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— (శ్రీ) బి. వి. సుబ్బారెడ్డిగారు ఒక వారం రోజులకు చనిపోతారనగా ఒక ప్రకటన చేసారు. పూల్ ఫెర్టిలైజర్సు మార్కెటింగు ఫెడరేషను నుంచి తీసి ఆగ్రో ఇండస్ట్రీస్‌ను కార్పొరేషనుకు అప్పగిస్తున్నామని అన్నారు పూల్ ఫెర్టిలైజర్సు అంటే ఇంపోర్టెడ్ ఫెర్టిలైజర్సు. ఇక్కడికి వచ్చేటప్పటికి గోతాములు చిరిగిపోయి ఉంటాయి అవి డీల్ చేస్తే ఇంకా ఎక్కువ లాస్ వస్తుంది. మార్కెటింగు ఫెడరేషను నుంచి ఆగ్రో ఇండస్ట్రీస్‌ను కార్పొరేషనుకు తీసుకొని రావడమంటే ఉన్న లాస్ కాక ఇంకా ఎక్కువ లాస్ చేసుకొనే దానికి అవకాశం ఉన్నది ట్రాక్టర్సు ఎన్నో మిగిలి ఉన్నాయి. వాటిని అమ్మే ఏర్పాటు ఏమైనా చేస్తున్నారా? ఆగ్రో ఇండస్ట్రీస్‌ను కార్పొరేషను అగ్రికల్చర్ ఇంప్లిమెంట్సు ఎందుకు సరఫరా చేయడంలేదు? కేవలం జింకు పీట్సు మాత్రమే ఉన్నాయంటున్నారు. దీనిమీద ఏమి చర్యతీసుకుంటారు?

(శ్రీ) జె. వెంగళరావు :—ఫెర్టిలైజరు ఇవ్వాలనే ఆలోచన ఉన్నది. ఇంకా ఇవ్వలేదు. ఆగ్రో ఇండస్ట్రీస్‌ను కార్పొరేషను యాక్టివిటీసు ఎక్స్‌పెండు చేయాలి. పెట్టిసైడ్సుకాని మిక్చర్సుకాని ఇట్లాంటివి పెట్టి ఎక్స్‌పాండు చేసి సర్‌ప్లస్ స్టాఫ్‌ను యటిలైజు చేసుకొని లాసెస్‌ను రికవరి చేసుకునే ఆలోచన ఉన్నది. ఇప్పుడు పనికి రానటువంటి ట్రాక్టర్సు, బుల్‌డోజర్సు కొన్ని అమ్మివేసారు. ఇంకా కొన్ని అమ్మివేయాలని ఆలోచిస్తున్నారు

(శ్రీ) సి. వి. కె రావు :—5 కోట్ల రూపాయలలో సగం స్టేట్ గవర్నమెంటు, సగం సెంట్రల్ గవర్నమెంటు పెట్టుబడి పెడితే సుమారు 2 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది దీన్నిబట్టి ఎంత అసమర్థతగా పని చేస్తున్నదో తెలుస్తున్నది. ముఖ్యమంత్రిగారు ఇంత మెత్తగా చెబుతున్నారంటె నేను ఆశ్చర్యపడుతున్నాను, దీనికి ఎవరు బాధ్యులో వారిమీద చర్య తీసుకొనడానికి ఎందుకు పూనుకోలేదు. కమిటీలు పెట్టడం చాలదు ఈ కమిటీల వ్యవహారాలు సరిపోవు. ఈ వ్యవహారంలో మీరు ఏమి చేయదలచుకున్నారో అసెంబ్లీ క్లోజ్ అయ్యేలోగా తెలియజేస్తారా?

(శ్రీ జె వెంగళరావు :— మొత్త, గట్టి సమస్య ఎక్కడ ఉంది దీనిని రెక్టిఫై చేసి ప్రజలకు ఉపయోగపడేటట్లు చూడాలని ఆలోచిస్తున్నాము.

(శ్రీ సి వి కె రావు :— ముఖ్యమంత్రిగారు ఈ విధంగా చెబితే ఎలాగ ? I want discussion on this, Sir.

Mr. Speaker :— You send a requisition.

Sri C. V. K. Rao :— Yes Sir.

PUNCH OPERATORS OUSTED IN BUREAU OF ECONOMICS AND STATISTICS

721—

*3625 Q.— Sri Nallapareddi Sreenivasul Reddi :—Will hon. the Chief Minister be pleased to state

(a) how many punch operators have been ousted in the Department of Bureau of Economics and Statistics as soon as the World Agriculture Census Scheme was closed ; and

(b) whether the ousted employees will be absorbed in other Departments ?

Sri J. Vengal Rao :—(a) 135, Sir.

(b) No. Sir, they should seek employment through the Employment Exchange like other temporary Government employees ousted from service.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, ఇతర డిపార్టుమెంట్సులో కాకపోయినా బ్యూరో ఆఫ్ ఎకనమిక్సు అండ్ స్టాటిస్టిక్సు డిపార్టుమెంటులో అయినా ఖాళీలు వచ్చినప్పుడు వారిని తీసుకునే దానికి అవకాశం ఉంది కదా ? ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలను అడగకుండా వారు అందులోనే పని చేసారు కాబట్టి వేరే డిపార్టుమెంటులో అయితే ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలను అడగాలి. వాళ్ల పేర్లు వస్తేనే సెలక్టు చేసుకోవాలి పని చేసి ఊస్టు అయిన డిపార్టుమెంటు కాబట్టి ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజిని అడగకుండా రాబోయే ఖాళీలలో వారిని భర్తీ చేస్తారా ?

(శ్రీ జె వెంగళరావు :— దానిలో ఖాళీలు వచ్చినప్పుడు కూడా ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీద్వారానే రావాలి

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఉన్నటువంటి రూల్సు అవి కావు అదే డిపార్టుమెంటు అయితే ఊస్టు అయిన వారిని రాబోయే వేకెన్సీలలో మళ్లీ అజ్జార్బు చేసుకోవచ్చును. వేరే డిపార్టుమెంటులో అయితే ఎంప్లాయిమెంటును అడగాలి. రూల్సు కొంచెము వెరిఫై చేసి చెబితే బాగుంటుంది.

(శ్రీ జె. వెంగళరావు :— వెరిఫై చేసి చూస్తాము.

Lift Irrigation Schemes in Cuddapah District

722—

* 3184 Q.—Sri R. Seetharamaiah (Kamalapuram) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether any representations have been given by R. Seetharamaih, M.L.A. to start lift irrigation works on both the sides of Pennar Kundu and Papagni rivers in Cuddapah District which is a a Chronic famine area and to locate an Engineering Division therefor ;

(b) whether the Government will take steps to locate an investigation division, separately in Cuddapah district ; and

(c) whether estimates have been prepared for new schemes on both the sides of the above mentioned rivers, so far, during 1973 ?

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurthy Naidu, deputised for the Chief Minister) :—(a) Yes, Sir.

(b) & (c) No, Sir.

శ్రీ డి వెంకటేశం :—'ఎ' కి సమాధానం చెబుతూ ఎస్ అన్నారు, కాని అధిక భాగం నీళ్లు వేస్టుగా పోతున్నాయి. ప్రభుత్వం మహారాష్ట్ర స్టేట్ లాగా పంపింగు స్కీము చేస్తే వ్యవసాయం డెవలప్ చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం పునరాలోచన చేస్తుందా ?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు :—అధ్యక్షా, లిఫ్టు ఇరిగేషను స్కీము కార్పొరేషను పెట్టాము. దానిలో ఇవన్నీ తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాము.

Construction and Repairs of Chilamakuru Tank of Kamalapuram Taluk

723—

* 3141 Q.—Sri R. Seetharamaiah :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the amount spent so far for the construction and repairs of Chilamakuru Tank of Kamalapuram Taluk, Cuddapah District ;

(b) what are the works yet to be completed ; and

(c) when they will be completed ?

Sri V. Krishnamurthy Naidu : (a) Rs. 3,17,818/-

(b) Formation of bund is almost completed, except for closure of breaches which occured on 7-9-1968. In some places, the bund is not up to the required standards. Some revetment, ordinary repairs at up stream and down stream sides of Calingulah, balance portion of earth work to channels, Cross Mesonry and Cross Drainage works are yet to be completed.

(c) They will be taken up after the revised estimate which is under examination in cosultation with the Chief Engineer, (Minor Irrigation) is approved by the Government.

(శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— పూర్తి చేయడానికి ఎంత కాలం అయినది?

(శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— [illegible] పాల్గొంచాము. ఫండ్సు లేక ఇంతవరకు పూర్తి చేయలేదు [illegible] పూర్తి చేస్తాము.

(శ్రీ విజయలక్ష్మామణి (తిరుపతి) :— ఎప్పుడు పూర్తి చేస్తారు? మంత్రి గారు హామీ ఇవ్వాలి.

(శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు [illegible] ముగించే వచ్చే సంవత్సరం నీరు ఇస్తాము.

STATE GOVERNMENT CONSENT ON GANGA KAVERI SCHEME

724--

*8313 Q.—Sarvasri Nissankarao Venkata Ratnam (Guntur) Nallapareddi Srinivasul Reddi :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the State Government conveyed its consent to the Ganga-Kaveri scheme initiated by Sri K. L. Rao, the then Central Minister for Irrigation and Power ;

(b) if so, the relative merits and demerits of the scheme, so far as this State is concerned, as per the opinion of the Chief Engineer;

(c) whether the estimate of the cost of mapping and surveying of Ganga-Kaveri scheme entrusted to the Pre-Investment Map Production and Survey Training Centre at Hyderabad has been prepared; and

(d) if so, the estimated cost ?

Sri V. Krishnamurthy Naidu :- (a) No, Sir. The proposed scheme is still in stage of formulation by the Central Water and Power Commission ;

(b), (c), & (d) do not arise.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— అన్నట్లుగా ఇనీ సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషను ఆధ్వర్యంలో ఎస్టిమేట్సు వేయడం జరుగుతుందా? రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఎంతవరకు ఉంటుంది. ఈ పథకం ప్రతిపాదనల వివరాలు ఉంటే చెబుతారా ?

(శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— దీని ప్రకారంగా మొదటి స్టేజిలో 40 వేల క్యూసెక్కు was proposed to be lifted by 2,100 ft. into a canal which flows into Barigi Dam. From there, it flows into a canal. అక్కడి నుంచి పోచంపాడులోకి తీసుకొనివచ్చి అక్కడనుంచి గోదావరి రివర్‌లోనికి తీసుకొనివస్తారు. అక్కడి నుంచి శ్రీశైలం తీసుకొని వచ్చి శ్రీశైలం డామ్‌నుంచి కృష్ణా రివర్‌లోకి తీసుకొనివచ్చి. from there it will be divered to Kauvery to MetturDam in Tamil Nadu. మొడిపైచేసిన తరువాత 40 వేల క్యూసెక్కు of water from Ganga river has to be lifted by .925 ft. అక్కడినుంచి అది బరిగి డామ్‌లోకి వచ్చి బరిగి డామ్‌లోనుంచి ఇచ్చంపల్లి డామ్‌నుంచి గోదావరి నదిలోకి పడి తరువాత అక్కడ 800 ఫీట్ లిఫ్ట్‌చేయాలి. లిఫ్ట్‌చేసి it goes to Srisailam Dam

20,000 cusecs of Godavary water has to be taken from Ichampally for 120 days. దానినుంచి చూస్తే ఇప్పుడు ఉన్నటువంటి పరిశీలన ప్రకారంగా మన ఆంధ్ర పరిదేశ్‌కు బెనిఫిట్సు కన్నా నష్టం ఎక్కువ ఉంటుందని అనుమానంగా ఉంది కాని ఇది ఫారమ్యులేషనులో ఉంది కాబట్టి దానిపై తగిన వివరాలు తీసుకొని కాని మనం ఏమి చూశను తీసుకుంటాము అని నిర్ణయం చేయలేము.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఇటీవల ముద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రిగారు ఒక ప్రకటన చేసారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో కృష్ణా—పెన్నారు విషయంగా సంప్రదింపులు జరుపుతున్నాము ఇది గంగా—కావేరి లింకు ప్రాజక్టుకు మొదటి దశ అవుతుంది, ప్రధమ సోపానం అవుతుందని ఒక ప్రకటన చేశారు. అలాంటి చర్చలు రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్యన జరుగుతున్నాయా? దాని వివరాలు ఏమిటి?

(శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు :—ఈ మధ్యన అటువంటి ప్రయత్నాలు ఏమీ చేయడంలేదు. ఇంతకుముందే దీని ఫార్మేషను వచ్చేప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌కు కూడా వ్రాయడం జరిగింది మనం కూడా వివరాలు తీసుకొనడం జరిగింది.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు దాదాపు పది వేలు కోట్లు దానికి అవుతుందని అంటున్నారు. ఇంత ప్రాజెక్టు చేపట్టడం విషయం మనము ఊహించలేము. బహుశా ప్రభుత్వము కూడ అంగీకరిస్తుందని అనుకొంటాను. ఈ లోపల గోదావరి కృష్ణ లింక్ కెనాల్ దీనివల్ల వాయిదా పడకుండా, వాటర్ డిస్ప్యూట్ గోదావరిది కూడ తేలిన తరువాత, అది తేలిపోయేకల్లా మనము ఈ గోదావరి వాటరును కృష్ణాకు తరలించినట్లయితే, మనకు ఉండేటటువంటి నీటి తగాదాలు చాలా పరిష్కారము అయిపోయి అన్ని ప్రాంతాలకు అనువర్తించేటటువంటి పద్ధతిలో ఉపయోగపడుతుంది కాబట్టి దీంట్లో అది మునిగిపోకుండా మాత్రం ప్రత్యేకంగా దీన్ని గురించి ఇన్వెస్టిగేషన్ కొరకు ప్రభుత్వము పూనుకొంటుందా? 9-50 a. m.

(శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఈ ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. కాని కృష్ణా వాటరు డిస్ప్యూట్ అవార్డు వచ్చిన తరువాత, దాని మీద క్లారిఫికేషన్సు అడిగినాము. అదంతా ఫైనలైజ్ అయితే గాని మనము గోదావరి నుంచి కృష్ణాకు వాటరు తీసుకురానడానికి ప్రయత్నించడం మంచిదికాదని ప్రభుత్వము యొక్క అభిప్రాయం. కాని ఆలోచన మాత్రం ప్రభుత్వానికి ఉన్నది.

Sri A. Sreeramulu :-The Minister while answering 'a' said 'No'. and for the other clauses 'that do not arise'. Later he gave some particulars. This is a gigantic scheme of national importance worked out by the eminent engineer from our State. We have high stakes in this particular scheme. Unless the State Government goes into the merits and demerits, it is not possible for the State Government to say whether it is advantageous or disadvantageous. I want to know whether a Special Team of the U.N.O. investigated into this particular project and expressed any opinion, because I understand that the U. N. O. Special team examined this question and said it is feasible.

Sri V. Krishna Murty Naidu :—When it is asked whether the State Government conveyed its consent, we said' we have not conveyed our consent so far.' ఎందుకంటె బేసిన్ స్టడి తీసుకున్నాము. ఆ మెరిట్స్ డిమెరిట్స్ ఎగ్జామిను చేసుకుంటెకాని చెప్పలేము. ఎందుకంటె అది ఫార్ములే పనులో ఉన్నది. దీని ఫార్ములేషను వచ్చిన తరువాత దాని బెనిఫిట్ చాలా జిల్లాలకు వచ్చినట్లు కనపడుతుంది కాని ఉన్నటువంటి మాపును బట్టి చూచినట్లయితే కంపేరిటివ్ గా ఇతర స్టేట్సు కంటె మనకు బెనిఫిట్ చాలా తక్కువగా కనపడుతుంది. తరువాత కొన్ని క్యూసెక్స్ ఆఫ్ వాటరు దేనికి ఇవ్వాలనుకున్నారంటె జిల్లాలు బెనిఫిట్ అయిన వాటికంటె. They are setting up a part of 20,000 cusecs of water to drought proned areas. Even that is not clear. So we cannot give consent at this stage.

(శ్రీ) కుడిపూడి ప్రభాకరరావు :—అసలు కె.యల్. రావుగారు ఈ స్కీము ప్రపోజు చేసినప్పుడు దేశములోని చీఫ్ ఇంజనీర్సు యొక్క అభిప్రాయము సేకరించడం జరిగింది అట్లాగే కేరళ చీఫ్ ఇంజనీరు ఇది ఫీజిబుల్ కాదని అయనకూడ చెప్పడం జరిగింది. మరి అప్పుడు మన స్టేట్ చీఫ్ ఇంజనీరు ఏమి అభిప్రాయము వ్యక్తపరచారు ?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—అప్పుడు ఆయన అభిప్రాయము తెలిపిన విషయము నాదగ్గరలేదండి మొత్తముపైన నేను చెప్పుతున్నాను. తమిల్ నాడు గవర్నమెంటునుంచి ఆ చీఫ్ మినిస్టరు 1971 లో ఈ విషయము కె. యల్. రావుగారితో మాట్లాడినప్పుడు దీనిపైన సంప్రతింపులు జరిగి ఇది ఫార్ములేషన్ గురించి ప్రయత్నం జరిపారు. They are going to set the basin studies.

(శ్రీ) కోన ప్రభాకరరావు (భావట్ల) :—ఇప్పుడు ప్రపోజు స్కీములో, ఒక రివర్ నుంచి ఇంకో రివర్ లింక్ చేసేటప్పుడు, ఎగ్జిస్టింగ్ కెనాల్సునే యుటిలైజ్ చేసుకోవాలనే అభిప్రాయము ఉన్నదా. లేక ప్రత్యేకంగా కాలవలు త్రవ్వవలసిన అవసరం ఉన్నదా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—నేను మొదటే మనవి చేశాను. మొట్టమొదట లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు లిఫ్ట్ చేయాలని Where there is possibility we link with the existing canals.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—ఇప్పుడు తమిల్ నాడ్ కు ఏదో కొంత వాటరు వస్తుంది అనే అలర్జిక్ అంటే గతములో ఈ కృష్ణా కావేరి విషయంలో కొన్ని డవుట్సు మనవిచేశాము. దానివలన రాయలసీమకు వాటర్ ఇవ్వలేకపోయినాము. ఇప్పుడు అది పెద్ద ప్రాబ్లంగా రాయలసీమకు వాటరు ఇవ్వవలసిన నెసిసిటీ మనమీద అభాండపడివున్నది. 80 పర్సెంట్ ఆఫ్ ది గోదావరి వాటర్ మనము యుటిలైజ్ చేయలేకపోతున్నాము. ఇదంతా పెట్టుబడి సెంట్రల్ గవర్నమెంటు పెట్టుతుంది. మనము లింక్ కెనాల్ త్రవ్వుకొన్నా వెయ్యికోట్లు కావాలని ఎస్టిమేట్సు ఉన్నాయి. మనము ఆస్థితిలో లేము కాబట్టి ఏదో మన ఇంటిపెట్టులో ఉపయోగించుకోవడంకోసం ప్రభుత్వము సీరియస్ గా ప్రయత్నించి ఈ ప్రపోజల్సును అమలుపెట్టడంకోసం కృషిచేస్తారా ? కొంత గోదావరి వాటర్

తమిళ్ నాడ్‌కు ఇచ్చినా, రాయలసీమకు ఇందులో అవకాశము కనపడుతుంది, వెయ్యికోట్లు రూపాయలు మనము పెట్టుబడి పెట్టుకోలేని స్థితిలో రాయలసీమకు నీరు ఇవ్వడానికోసం ఇందులో అవకాశము కన్పడుతుంది కాబట్టి దీనిని ప్రభుత్వము ఎందుకు సీరియస్‌గా ఆలోచించదు ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—మనం ఈ గోదావరి కృష్ణా వాటరు అవార్డ్సు పైనలైజ్ అయితేగాని ఇది తీసుకోలేము. కాని మనము మాత్రము ఉన్నటువంటి వాటర్‌ను వేస్ట్‌చేయకుండా మొత్తము పైన డ్రాట్—బ్రోన్డ్ ఏరియాస్‌కు అయితేనేమి మిగతా ఎరియాస్‌కు అయితేనేమి ఉపయోగించుకొనే ఉద్దేశము ఉన్నది. కాని గ్రావిటీపైన తీసుకువచ్చినప్పుడు, తక్కువ ఖర్చుతో ఎక్కువ బెనిఫిట్స్ వస్తాయి, లిప్టు వల్ల వచ్చినట్లయితే ఎక్కువ ఖర్చుగాని తక్కువ బెనిఫిట్సు ఉంటాయి. వాటన్నింటిని ఆలోచన చేసుకొని ఒక నిర్ణయానికి రావలసియుంటుంది. But we are now having an idea to use the water for all the areas of Andhra Pradesh.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— అధ్యక్షా ! ఇది సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్ ప్రతిపాదన వారితో రాష్ట్రప్రభుత్వము ఏమైనా సంప్రతింపులు జరిపించా? పూర్తిగా కేంద్రప్రభుత్వమే భరించేదానికయితే అది రెమ్యూనరేటివ్ అయినా కాకపోయినా రాష్ట్రప్రభుత్వం ఒప్పుకోవడం అవసరం కదా? కృష్ణా పెన్నారు లేని లోటు కూడా, అప్పుడు మనము నాగార్జునసాగర్ కొరకు కృష్ణా-పెన్నారు ప్రాజెక్టును వదులుకున్నాము, అది లేని లోటు కూడ తీరుతుంది. అది గంగా కావేరి లింకు తీరుస్తుంది కదా? మరి రాయలసీమ, నెల్లూరు, సర్కారు జిల్లాలన్నిటికి ఉపయోగపడేదానికి అవకాశము ఉన్నదికదా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:—మేము వారి అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాము. వంకా సత్యనారాయణగారు మద్రాసుకు ఇచ్చినప్పుడు మనకెందుకు అలర్జీ అంటున్నారు. మనకు ఏమీ అలర్జీలేదు మనకు వచ్చే బెనిఫిట్సు ఏమిటో మనము చూచుకొంటున్నాము. అంతేగాని వాళ్ళకు ఇస్తే మనకెందుకు అలర్జీ. మనకు వచ్చేది చూచుకోవాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఇప్పుడు దాదాపు గంగా బేసిన్‌లో ఉన్న వాళ్ళుకూడ దీనికి అంగీకరించాలి. వాళ్లను కూడ కన్విన్స్ చేయవలసిన అవసరం ఉన్నది. అది ఒక ప్రాబ్లం. తరువాత లిప్టుచేసి, అవి 300 ఫీటు, 200 ఫీటు, 190 ఫీటు ఏవో వరుసగా ఉన్నాయి. అది సోనీ రివర్ నుంచి కలుస్తాయి అనుకొంటే ఒక వేళ ఆ పరిస్థితులలో ఇన్ని హార్డల్సు ఉన్నప్పుడు మనము సెంటరువాళ్లేదో చేస్తుఉంటారు ఇన్వెస్టిగేషన్ అని ఊరుకోవడం అంటే మనము మన ప్లాను వేసుకోవాలి. గోదావరి వాటరును ఇక్కడ డైవర్టు చేసుకోడానికి లేదా సెంటరుతో మొత్తము సీ-ముఖ అంతా ఉపయోగపెట్టుకోడానికయినా కృషి చేయాలి—నేషనల్ అడ్వాంటేజస్ కొరకు. ఇమ్మీడియెట్‌గా స్టేట్‌గవర్నమెంటు కొమిల్‌నాడుకు కొంత ఇచ్చి మనము కొంత పెట్టుకొని, ఇంకొకటికి ఇంకొకటి ఇచ్చేదానికంటే ఫెంటనే మన స్టేట్ గవర్నమెంటును దీనికి సంబంధించినటువంటి స్టేట్సు యొక్క కాన్‌ఫరెన్సు

పెట్టి ఒక ఫైనాలిటీకి రావడానికి ప్రయత్నం చేస్తుందా, ఎందుకంటే మనము ఇరుకులో పడకుండా ఉండడానికి ?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు:—ఇంతవరకు చేయలేదు, సలహా బాగానే ఉంది, తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

Mr. Speaker:— I request the members that when I once call the 'next question' don't press me for another supplementary etc.

CONSTRUCTION OF GODAVARI BARRAGE

725—

*3819 Q.—Sri M. Nagi Reddy (Gurazala) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) the stage at which the Godavari Barrage construction stands at present ; and

(b) when the construction will be completed ?

Sri V. Krisnamurthy Naidu :—(a) Out of 4 arms of Godavari Barrage the work on construction of Ralli arm is in progress at present. Out of 43 bays, it is programmed to complete work in bays 1-32 including raising of piers upto +42.00 level during the season ending with June 1974.

(b) The work on Ralli Barrage is programmed to be completed by end of June 1975. It is proposed to start the work on Dowlaishwaram arm of the barrage from November 74 and complete it by June 77 if adequate funds are provided. The programme of construction on the remaining two arms depends upon the availability of funds in the years to come.

(శ్రీ) వంకా సత్యనారాయణ:— అధ్యక్షా ! ఇప్పటివరకు రైతులు కట్టి నటువంటి మూడుకోట్ల రూపాయలను ఖర్చుపెట్టడం జరిగింది. ప్రభుత్వమువారు ఒక నయాపైసా ఖర్చుపెట్టలేదు. ఈ బ్యారేజ్ పని ఈ పంచవర్ష ప్రణాళికలో పూర్తి అవుతుందా అంటే గవర్నమెంటు అలాట్‌మెంటు ప్రకారము పూర్తి అయ్యేటట్లు లేదు. వరల్డు బ్యాంకు లోను అన్నారు. అది అవుట్ సైడ్ దిప్లాన్ వచ్చినప్పుడు సక్సెస్‌ఫుల్ అవుతుంది. అందుకోసం ఈ పంచవర్ష ప్రణాళికలో ఈ బ్యారేజ్ పూర్తిచేయడానికి ప్రభుత్వము ఏమేమి చర్యలు తీసుకొంటుందో వివరిస్తారా?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు:— నేను ఇప్పుడు చెప్పాను. వారు చెప్పిన మూడు కోట్లు కాదు. 2.66 క్రోర్సు. ఈ సంవత్సరం we have spent about Rs. 3 crores. ఈ సంవత్సరం 2 క్రోర్సు, 8 లక్షలు అని చెప్పినాము. ప్రకటనలో 2 క్రోర్సు, 80 లక్షలు అని పొరబాటుగా పడింది. ఇప్పుడు కూడ ఫైనలైజ్ చేసుకొన్నప్పుడు 2 క్రోర్సు ప్రొవైడ్ చేసుకోవడం జరిగింది. దానిపైన వరల్డు బ్యాంకు లోను విషయంలో మనవిచేశాను. We are trying to complete this within the Fifth Five Year Plan. దానిపైన వివరాలు

చేయడముకంటే ముందు లోనుకు ప్రయత్నము చేసుకొని వచ్చేదానికి ప్రయత్నం చేసుకొంటున్నాము. వివరాలు అందుకే చెప్పడంలేదు.

(శ్రీ) కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, ఈ వరల్డ్ బ్యాంక్ లోన్ 10-00 a.m.
విషయంలో మనతోపాటు రాజస్థాన్ కెనాల్స్ లైనింగ్‌కు కూడ పోటీ పడుతున్నట్లు కనబడుతున్నది. ఈ రెండింటిలో లై వచ్చినపుడు మనకు ఇమ్మీడియట్‌గా రిజల్టు వచ్చే—యీ ప్రాజెక్టు గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మీద ప్రివైల్ అయితే తప్ప మనం సక్సీడ్ అయ్యేటట్లు కనబడదు. కాబట్టి యీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మీద ప్రివైల్ అవటానికి ప్రయత్నం చేస్తారా? కేవలం మన గవర్నమెంట్ తరపు నుండి ప్రయత్నం చేయటమే కాకుండా మన పార్లమెంట్ సభ్యులందరిచేత ప్రయత్నం చేయించటానికి ప్రయత్నిస్తారా? అందుకు మన పార్లమెంట్ సభ్యులకు యీ ఇన్‌ఫర్మేషన్ అంతా ప్రొవైడ్ చేయడం చాలా అవసరము. మన కమీషనర్ దగ్గర ఆ ఇన్‌ఫర్మేషన్ లేదు నిన్న ఉదయం నేను డి. ఎస్. మూర్తి గారిచేత కమీషనర్ గారికి ఫోన్ చేయిస్తే—నాదగ్గర దానికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ లేదని—చెప్పడం జరిగింది, I have no information at all about the Godavari Barrage. Will you provide the necessary information to Members of Parliament also so that they may prevail over the Government of India.

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :— ఈ విషయంలో అప్పుడు వరల్డ్ బ్యాంక్ టీమ్ వచ్చినప్పుడు నేను ఢిల్లీ వెళ్ళడం జరిగింది. మన ఆఫీసర్స్. చీఫ్ మినిస్టర్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ, పి. డబ్ల్యు. డి. సెక్రటరీ—మేమందరము ఢిల్లీ పోవటం జరిగింది. అక్కడ మేము పంత్‌గారితో మాట్లాడటం, వారు కూడ ప్రామిస్ చేయటం జరిగింది. వారు ఫైనాన్స్‌వారితో మాట్లాడటం జరిగింది. నేను 4 రోజులు అక్కడ ఉండి దానిపై చర్చలు జరిపినాము. ఒక నిర్ణయానికి వస్తారని ఆశిస్తున్నాను, అక్కడ ఏమీ ఇన్‌ఫర్మేషన్ లేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. అది తప్పకుండా వస్తుందని ఆశిస్తున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—జూన్ 75 కు డబ్బు ఉంటే పూర్తి అవుతుందని అంటున్నారు. ఎప్పుడు మీకు డబ్బు ఉంటుంది? ప్రజలదగ్గరనుండి 2 కోట్లు తీసుకువచ్చి తర్వాత దానిని పూర్తి చేస్తామని చెప్పకపోతే ప్రభుత్వం చేసే పని ఏమిటి?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—అది పూర్తి చేస్తాము. దేనికైనా డబ్బు ఉండాలి. అవాంతరాలు వచ్చి డబ్బు లేకపోతే చేయగలిగింది ఏమీ లేదు. ప్రయత్నం చేస్తున్నాము. ఐదవ ప్రణాళికలో తప్పకుండా కంప్లీట్ చేస్తామని చెబుతున్నాను

(శ్రీ) కోన ప్రభాకరరావు :— అధ్యక్షా, ఇది కొత్త ప్రాజెక్టు కాదు. కాటన్ దొర కట్టినప్పుడు 100 సంవత్సరాలు దానికి లైఫ్ స్పేన్ పెట్టారు. ఎప్పటికప్పుడు యిది పోతుందనే భయంతో ఉన్న విషయం యిది. గవర్నమెంట్

ప్రత్యేక శ్రద్ధ చూపకుండా ఇంత కాంప్లిసెంట్‌గా ఉండటానికి తగు కారణాలు ఉన్నాయా? ఈ బేరేజ్ డేమేజ్ కాకుండా ఇంకా 10, 5 ఏండ్లు ఉండటానికి సావుకాశం ఉన్నదనే సమాచారం మీ దగ్గర ఉన్నదా?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు:—డబ్బు లేకపోవటమే కారణము. గత సంవత్సరం యీ ప్రమాదం వస్తుందనే వంశధారనుండి గొట్టనుండి డబ్బు డైవర్ట్ చేసి ప్రస్తుతం ర్యాలీ కంప్లీట్ చేయటం జరిగింది. We are trying to complete Dowaleswaram also. ఇదే గాకుండా నాలుగు ఒకేసారి కంప్లీట్ చేయాలనే ఉద్దేశ్యముతో వరల్డ్ బ్యాంక్ లోన్‌కు ప్రయత్నం జరుగుతున్నది. అది వచ్చినా రాకపోయినా, దానిని పూర్తి చేయాలనే సంకల్పం పూర్తిగా ఉన్నదని మనవి చేస్తున్నాను.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):—అధ్యక్షా, ఇది కొత్త ప్రాజెక్టు కాదు. మొత్తం దీని కాస్ట్ ఎంత? ప్రజలు ఇచ్చిన రెండున్నర కోట్ల రూ.లలో ఎంత పని అయినది? ఈ సంవత్సరం ప్రభుత్వం ఎంత కేటాయించారు?

(శ్రీ) వి కృష్ణమూర్తినాయుడు:—దీనికి 89 కోట్ల రూ. ఖర్చవుతుంది. అది పూర్తయ్యేనాటికి 45 కోట్లు అవుతుందని మళ్ళీ అంచనా వేయవచ్చును; అనే అనుమానం ఉంది. ఇప్పటికి మూడు కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం 2 కోట్లు ఖర్చు పెట్టటానికి కేటాయించడం జరిగింది. అయినప్పటికీ యీ నిధులు సరిపోవు కాబట్టి వరల్డ్ బ్యాంక్‌నుండి లోన్ తీసుకువచ్చి దీని పెంపో ఇంప్రూవ్ చేసి నాలుగు సంవత్సరాలలోనే—యీ సంవత్సరంతో కలిపి—పూర్తి చేయాలనే సంకల్పం ఉంది.

(శ్రీ) కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు (శృంగవరపుకోట):—డబ్బు లేకపోతే పని ఆగిపోతుంది అనే అనుమానం వెలిబుచ్చారు. అటువంటి పరిస్థితి ఏర్పడితే అవసరమైతే రైతులనుండి డబ్బు తీసుకొని పని ఆపకుండా చేయవలసి ఉన్నది. బేరేజ్ పోతే రైతులకు నష్టము. అవసరమైతే డబ్బు రైతులు ఇవ్వటానికి సిద్ధంగా ఉంటారు. అది కూడ ఆలోచిస్తారా?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు:—కిందించి మేలెంచమని చెప్పాను. ప్రయత్నం చేస్తున్నాము తప్పకుండా పూర్తి చేస్తామని చెబుతున్నాను. రైతులు ఇస్తామంటే తప్పకుండా తీసుకొంటాము.

(శ్రీ) కుడుపూడి ప్రభాకరరావు:—అధ్యక్షా, దీనికి కేవలం మన ప్రభుత్వమే ప్రయత్నం చేయటము కాకుండా, ఆకన్‌సర్న్డ్ ఏరియా పార్లమెంట్ మెంబర్స్‌ను ఇన్‌వాల్వ్ చేసి వారు కూడ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మీద ప్రివైల్ అయ్యేటట్లు చేయాలి. మద్రాసు గవర్నమెంట్—వారు ఏ పార్టీ అయినప్పటికీ పార్లమెంట్ సభ్యులందరిని ఇన్‌వాల్వ్ చేసి సక్సీడ్ అవుతున్నారు.

(శ్రీ) వి.కృష్ణమూర్తినాయుడు:—ఆయనకు ఇన్‌ఫర్మేషన్ లేదంటే నేను ఏమీ సమాధానం చెబుతాము? నేను వెళ్లి చెప్పిన సమాచారం ఆయన సమ్మాలి. అక్కడ ఇన్‌ఫర్మేషన్ ఉంది. నాలుగురోజులు కూర్చుని—ఆఫీసర్స్ మాట్లాడి వచ్చారు.

నేను కూడ పోయి పంత్‌గారితో మాట్లాడాను మొన్న వచ్చినపుడు మాట్లాడాను. తప్పకుండా వస్తుందని అశిస్తున్నాను. మనకు రాదని అనుమానం ఉంటే—గా. సభ్యులు ఇచ్చిన సలహా ప్రకారం తప్పకుండా మన పార్లమెంట్ సభ్యులతో చెప్పి వారిని కూడ ప్రెషర్ ఇవ్వమని కోరటం జరుగుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ:—రైతులు రు. 5 కోట్లు యిస్తే-మిగిలిన డబ్బు అంతా మేము వేసుకొంటాము—అని ఆ నాడు గవర్నమెంట్ వారు రైతులతో ఆగ్రిమెంట్ చేసుకొన్నారు,ఇప్పటికే రైతులు 2 కోట్లుయిచ్చారు ఇంకా రు. 3 కోట్లు డ్యూ ఉంది. రైతులు రు 3 కోట్లు వసూలుచేసి ఇస్తారు రైతులు కోటి రూపాయలు ఖర్చుపెడితే గవర్నమెంట్ 4 కోట్లు ఖర్చుపెట్టాలి అనేది ఆనాడు ఆగ్రిమెంట్, కమిటెడ్ పాలసీ, ఇపుడు రైతులు 2 కోట్లు ఇస్తే—ప్రభుత్వం ఇంకొక కోటి రూపాయలు వేసి-మొత్తం 3 కోట్లు ఖర్చుపెట్టామని అంటున్నారు. అంటే గవర్నమెంట్ వన్ ఫిఫ్త్ కూడ ఖర్చుపెట్టలేదు. మళ్ళీ రైతులమీద భారం వేసేదాని కంటె మీ కమిట్‌మెంట్ ప్రకారం మీ డబ్బు కూడ ఇందులో చేర్చి—సెంట్రల్ గవర్నమెంట్ నుండో వరల్డ్ బ్యాంక్ నుండో డబ్బు తీసుకువచ్చి—మరల రైతుల మీద వేయకుండా రైతులు ఇచ్చేరు. 5 కోట్లతో సంతృప్తిపడి ఆ ప్రాజెక్టు పూర్తిచేయటానికి ఎందుకు ప్రయత్నం చేయరు?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:-కోటి రూపాయలు రైతులు ఇస్తే--ప్రభుత్వం 4 కోట్లు ఇచ్చి చేస్తామన్నప్పుడు-దానికి అవుతుందనుకొన్న ఖర్చు 20 కోట్లు. 5 కోట్లు రైతులు, ప్రభుత్వం 15 కోట్లు వేసుకోవాలని అనుకొన్నది. ఇపుడు 20 కోట్లు కాదు, 45 కోట్లు అవుతుంది. ఇపుడు వున్న కాస్ట్ పెరిగినందున, ఫ్రైసెస్ పెరిగినందువల్ల, కొన్ని ఆన్‌ఫార్‌సీన్ ఐటమ్స్ వల్ల ఆ ఖర్చు 45 కోట్లకు పోయే పరిస్థితి కనపిస్తున్నది. దానికి ఆర్థిక వనరులు ఎట్లా సంపాదించుకోవాలి అన్న ఆలోచన తప్ప-ఏమైనా 4 సం లలో పూర్తి చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అందుకు ప్రయత్నం చేస్తున్నది. 4 సం.లలో పూర్తిచేస్తామనే ఆశ ఉన్నది

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు):—గోదావరి బారేజి నిర్మాణం విషయంలోనేమి, డ్రైనేజి వర్క్స్ విషయంలోనేమి ప్రజల దగ్గరనుండి ముందు విరాళాలు వసూలు చేయడం-అప్పుడు ప్రభుత్వం తాము కూడా కొంత సహాయపడతామని చెప్పడం-ప్రజలు ఇచ్చిన విరాళం డబ్బు అయిపోయేదాకా ఖర్చుపెట్టడం—తర్వాత వరల్డ్ బ్యాంకునుండో, ఎల్. ఐ. సి. నుండో డబ్బు తీసుకు వస్తామని చెప్పడం జరుగుతున్నది. అసలు ప్రజలనుండి విరాళం తీసుకొన్నప్పుడే-ప్రజలు విరాళంతోబాటు ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టాలనుకున్నదో అంత మొత్తాన్ని ఇయర్ మార్క్ చేసి—ప్రజలనుండి విరాళం తీసుకోవడం మంచిదిగాని-ప్రజల విరాళం అయిపోయినతర్వాత ప్రభుత్వం దగ్గర డబ్బు లేదనటం న్యాయమైనదా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— డ్రయినేజ్ వర్క్స్‌లో ప్రజలు ఇచ్చిన డబ్బు రు. 17 కోట్లవరకు వచ్చింది. ఇప్పుడు అది 76 కోట్లవరకూ పోతుంది.

ఆ బిల్లులో ఎంత సంకల్పించుకొన్నామో, అంతకంటె అదనంగా ప్రజలనుండి తీసుకోవాలనే ప్రయత్నం ఏమీ లేదు. కాని బేరేజ్ విషయంలో రైతులు ముందుకు వచ్చి ఇచ్చినది తీసుకొన్న తరువాత-ఆర్థిక వనరులు చేకూరిన తర్వాత చేస్తాము, డబ్బు అయిపోతే తర్వాత చేస్తాము, ఇప్పుడు డబ్బు లేకపోతే చేయము-అన్న మాట లేదు. దాని ఆర్థిక వనరులకు తప్పకుండా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. దానిని తప్పకుండా పూర్తిచేస్తుంది.

(శ్రీ) కుడుపూడి ప్రభాకరరావు :—పార్లమెంటు మెంబర్సును ఐసోలేటెడ్ కంపార్ట్ మెంటుగా తీసుకోకుండా—మన స్టేట్ యింటరెస్ట్‌లో—మన ఇస్యూస్‌లో వారినికూడా ఇన్‌వాల్వ్ చేసి వారి సహాయం ఎందుకు తీసుకోకూడదు? నాకు ఒక బాధ్యత కలిగిన మెంబర్ చెప్పిన ఇన్‌ఫర్మేషన్—డెఫినిట్ ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే-రాజస్థాన్ కెనాల్స్‌కు-మనకు కై వస్తున్నది, పోచంపాడు ప్రాజెక్టుకు ఆల్‌రెడీ నరల్డ్ బ్యాంక్ లోన్ ఇచ్చింది కాబట్టి మళ్ళీ దీనికి ఇవ్వటానికి వెసిటేట్ చేసి-ఇది రాజస్థాన్‌కు పోతుంది-అనే డౌట్ ఉన్నది, అని. దీనిని దృష్టిలో పెట్టుకొని మనం ఎక్కువగా ఎఫర్ట్స్ వే చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు:—గౌరవ సభ్యుడు మంచి విషయాలు చెప్పారు. దానిపైన తప్పకుండా శ్రద్ధ వహిస్తాము. తప్పకుండా మనకు వచ్చేటట్లు ప్రయత్నం చేస్తాము.

10-10 a.m.

పార్లమెంటు సభ్యులతోకూడ సమీకరించుకొని, వారికి బాధ్యత యున్నది. వారిని ఆడగవలసిన బాధ్యత మనకు యున్నది. తప్పకుండా ఆ ప్రయత్నం చేస్తాము దానిని మేము కాదనడంలేదు.

(శ్రీ) వి. (శ్రీ) కృష్ణ :— (శ్రీ) కుడిపూడి ప్రభాకరరావుగారు అడిగినది సీరియస్ మాటర్. మన స్టేట్‌లో వుండే ప్రాజెక్ట్స్, ఇండస్ట్రీస్‌గాని, ఇరిగేషన్‌గాని మన దృష్టిలో ఉన్నటువంటివి అన్నీ మన పార్లమెంటు మెంబర్సుకు పీరియాడికల్‌గా బ్రీఫ్ చేసి పంపిస్తే వాళ్ళు మన తరపున రిప్రజంట్ చేస్తూ పార్లమెంటులో వాదన చేయడానికి అవకాశం యున్నది. ఇదివరకు బ్రహ్మానందరెడ్డిగారి హయాములో అట్లాంటి బ్రీఫ్ చేయడానికి కాన్ఫరెన్సు పెట్టారు. పి. వి. నరసింహారావుగారి హైములో చెపితే అట్లాంటిది ఎడాప్టు చేయడం మంచిదే పెడతామని చెప్పారు. మళ్ళీ యిప్పుడు రెయిజ్ చేస్తున్నాము. కాకతాళీయంగా అడిగారు, అవసరం అయితే చేస్తామని కాకుండా రెగ్యులర్ ఫీచర్‌గా మన ప్రాజెక్ట్స్ మన స్కీమ్స్ అన్నీ ఇన్‌ఫర్మేషన్ పార్లమెంటు మెంబర్సుకు ఇచ్చి అక్కడ ఎక్స్‌పిడైట్ చేసేటందుకు ఉపయోగపెట్టుకోడానికి ప్రయత్నం చెస్తుంచా పాలసీ మేటర్‌గా?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—తప్పకుండా చేస్తాము. దానిలో తప్పు ఏమి యున్నది?

Inclusion of Buragam Kalinga caste as Denotified Tribe

726—

* 3687 Q.—Sri K. A. N. Bhukta (Harichandrapuram);—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to include the Buragam Kalinga caste in the list of denotified tribes;

(b) if so the present stage of the matter; and

(c) if not, the reasons for its non inclusion specially when the other sub-sect Kintali Kalinga of the same caste has been given the benefit of inclusion?

The Minister for Social Welfare (Sri B. Srirama Murthy):—(a) Yes, Sir.

(b) The matter is under consideration.

(c) Does not arise.

(శ్రీ) వి. నరసింహారావు (కొత్తూరు):— బూరగాం కాళింగులు, కింతల కాళింగులు అని శ్రీకాకుళం జిల్లాలలో కళింగ జాతులు పూర్వం నుంచి అనాదిగా యున్నది. శ్రీకాకుళం జిల్లాలో కింతలి ఒక గ్రామం. పాతపట్నం తాలూకాలో బూరగం గ్రామం ఉండటం చేత ఈ రెండింటికి జాతి విభేదం తప్ప వేరె ఏమి లేదు. కింతలి కాళింగులను డినోటిఫైడ్ కైౖబ్స్‌గా పరిగణించారు. బూరగం కాళింగులను డినోటిఫైడ్ కైౖబ్స్‌గా పరిగణించలేదు. పెళ్లిళ్లు మొదలైనవి కూడ సమానంగా చేస్తున్నారు. కాబట్టి బూరగాం కాళింగులను కూడ డినోటిఫైడ్ కైౖబ్స్‌లో చేర్చాలనే ఉద్దేశ్యం గవర్నమెంటుకు ఉన్నదా?

(శ్రీ) బి. శ్రీరామమూర్తి :— అదే ఆలోచనలో ఉన్నదని మనవిచేశాను.

(శ్రీ) కె నరసయ్య (పాలకొండ);— చరిత్ర చూసినప్పుడు కళింగదేశ పరిపాలకులలో బూరగాం కాళింగులు ఒకరు. వీళ్లు రాజకీయంగానే కాదు. ఆర్థికంగా, విద్యా విషయకంగా అన్నివిధాల ముందు వర్గం. కింతల కాళింగులను ఏ పద్ధతిలో డినోటిఫైడ్ కైౖబ్స్‌గా పరిగణించారో మంత్రివర్యులు తెలిపిస్తారా?

(శ్రీ) బి. శ్రీరామమూర్తి:—ఇదివరకు బాక్‌వర్డ్ క్లాస్ కమిషన్ అని ఒకటి యున్నది. మొత్తం పరిస్థితిని వారు పరిశీలన చేశారు. డినోట్‌ఫైడ్ కైౖబ్స్ క్రిమినల్ కైౖబ్స్ క్రింద లెక్క. వారు యిదివరకు క్రిమినల్ కైౖబ్స్ యాక్ట్ క్రింద వస్తూ ఉండేవారు. ప్రతీ రోజు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఆ ఊళ్ళో ఉన్నట్లుగా రిపోర్ట్ కాబడుతూ ఉన్నారు. ఆ రకంగా అవుతున్న మనుష్యులు బూరగం కాళింగులు. పోలీసు డిపార్ట్‌మెంట్ లెక్కలలో యున్నది. ఆ బాపతులోనే యింకా చేరవలసిన వారు ఉండిపోయారు. కింతల కాళింగులు చేరారు. బూరగం కాళింగులు చేరాలని చెప్పారు. ఇది ఉన్నపరిస్థితి. గతంలో వీరందరు సి టి. యాక్ట్ క్రింద వచ్చిన మనుష్యులు అని రికార్డ్ యున్నది.

(శ్రీ) వి. పాలవెల్లి (చోడవరం):—ఇంతకుముందు బాక్‌వర్డ్ క్లాస్ కమిషన్‌ను అప్పాయింట్ చేయడం, వారు కొన్ని జాతులను యిన్‌క్లూడ్ చేయడం జరిగింది.

ఇందులో కొన్ని లెఫ్ట్‌ఓవర్ అయినాయి. ఆ రకంగా విడిచి పెట్టబడిన వారిని చేర్చడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? దానికి మార్గాలు ఏమిటి?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— ఇటువంటి కేసెస్ అప్పుడప్పుడు వస్తున్నాయి. వాటిని పునరాలోచించడం జరుగుతోంది.

శ్రీ కె. నరసయ్య :—కింతల కాళింగులు దొంగతనం చేసి బ్రతికే మనుష్యులు అనే అభిప్రాయం ఉండాలి శ్రీకాకుళం జిల్లాలో దొంగతనం చేసి బ్రతికే జాతి దండాసి జాతి అనేది 20 వేల కుటుంబాలు ఉన్నాయి. కాని వీరు దొంగతనం చేసి బ్రతికే వర్గం క్రింద రాలేదు. ఎటుకల యానాది డౌన్ ట్రాడెన్ పీపుల్ వీరు వస్తారు విద్యా విషయకంగా ఆర్థికంగా రాజకీయంగా ముందు ఉన్నటువంటి వీళ్లను చేర్చడం జరిగింది నడాసి, దొంగతనంచేసి బ్రతికేవాళ్ళు, రెల్లెలు, మరి కొంత మంది ఉన్నారు. వీళ్లను చేర్చి న్యాయం యిప్పిస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ క్రింద వచ్చినవారు అవునా కాదా పునరాలోచన చేయమని వారు అంటున్నారు. దానికి సంబంధించిన మెటీరియల్ వారు యిచ్చినట్లయితే ఆలోచన చేయడం జరుగుతుంది

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) :—మా ప్రాంతంలో బోయకులం యున్నది. చాల ఎక్కువగా 100 కి 25 మంది జనాభా ఉంటారు.

మిస్టర్ స్పీకర్ :—ఇది ఒక పర్టిక్యులర్ ట్రైబ్ గురించి చేస్తున్నారు. అన్నీ జవాబు చెప్పాలంటే ఎట్లా? మీ దగ్గర ఉండే వాళ్లంతా కావాలంటే మీరు మినిస్టరు గారికి వ్రాయండి.

శ్రీ ఎమ్. ఓంకార్ :—మంత్రి గారు సమాధానం ఇస్తూ బి. కి పరిశీలనలో యున్నదన్నారు. పరిశీలన అనేది ఏళ్ల తరబడి సాగడం కన్న త్వరగా అనుకూలమైన నిర్ణయం తీసుకుంటారా ? ఆంధ్ర ప్రాంతంలో యిప్పటివరకు డినోట్‌ఫైడ్ జాబితాలో చేర్చబడిన సెక్షన్స్ ఏవి ? తెలంగాణాలో చేర్చబడిన సెక్షన్స్ ఏవి ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—దాని మీద తొందరలోనే నిర్ణయం తీసుకోవడము జరుగుతుంది. మొత్తం రాష్ట్రంలో 57 కమ్యూనిటీస్ యిందులో చేర్చబడినారు. 49 మొదటి నుంచి వస్తున్నవారు ఉన్నాము. ఎనమండుగురు క్రొత్తగా చేరిన వారు. తెలంగాణాలో ముగ్గురు ఆంధ్రలో అయిదుగురు క్రొత్తగా చేరారు.

శ్రీ కుడివూడి ప్రభాకరరావు :—మినిస్టరు గారు ఆలోచిస్తున్నామన్నారు. ఏదైనా కమీషన్ వేసి అంతా మెటిక్యులస్‌గా డిటెయిల్స్ స్టడీ చేసి రికగ్నైజ్ చేస్తే తప్ప రేపు ప్రొద్దున కోర్టులో ఎవరైనా కంటెస్ట్ చేసే స్టాండు కాకుండా పోతుంది. లాస్ట్ టైమ్ బాక్‌వర్డ్ క్లాస్ కమిషన్ వేసి, వాళ్లు మెటిక్యులస్‌గా స్టడీ చేసి యిచ్చిన రిపోర్ట్ ప్రకారం 98 కమ్యూనిటీస్‌ను బాక్‌వర్డ్ క్లాస్‌గా రికమెండ్ చెయడం జరిగింది. అది కోర్ట్‌లో స్టాండ్ అయింది. ఆ రకంగా చేయకుండా అఫిషియల్ యిన్‌ఫర్మేషన్‌తో చేసినట్లయితే కోర్ట్‌లో పోయే

అవకాశము ఉంటుంది. అందుచేత కన్‌స్ట్రక్టివ్‌గా ఉండడానికి ఏదైనా కమిషన్ వేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

(శ్రీ బి. శ్రీరామమూర్తి :—దానికి వేరే కమిషన్ వేయనవసరం లేదు. ఎవరైతే పూర్వం సి. టి. యాక్ట్ క్రింద వచ్చారో వారందరిని యిప్పుడు విముక్త జాతులు లేక డినోటిఫైడ్ ట్రైబ్స్ అంటూ వస్తున్నారు. ఇదివరకు సి టి క్రింద ఉన్న కమ్యూనిటీస్—ఏమి? It is a matter of record, it is a matter of fact. ఆ రికార్డ్ నుంచి వాటిని తీసి ఎసర్ టెయిన్‌చేసి వాటిని డినోటిఫైడ్ ట్రైబ్స్ క్రింద చేర్చడం ప్రస్తుతం ఉన్న ప్రశ్న.

(శ్రీ కె నరసయ్య:—సి. టి. యాక్ట్ క్రింద వచ్చిన వారు అని మంత్రివర్యులు తెలిపిచ్చారు ఇండిపెండెంట్స్‌కు ముందు సర్ సి పి పాత్రో విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సి. టి యాక్ట్ క్రింద కళింగ జాతులు ఉండకూడదనే అభిప్రాయంతో రద్దు చేయడం జరిగింది ఇండిపెండెన్స్ తరువాత దొంగతనం చేసి అతి దైన్యంతో జీవితాన్ని గడుపుతున్న ప్రజానీకాన్ని డినోటిఫైడ్ ట్రైబ్‌గా చేర్చవలసిన ఆవశ్యకత ఉన్నదనేది గుర్తించాలి, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా విషయకంగా ఫార్‌వర్డుగా ఉన్న దానిని ఎప్పుడో జారీ చేసిన దాని పైన గుర్తించడం అనేది సరైన పద్ధతా? దీనిని గురించి ఆలోచిస్తారా? దండాసి జాతి 20 వేల కుటుంబాలు అతి నికృష్టమైన పరిస్థితిలో ఉన్న జాతిని డినోటిఫైడ్ ట్రైబ్ క్రింద కలపడం జరుగుతుందా?

(శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎవరిని కలపడం, కలపక పోవడం అనేది ప్రత్యేకించి ప్రభుత్వం డిస్ క్రిమినేషన్ ఉపయోగించి నిర్ణయం చేసే ప్రశ్న కాదు. ఇదివరకు సి. టి. యాక్ట్ క్రింద ఫలానా కమ్యూనిటీ వారు వచ్చారా? వచ్చి వుట్లయితే యిప్పుడు డినోటిఫైడ్ ట్రైబ్స్ క్రింద చేర్పించారు. ఇదివరకు రాలేదు. ఇప్పుడు చేర్పించడానికి వీలు లేదు. ఇదీ ఉన్న పరిస్థితి.

Inclusion of Cotton under Market yard Commodities

727—

* 3152 Q.–Sri M. Nagi Reddy :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Govt. propose to include cotton also under the Agricultural Market yard jurisdiction; and

(b) if so, whether the Govt. are aware that the Ryots are against this proposal?

Sri B. Srirama Murty :—(a) Cotton is already notified to be regulated under the provisions of Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966.

(b) Yes, certain cotton growers of Guntur District represented not to insist on the purchase and sale of cotton in the market yards only for the present.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—రిప్రజంటేషన్ మీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇప్పుడు ఒక నిర్ణయం జరిగింది ఈ సంవత్సరం మేరకు పర్టిక్యులర్ వారిని యిన్‌సిస్టు చేయవద్దని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మార్కెట్ యార్డులో స్పేస్ లేదు. వచ్చిన మిర్చిగాని యితర సరుకుగాని బజారులో రోడ్డుమీద పడేస్తున్నారు. కాచ్‌డ్ పెడ్స్. అగ్ని ప్రమాదానికి గురి అవుతున్నాయి. వరద ప్రమాదానికి గురి అవుతున్నాయి. వర్షానికి గురి అవుతున్నాయి. కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. గో డౌన్ ఫెసిలిటీస్ ఎక్కువ చేసి రైతులకు ఆ స్టాక్స్ మీద కమిషన్ ఏజెంట్సు యిచ్చి నట్లుగా అడ్వాన్సు బ్యాంకుల ద్వారాగాని ప్రభుత్వంగాని యిచ్చి ఈ రెండు ఫెసిలిటీస్ యిస్తే రైతులు మార్కెట్ యార్డులోకి వస్తారు. అది ప్రభుత్వం పరిశీలిస్తుందా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి .—అవన్నీ పరిశీలనలో ఉన్నాయి మొత్తం ఫెసిలిటీస్ అన్నీ వారికి వస్తాయి. ప్రస్తుతం 9 లక్షల రూపాయల విలువ అయిన పని మాత్రం చేశారు. రెండు ఎసెన్షియల్ యాస్పెక్ట్స్ ఉన్నాయి. నీరు ఎలక్ట్రిసిటి. ఆ రెండు చేసినట్లయితే మొత్తం సదుపాయం జరిగినట్లు అవుతుంది. నూయి త్రవ్వించడానికి అక్కడ నీరు పడలేదు. ఎలక్ట్రిసిటి యింకా రాలేదు. అది వెనకపడింది. అది కెన్యుయన్ డిఫికల్టీ ఉన్నది. కాబట్టి ఈ సంవత్సర మేరకు వారికి బలవంతం చేయవద్దు. నిర్బంధం వద్దు. ఇన్‌సిస్ట్ చేయకుండా వారిని ఫ్రీగా వదలి పెట్టడం మంచిది. ఆ రకంగా రైతులు కోరిన కోరికతో ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది.

10-20 a.m. శ్రీ వి. శ్రీకృష్ణ :—నేను అడిగింది నీళ్లు, ఎలక్ట్రిసిటీ గురించి కాదు ? గోడౌన్ ఫెసిలిటీస్ సరిగా లేకపోవడంవల్ల వరదలు, అగ్నిప్రమాదాలవలన వేల స్టాక్సు నాశనం అయిపోతున్నవి. అదిగాక, గోడౌన్ ఫెసిలిటీస్ ఎక్కువ చేసి, రైతులకు ఆ స్టాక్సు మీద కమీషన్ ఏజెంట్సు యిచ్చినట్లుగా అడ్వాన్స్ బ్యాంకుల ద్వారాగాని, ప్రభుత్వంగాని యిచ్చినట్లయితే, యీ ఫెసిలిటీస్ కలగజేస్తే రైతులు యార్డులోకి వస్తారు. ప్రభుత్వం దానిగురించి చర్యలు తీసుకుంటుందా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—గోడౌన్స్ గురించే నేనిప్పుడు చెప్పాను. అక్కడ కావలసిన అవసరాలన్నీ కూడా ప్రస్తుతం వున్నవి. వాటిలో గొడౌన్స్ కూడా ఒక భాగం. ప్రస్తుతంవున్న గొడౌన్స్‌చాలక, ప్రభుత్వం యింకా కట్టడానికి ప్రయత్నం చేస్తున్నది. గొడౌన్స్‌వరకు ఇబ్బంది లేదు. త్వరలోనే అవి పూర్తవుతాయి.

Film Studios

728—

* 3620 Q.—Smt. J. Eshwari Bai :—Will the hon. Minister for Information and Public Relations be pleased to state :

(a) the number of film studios now in existence in Hyderabad proper and around with their names ;

(b) the number of them functioning and under construction ;

(c) the number of floors available ;

(d) whether the two studios at Brahmananda Chitrapuri have been completed ; and

(e) if not, the reasons therefor?

The Minister for Information and Public Relations (Sri Md. Ibrahim Ali Ansari);-(a) Studios in Hyderabad one (i. e.,) Sri Sarathi Studios (P) Ltd., Studios around Hyderabad-one (i e.,) Southern Movietone Ltd.

(b) One is functioning (i. e..) Sri Sarathi Studios (P) Ltd., and the other Southern Movietone Ltd., is not functioning.

(c) Sri Sarathi Studios (P) Ltd., has four floors and Southern Movietone Ltd., has two floors.

(d) Not yet.

(e) The set-back in the construction of studios and development is due to uncertain conditions in the State during the last five years.

श्रीमती जे. ईश्वरी बाई -ब्रह्मानन्द चित्रपुरी मे दो स्टोडियोज है । इन दो स्टोडियोज् का काम चल रहा है मगर यह कब तक चलता रहेगा और कब तक तकमील होगा ।

Sri Mohd. Ibrahim Ali Ansari :—Sir, two plots were allotted to (1) Messrs. Ramakrishna Combines and (2) Prasad Productions. The former were also given 50 acres of land to take up the construction ; they have paid the amount and taken possession and they have started the work. Prasad Productions have not yet started the construction.

(శ్రీ) విజయ శిఖామణి :—ఇప్పుడు ప్రభుత్వం తరపున ఫిల్మ్ స్టూడియోస్ ఎన్ని ఉన్నాయి ? ప్రైవేటు రంగంలో ఎన్ని వున్నాయి ? మొత్తం వెచ్చించిన డబ్బు ఎంత ? ఇకముందు స్టూడియోస్ ఏర్పాటుచేసేటప్పుడు హైదరాబాదులోనే గాక యితర ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తారా ? పూనా ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లాగా అటువంటి శిక్షణ యిచ్చే ఇన్స్టిట్యూట్ ఏర్పాటుచేసే ఆలోచన వుందా ?

(శ్రీ) మహమ్మద్ ఇబ్రహీం అలి అన్సారీ :—ఇప్పుడు గవర్నమెంటు దగ్గర ఏమీ స్టూడియోస్ లేవు ; ప్రైవేటువారికి చేస్తున్నాం.

Sri C. V. K. Rao :—May I suggest that the Government may construct a studio so that some of the Ministers may be lodged there because they will be a better adornment there than here.

(No answer)

Sri Kudupudi Prabhakar Rao :—Instead of establishing some more studios, why not we think of helping the existing studios? For instance, Sarathi Studious is in dolldrums due to financial stringency

and requested the Government of Andhra Pradesh for financial aid. Are you going to consider their request and see that the studio runs for some more time without being shut down?

Sri Mohd. Ibrahim Ali Ansari:-As it is, we are not considering But the Government is thinking of having a Film Development Corporation. If that comes up, we will be able to do something.

Sri A. Sriramulu:— What is the total financial assistance that is being given to the studios? Has any grant been given for the development of this Brahmananda Chitrapuri?

Sri Mohd. Ibrahim Ali Ansari:— No grant was given. We had offered them an assistance of Rs. 5 lakhs of loan.

Sri Nallapureddi Srinivasul Reddy — When will the proposed studios be completed and whether the Government have discussed with the owners of the studios regarding completion?

Sri Mohd Ibrahim Ali Ansari:—Actually we do not have an idea as to when they will take up the construction They have taken possession of the land already and put up some structure. We hope, now that things have settled down, within the near future, they will come up.

Sri Syed Hasan (Charminar).— Whether the Government encourages installation of studios and if so what are the facilities given?

Sri Mohd. Ibrahim Ali Ansari:— As I have already submitted we have earmarked nearly 206 acres of land at Brahmananda Chitrapuri out of which we are giving 20 acres for the development of studios to individuals who come up for it.

Sri Syed Hasan:— What is the financial facility?

Sri Mohd. Ibrahim Ali Ansari:— We are offering them a loan of Rs. 5.00 lakhs.

Sri Kudupudi Prabhakara Rao:— The Minister has said that the Government is contemplating to set up a Corporation in this regard. May I know when it is going to materialise and can he put a dead-line for that?

Sri Mohd. Ibrahim Ali Ansari:—We are examining the whole issue.

MISAPPROPRIATION OF FUNDS IN CO-OPERATIVE CENTRAL STORES

శ్రీ జె. వెంగళరావు :—500 రూ.లు లోపుగా జీతంవచ్చే ఉద్యోగాలన్ని స్థానికులకే ఇవ్వాలని ఉంది. ఇక్కడ ఇండస్ట్రీస్ పెట్టడం లోకల్ వారికే ఉద్యోగాలు ఇవ్వాలనే ఉద్దేశంతోనే.

శ్రీ ఎ. శ్రీరాములు :—సన్స్ ఆఫ్ ది సాయిల్ అనే ఫ్రేజు ప్రయిము మినిష్టరుగారు కండెమన్ చేశారు. అది ఉపయోగించరాదన్నారు.

శ్రీ జె. వెంగళరావు :—స్థానికులకే ఉద్యోగాలు కావాలి. ఇందులో ఏమీ చాదస్తం వద్దు. మనకు ఇండస్ట్రీస్ ఎక్కువగా రావాలి. ఉద్యోగాలు లోకల్ పీపుల్‌కు రావాలి అనే ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ ఎ. శ్రీరాములు :—నేను అనేది స్థానికులకు ఇవ్వకూడదని కాదు. 11-40 a.m. దేశం మొత్తం మీద ప్రతి రాష్ట్రంలోను అసెంబ్లీ స్టార్టు అయినప్పటినుంచి నేటి వరకు అధికారంలో ఉన్న ప్రతి వ్యక్తి సన్స్ ఆఫ్ ది సాయిల్ అనే ఫ్రేజు ఉపయోగించకూడదని అంటే అది మేము ఉపయోగించాలి-మీరు చాదస్తం అంటే ఎలాగ? ఈ చాదస్తం ఎవరిది

శ్రీ జె. వెంగళరావు :—ఉపయోగించలేదు: ఆ బదులు స్థానికులు అని అమెండుమెంటు.

శ్రీ ఎ. శ్రీరాములు :—అలాగ అయితే సంతోషిస్తాము. మంత్రిగారు మద్రాసు వెళ్ళి చెప్పడం ఆంధ్రుల యొక్క పరిపక్వతను ఇనుమడింప జేస్తుందా? లేక తగ్గిస్తుందా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—లోకల్ పీపుల్‌కు ఉద్యోగాలు కావాలని గట్టిగా అంటే-సన్సు ఆఫ్ ది సాయిల్ అనే పదాన్ని పెట్టినంతమాత్రాన దానిని పట్టుకొని చెబుతున్నారు.

Sri A. Sriramulu :—I want to protect the prestige of the Government. If you want to go down the drain, I have no objection.

(శ్రీ) జె. వెంగళరావు :—(శ్రీ) రాములుగారికి గవర్నమెంటు తరపున ధన్యవాదాలు.

STATEMENT

(By Minister for Health and Medical)

re: PROBLEM OF DRUG ADULTRATION AND THE STEPS TO COMBAT THE SAME

Sri K. Rajamallu :—With the permission of the Chair, I rise to make a statement to apprise the hon. Members of this House on the problem of drug adultration and malpractices in hospital store and the steps we are taking to combat this menace.

Under my immediate direction the State Drugs Controller assisted by the CID and the Crime Branch of Police raided sixteen medical shops and residential premises of their owners on Friday, July 5. The raids had brought out startling revealations and I detail them below :

The shops raided are situated in the twin cities of Hyderabad and Secunderabad. For the present I refrain from giving out the names but they will be announced as soon as their licences are suspended or cancelled and charge-sheets filed against the alleged culprits. Our officers are at present conducting tests and investigations are in full swing into the seized goods, which will be deposited in the law courts.

Our officers have seized from these shops sizeable quantities of drugs and medicines which belonged to Government hospital and Central Government Medical Stores. She seized articles which had the distinct markings of Government hospitals. This shows how medicines and drugs purchased by Government for the ailing public are finding their way into the shops with the connivance of some unscrupulous hospital staff.

One particular shop where suspected spurious drugs have been seized also held physicians samples. The suspected drugs, our investigations revealed, had emanated from Ghaziabad, Delhi Metropolitan area and Haryana State. We are in communication with the Drugs Controller of India and the Drug Controller of Haryana.

The physicians samples which are not intended for sale might have been obtained either from the representatives of manufacturers or doctors.

As law obtains the licences of such shops can be suspended for varying periods, but Government is not satisfied with letting them away only with suspension of licences and are examining how best they could be dealt with for such crimes against mankind.

Licence of one medical shop in Vidyanagar area has been suspended for three months.

Yet another category of offences discovered was the possession of old and time-barred drugs, physicians samples, apart from medicines fraudulently obtained from Government hospitals.

Among the drugs seized are life saving medicines, like antibiotics, anti T. B. drugs, drugs belonging to medical stores depot of Amberpet and other allergic drugs. There were also vitamins, vitamin tonics and spirit preparations like tinctures and extracts.

The rides were conducted almost simultaneously ensuring utmost secrecy.

The Government is very much exercised over this problem and the House is aware of the steps we have been taking eversince we assumed office. We would have liked quicker and lasting results, but I would submit that Government have to proceed cautiously in these matters for we do not want to give any feeling of harrassment to honest traders and manufacturers or permit scarcity due to the machinations of the unscrupulous elements. At every stage we have to go through law courts when we deal with the offenders.

I look to you the members of this House for all out support in tackling this problem. Some times, I hesitate to say, wellmeaning friends come forward to represent cases on the plea that the action proposed to be taken or taken was too severe. I dare say no step taken against adulterators is big, and left to myself I would like to hang them to the nearest tree.

Sri A. Sreeramulu:—While congratulating the Minister for the bold and imaginative action he has taken, I suggest that the names of those medical stores and the persons who are involved must be publicised, so that the society can also know what exactly is going on.

STATEMENT

(By Minister for Social Welfare)

re. Burning of Harijan Huts at Ramannapalli, Cuddapah District.

Mr. Speaker:—The Social Welfare Minister has paid a visit to Ramannapalli, Cuddapah District and he will make a statement now.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, రామన్నపల్లి గ్రామంలో 100 హరిజన కుటుంబాలు ఉన్నాయి. హరిజనులకు అక్కడ ఉన్నటువంటి భూకామందులకు మధ్య కొన్ని అభిప్రాయభేదాలు వచ్చాయి. ప్రధానంగా ఈ మధ్య వారికి ఇవ్వవలసినటువంటి వేతన విషయంలో ఒక ఘర్షణ కూడా జరిగింది. ఇక్కడ ఒక విషయం మనవి చేయాలి అక్కడ ఒక పద్ధతి ఉన్నది. దాదాపు ప్రతి రైతు కుటుంబము కొంతమంది హరిజనులకు అప్పు ఇవ్వడం జరుగుతూ ఉంటుంది. కొందరు

5 వందలు, 6 వందలు, 7 వందలు ఈ రకంగా అప్పు ఇస్తారు. ఎవరు అయితే అప్పు పుచ్చుకున్నారో ఆ అప్పు పుచ్చుకున్న హరిజనులు కేవలం అప్పు ఇచ్చినటువంటి ఆ కామందు దగ్గర మాత్రమే కూలిపని చేయవలసి ఉంటుంది. ఆ రకంగా చేసినప్పుడు అందరికీ ఇచ్చేటటువంటి సామాన్యమైనటువంటి వేతనం కాక వీరికి చాలా తక్కువ వేతనం ఇవ్వడం జరుగుతున్నది. సామాన్యంగా లేబరు బజారులో 5 రూపాయలు వేతనం ప్రతి రోజు తీసుకుంటూ ఉంటే వీరికి సంబంధించి ఒక రూపాయి, అర్ధ రూపాయి ఇవ్వడం జరుగుతూ ఉంటుంది. ఇవి ఆ గ్రామాలలో ఉన్నటువంటి ఫ్యాక్టర్సు ఇటువంటి ప్రాక్టీసు ఆ చుట్టుపట్ల కూడా ఉందని నేను విన్నాను. అందుచేత అబ్నార్మల్‌గా తక్కువ వేతనం వారికి ముడుతున్నది. ఇది బాగో లేదని, ఈ రకంగా బతకలేకపోతున్నామని నలుగురితోబాటు సమానమైన వేతనం మాకు కావాలని వారు అడుగుతూ వస్తున్నారు. ఇది ఆఖరికి సంఘర్షణకు దారితీసినటువంటి పరిస్థితి. రూపాయి వేతనం పనికిరాదని 4, 5 రూపాయలు కావాలని అడుగుతున్నప్పుడు ఆ రకంగా వారు ఇవ్వడానికి నిరాకరించడం, పనులలోనికి పోవడానికి హరిజనులు నిరాకరించడం జరిగింది. అందుచేత వీరు బ్రతుకుతెరువు కోసం ప్రక్కనున్న చెన్నూరు అనే గ్రామానికి పోయి అక్కడ కూలి చేసుకోవడం ప్రారంభించినారు. అప్పుడు రామన్నపల్లి గ్రామంలో ఉన్నటువంటి పెద్దలకు కోపంవచ్చి చెన్నూరులో పని ఇస్తున్నటువంటి రైతాంగాన్ని పని ఇవ్వవద్దని వారిని అటకాయించడం—మొత్తంమీద పై ఊరిలో పని దొరకక పోవడం జరిగింది. ఉన్నటువంటి గ్రామంలో దాదాపు సోషల్ బాయ్‌కాట్ చేయడంజరిగింది. గ్రామంలో చాకలి రాడు, మంగలి రాడు. ఉప్పుదినుసులు అమ్మడానికి వీలులేదని ఒక రకమైనటువంటి నిషేధం పెట్టారు. నిబంధన చేసారు. రైతాంగం మాత్రం పై గ్రామం నుంచి మనుష్యులను తెచ్చుకొని పని జరిపించుకొంటున్నారు, ఈ రకంగా రామన్నపల్లిలో ఉన్నటువంటి రైతులు 20 మందిని తీసుకొనివచ్చి పనులు చేయించుకొంటున్నారు. హరిజనులు పెళ్ళితే పని పోయింది. గ్రామంలోకి వచ్చేసరికి పై వాళ్ళు వచ్చి పని చేయడం కనబడింది. అప్పుడు వీరి మధ్య చిన్న ఘర్షణ మాటలలో పెరిగింది. ఆ దరిమిలా రాళ్ళు విసురుకొనడం జరిగింది. మొత్తం అంతా కలియబడ్డారు. పేద హరిజనులు భయపడి పారిపోయారు. ఆ దరిమిలా హరిజనుల ఇళ్ళు అన్నీ అంటించబడ్డాయి. మొత్తం 100 ఇళ్ళలో 98 హరిజనుల ఇళ్ళు, 2 ముస్లింల ఇళ్ళు వీరందరి ఇళ్ళు పరశురామ ప్రీతి అయినాయి. ఈ సందర్భంలో అక్కడ ఉన్నటువంటి రైతాంగం తాలూకు 2 గడ్డిమెట్లు కూడా దహనం చేయబడ్డాయి. వారనేది—ముందు గడ్డిమెట్లు పోయాయి తరువాత హరిజనుల ఇళ్ళు పోయాయని అంటున్నారు. కాని వీరు చెప్పింది—మా ఇళ్ళు కాలిపోయిన తరువాత జరిగిన ప్రమాద పరిస్థితులలో అవి కూడ తగులబడ్డాయి తప్ప దానికి దీనికి సంబంధం లేదని. ఆ ఊరు వెళ్ళిన తరువాత 25, 30 మందితో నేను మాట్లాడాను. అందులో హరిజనులకు సంబంధించిన ప్రతినిధులు, పెద్దలు అదేరకంగా ఇతర రైతు కుటుంబీకుల తాలూకు పెద్దలు, ప్రతినిధులు ఎవరువచ్చినా అందరితోను మాట్లాడడం జరిగింది. ఆ ఊళ్ళో నివసించే వారు కొంతమంది ఇప్పుడు అక్కడ లేరు. పై ఊళ్ళకు వెళ్ళిపోయారు

పోలీసులు అరెస్టు చేస్తారని భయపడి వెళ్ళిపోయారు. ఏమీ నేరం చేయనప్పుడు ఎందుకు జంకాలని, ఎందుకు అంత భయపడవలసివచ్చిందని నేను అడిగాను. వారు అయితే జవాబు చెప్పలేదు ఇళ్ళు వారే తగలబెట్టుకున్నారని వీరు చెప్పారు. అదైతే నమ్మడానికి సాధ్యము కాదు. అంతే కాకుండా, ఈ కులాలు, కొన్ని కులాలు 11.50 a.m. పట్టుకొని హరిజనులే బయలుదేరినారని అన్నారు అయితే వారు ఎవరినైనా పొడిచారా, కొట్టారా అని అడిగితే దాని గురించి సమాధానములేదు. మగవాళ్లు లేరు కాబట్టి ఎవరికి దెబ్బలు తగిలాయో ఎంతమందికి తగిలాయో చెప్పలేమని అన్నారు పోతే, హరిజనులు 25, 30 మందికి దెబ్బలు తగిలినాయి, 6 మంది ఆస్పత్రిలో ఉన్నారు అందులో అయిదుగురు స్త్రీలు 1 పురుషుడు. ఒక స్త్రీకి కాలు బాగా ఫాక్చర్ అయింది మిగతా అయిదుగురు కోలుకొంటున్నారు. పరిస్థితి ప్రమాదకరంగా లేదు ఇది అక్కడి జరిగినటువంటి కాజుయాలిటీస్, మాగ్నిట్యూడ్ ఆఫ్ ది ప్రాబ్లం. అయితే వెంటనే చేయవలసినది ఏమిటి? నేను అనుకొన్నాను, ఎవరైతే దీనికి కారకులో ఆ కల్ప్రిట్స్‌ను బుక్ చేయాలి. వారి మీద చర్యలు తీసుకోవాలి. ఇప్పటికి 18 మందిని అరెస్టు చేశారు మొత్తానికి 500 మంది ఇన్‌వాల్వ్ అయినారని చెప్పుతున్నారు ఇళ్లు కాల్చిన సంఘటనలో పెద్దగా దొమ్మితో వెళ్ళినటువంటివారు మొత్తము 87 గురు అందులో ముఖ్యులు అనుకొన్నవారు, వారు పరారిలో ఉన్నారు 18 మంది దొరికినారు. మిగతా వారిని కూడ పట్టుకోడానికి పోలీసులు తయారుఅవుతున్నారు; చర్య తీసుకోబడుతున్నది ఇదే గాక, తిరిగి ఇటువంటి సంఘటనలు జరుగకుండా, వాయిలెన్సు ఎరప్టు కాకుండా, అక్కడ స్థానికంగా కొంత పోలీసు ఫోర్సు ఉంచవలసిన అవసరం ఉన్నది గనుక అవసరమైనంతవరకు ఆ ప్రకారంగా ఉంచుతామని ఎస్. పి. గారు చెప్పారు; ఇక మూడవది, ఈ సోషియల్ బాయికాట్ అనేది లేకుండా చేయవలసి యుంటుంది. దానికి సంబంధించిన మనుష్యులందరిని అక్కడికక్కడే పిలిచి మాట్లాడడం జరిగింది. కనుక వారి బట్టలు ఉతకడం గాని, వారికి వస్తువులు అమ్మడం గాని, దేంట్లో గాని, ఏరకమైనటువంటి ఇబ్బంది ఉండదనే నమ్మకము మాకు కలిగింది ఇంతే గాక, అసలు వాళ్ళకు పని దొరకాలి, వారికేదో ఒక వృత్తి కావాలి చెన్నూరుకు వెళ్ళితే వారికి పని ఇవ్వకుండా వారిని తిరగగొట్టారు కాబట్టి ఆ చెన్నూరులో ఉండే రైతాంగముతో కలసి వారితో ప్రత్యేకంగా మాట్లాడి ఇదివరకు మాదిరిగానే మళ్ళీ వారికి పని ఇచ్చే విషయంలో ఏమీ ఆటంకము లేకుండా, నిషేధము పెట్టకుండా వారికి పని ఇచ్చేటట్లు ఆ రకంగా కూడ చర్య తీసుకుంటున్నారు. ఆ పని కూడ జరుగుతుందని నేను నమ్ముతున్నాను. ఇంతే గాక ఒక తగవు కూడ జరిగింది; ఈ మధ్యన. ప్రభుత్వమేమో హరిజనులకు పొలాలు ఇస్తున్నారు ఆ రకంగా ఏక్‌సాల్ పట్టా నలుగురికి రెండు ఎకరాలు దాదాపు ఇవ్వడం జరిగింది. ఆ ఇచ్చినటువంటి పొలాల్లో హరిజనులు ప్రవేశించే టప్పటికి, అక్కడ భూకామందులు ఎవరైతే ఉన్నారో వారు వాళ్లు వెళ్లడానికి వీలులేకుండా ఆటంకపరచడం, తగాదాలు జరపడం అది ఈ మధ్య జరిగినటువంటి మొట్టమొదటి తగాదా. అందుచేతే ఎవరికైతే ఈ హరిజనులకు పొలాలు

ఇచ్చారో వాళ్లు తిరిగి ఆ పొలాలలో ప్రవేశించి అనుభవించగలిగేటటువంటి పరిస్థితి ప్రభుత్వము కల్పించినప్పుడు ఒక ధైర్యము వారికి కలుగుతుంది. విశ్వాసము కూడ కలుగుతుంది. దాన్ని గురించి కూడ చర్య తీసుకొంటున్నారు కలెక్టరుగారు. కొద్ది రోజులలో ఆ హక్కు ఉంటుంది వారికి. అధ్యక్షా. ఇదే కాకుండా మొత్తం వాళ్ళందరికి ఇండెట్ నెస్ వివరీతంగా ఉన్నది ఒక కుటుంబములో 700, 800 రుపాలు తీసుకొన్నారు. ఎప్పుడెప్పుడో అవి తెచ్చుకొన్నారు. ఆ బాకీ తీరదు. కనుక ఆ రకంగా బానిసలుగా క్లేవరీగా పనిచేస్తూ ఉండవలసిందేనని వారు చెప్పుతున్నారు అందుచేత ఈపరిస్థితిని విస్తృతంగాపరిశీలించి అసలు ఏమేరకు ఈఇండెబెడ్ నెస్ ఉన్నదనేది కూడ చూచుకోవాలి. దీనికి కొంతకైము పడుతుంది. అదే రకంగా చుట్టుపట్ల కూడ ఉన్నటువంటి పరిస్థితి కూడ సర్వే చేయించి అక్కడ ఇండెబెడ్ నెస్ తోపాటు సోషియల్ ఎకనామిక్ కండిషన్సు కూడ సర్వే చేయవలసిన అవసరం ఉన్నది. ఇది కూడ జరగవలసిన పరిస్థితి. అధ్యక్షా. ఇదీ గాక. వెంటనే కావలసింది రిలీఫ్ మెషర్సు. దానికి సంబంధించి ఒక నూరు రూపాయలు ప్రస్తుతము వారికి ఇవ్వడం జరిగింది. అది చాలదు. అని ఇంకొక నూరు రూపాయలు కూడ ఏర్పాటుచేస్తే అందులో వారికి ఎంతవరకు బియ్యము వగైరా అవసరమో అది సప్లయిచేయడం గురించి కూడ ఆలోచన చేయడం జరుగుతున్నది. ఇదే కాకుండా, ఫైర్ ప్రూఫ్ మెటీరియల్ ఇవ్వాలని అదొక ఆలోచన కూడ ఉన్నది. దాని నిమిత్తం దాదాపు లక్షా, 80 వేలు రూపాయలు అవుతుందని కలెక్టరు రిపోర్టులో ఉన్నది. దాని విషయంలో తొందరలో చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఇదే గాక, మిల్చ్ అనిమల్సు, ప్లో బుల్లక్సు ఇవ్వాలని దాన్ని గురించి కూడ ప్రయత్నం జరుగుతున్నది. వారికి ఏదో ఒక వృత్తి చూపించి ఎకనామిక్‌గా ఒక స్టేటస్ వారికి కల్పించాలనే ప్రయత్నం ఉన్నది. ఈ రకంగా ప్రపోజల్సు ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఇది ఉన్నటువంటి పరిస్థితి.

(Some members rose up to seek clarifications)

Mr. Speaker:—I shall read the provision regarding a statement made by a Minister.

"A statement may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker but no question shall be asked at the time the statement is made."

So, later on you can come up with your points in some other form.

Sri C.V.K. Rao :—This is a statement arising out of the question under rule 341. It is a matter of public importance and certain Members also desire to express themselves. A copy could have been placed on the Table of the House and we could have sought your permission to discuss. There are certain vital points involved. Such repetition may not occur. All over the State harijans are assaulted, murders committed and insults have been put on them. All this has been happening. Under these circumstances, it is our request that you may ask the Minister to place a copy of the statement on the Table of the House.

Mr. Speaker :—A gist of the speech made by the Hon. Minister to be kept in the House to-morrow in the form of a statement.

Sri V. Srikrishna :—Another question he has raised.

Mr. Speaker :—We will take it up separately.

Sri M. Omkar :—I would like to know under what sections they were booked. How many culprits are involved. It is said it is 38. According to the Minister about 500 persons are involved in this. The details may also be furnished to us.

PAPERS LAID ON THE TABLE :

Ad-hoc regulation made to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963.

Sri G. Rajaram :—Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to lay on the Table in compliance with the requirements of Clause (5) of Article 320 of the Constitution of India, the ad-hoc Regulation made to the Andhra Pradesh Public Service Commission Regulations 1963 under the proviso to Clause (3) of that article and published in the Notification issued in G.O.Ms. No. 504, General Administration (Sevices-A) Department, dated 15-9-1973 together with erratum issued in Memorandum No. 736/Ser. A/73-3, General Administration (Ser. A), dated 27-12-1973.

Amendment to Rule 6 of the Andhra Pradesh Distillery Rules, 1970.

Sri G. Rajaram :—Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the amendment to Rule 6 of the Andhra Pradesh Distillery Rules, 1970, issued under the Andhra Pradesh Excise Act 1968 and published in the Rules Supplement to Part II, of the Andhra Pradesh Gazette No. 7, dated 14-3-1974 as required under Section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968.

Amendment made to the Medical Attendance Rules relating to Deputy Speaker, Deputy Chairman, Chief Whip, Parlimentary Secretaries M. L. As. & M. L. Cs.

Sri G. Raja Ram :—Sir, with your permission on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the amendment made to theMedical Attendance Rules relating to Deputy Speaker, Deputy Chairman, Chief Whip, Parliamentary Secretaries and the Members of Legislative Assembly and Members of the Legislative Council issued in G. O. Ms. No. 308, General Administration (Elec. A) Department, dated 29-4-1974 and published in the Andra Pradesh Gazette, Rules Supplement to Part V, No. 1 dated 30th May, 1974 as required under sub-section (3) of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications Act, 1953.

Annual Accounts of the Andhra Pradesh State Road Trasport Corporation for the year 1972-73.

The Minister for Transport (Sir J. Chokka Rao) :—Sir, I beg to lay on the Table a copy of the Annual Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the year 1972-73 as certified by the Accountant-General, Andhra Pradesh, together with the Audit Report thereon, as required under sub-section (4) of Section 33 of the Road Transport Corporation Act, 1950.

Annual Administration Report (1972-73) of the Andhra Pradesh State Road Transport Corporation.

Sri J. Chokka Rao :—Sir, I beg to lay on the Table a copy of the Aunual Administration Report 1972-73 of the Andhra Pradesh State Road Transport Corporation as required under sub-section (3) of section 35 of the Road Transport Corporation Act, 1950.

Mr. Speaker :—Papers laid.

GOVERNMENT BILL

The Andhra Pradesh (Krishna and Godavari Delta Areas) Drainage Cess (Amendment) Bill, 1974 :

Sri V. Krishnamurthy Naidu :—

Sir, I beg to move :—

"That leave be granted to introduce the Andhra Pradesh (Krishna and Godavari Delta Areas) Drainage Cess (Amendment) Bill, 1974."

Mr. Speaker :—Motion moved.

(Pause.)

The question is :—"That leave be granted to introduce the Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Bill, 1974."

The motion was adopted and the Bill introduced.

POINT OF ORDER

re : Supply of Printed Policy Statements on Demands in advance

12-00 Noon

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్ష, పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—మొన్న శనివారం తమరు ఒక రూలింగు ఇచ్చారు ఏ పరిస్థితులలోను డిమాండ్ ప్రతిపాదించేదానికి 24 గంటల ముందుగా డిమాండ్ నోట్స్ సభ్యులకు అందజేయాలి—అని ఖచ్చితమైన రూలింగు ఇచ్చారు. ఆ రూలింగులో ఎలాంటి స్వంత ఇబ్బందులు ఉన్నా—ఇచ్చి తీరాలి—అని చెప్పిఉన్నారు. ఇవాళ వ్యవసాయ డిమాండుపై నోట్ మాకు యీ రోజే అందజేయబడింది. ఈ రోజు చర్చిస్తున్నారు. తమరి రూలింగుకు వైలేషను స్పష్టంగా కనబడుతున్నది. కన్‌వెన్షన్ ఎంతో రూలింగు అంతేనని తమరు రూలింగు ఇచ్చారు. "Convention is as good as Rule"అని తమరు సెల విచ్చారు. ఇపుడు తమరు తమ నిర్ణయాన్ని ప్రకటించాలని కోరుతున్నాను.

Sri C. V. K. Rao :—On the other day, it is I who brought to your notice as to how the Hon'ble Ministers are caring the Speaker's rulings and not only enormous burden is put on the Speaker but it is also contempt of the House. They should be hauled up for contempt of the House. We do request that until and unless a step like that is taken, I do not think in the given circumstances, Ministers are going to care for the Assembly which is a supreme body. Should they put us in such hardship? If this is the position, it is a very serious matter and we do request you for hauling them up.

Sri A. Sreeramulu :—This is a very serious matter, Sir. This Demand was given to us at 9-00 a. m. We cannot even open the books and note the contents. Whether the Government expects any useful discussion on this Demand or not ?

(శ్రీ) జె. చొక్కారావు :—అధ్యక్షా, కొన్ని ప్రింట్ అయినవి. నిన్న ఇచ్చారు. ఇది అగ్రికల్చర్ కు సంబంధించింది ఇది ప్రింట్ కాకపోవటం వల్ల-ఆ ఇబ్బంది వల్ల యీ రోజు ఇవ్వటం జరిగింది దానికి విచారం నాకు కూడ ఉంది ముందు అటు వంటి తప్పులు జరగకుండా చూస్తాను.

Sri A. Sreeramulu:—If our Government Printing Press cannot cope up with the work, let us send it to Bengalore or Madras for printing.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీ)నివాసులురెడ్డి :—"Inspite of our own difficulties it must be done" అని మీరు ఖచ్చితంగా రూలింగ్ ఇచ్చారు. స్వంత ఇబ్బందులు ఎన్ని ఉన్నా—అని ఖచ్చితంగా ఉంది మొన్న చెప్పిన కారణము-ప్రింటింగ్ ఇబ్బంది అనే అయితే మీరు రూలింగ్ ఇచ్చిన రోజున యీ మంత్రిగారు ఇక్కడ లేరనుకోండి.

Mr. Speaker :—I fully agree with the contention of the Members. What do you want me to do ?

Sri A. Sreeramulu : —The discussion may be postponed. We cannot make any useful contribution. It would be a waste of energy.

Mr. Speaker :—Suppose if we postpone, we have already laid down the programme of all the Demands and it goes upto 26th. We have already fixed the time for Demands. What has happened is happened. The Minister expressed his deep sense of sorrow.

(శ్రీ) జె. చొక్కారావు :—అధ్యక్ష, మొన్న మీరు రూలింగ్ ఇచ్చారు. అప్పుడు యీ డిమాండ్ ప్రింటింగ్‌లో ఉంది. ఇకముందు ప్రింటింగ్ డిలే జరగకుండా ప్రభుత్వ పక్షాన చూస్తాము.

(శ్రీ) కె. రంగదాసు :—అధ్యక్ష, మంత్రిగారు హౌస్‌కు క్షమాపణ చెప్పుకోవాలి.

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పారు. The House feels that whether that particular Minister is there or not, the Government officers are there. Somebody functions on behalf of the Government. What are they doing?

Sri A. Sreeramulu : —There is the administrative machinery. Why that machinery is sleeping over the matter. Is he not competent to take action?

Mr. Speaker :—I fully sympathise with your contention.

Sri C. V. K. Rao :—We are also in fix, Sir ...

Mr. Speaker :—You are also in a fix. Otherwise you would have got up much earlier.... (Laughter.).

Sri C. V. K. Rao :—Is the Minister saying that the printing is not done till 9.00 a. m. today?

Mr. Speaker :—The only other remedy is to ask the Minister to explain the note which you have just now got it, to get over the difficulty and the House can be satisfied.

Sri A. Sreeramulu :—The remedy will be much worse than the disease.

Sri C. V. K. Rao :—Mr. Chokka Rao has gone to Delhi. He is least bothered about the proceedings. I do not also know what for he has gone to Delhi. Apart from that, there are already Secretaries, there are departmental officers, etc. What happened to the whole machinery?

Mr. Speaker :—I have expressed already. Let us hope that it will not be repeated and everybody will take note of it.

(శ్రీ జె చొక్కారావు :—అధ్యక్షా, మొన్నమీరు రూలింగ్ ఇచ్చారు త్వరగా ప్రింటింగ్ డిపార్ట్‌మెంట్ వారు కొంత ప్రయత్నం చేశారు ఇక ముందు అట్లా పొరపాట్లు జరగకుండా తప్పకుండా చూస్తాము. ఈ ఆలస్యానికి నా విచారాన్ని ప్రకటిస్తున్నాను.

(శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, మీరు మొన్ననే రూలింగ్ ఇవ్వటం కాదు. ప్రతి బడ్జెట్ టైమ్‌లో రూలింగ్ ఇస్తున్నాము, ఇప్పటికి తుమాపణ చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :—తుమాపణ చెప్పారు

Voting of Demands for 1974—75.

Demand No. XXXIV — Agriculture — Rs. 41,14,16,800.

Demand No. XXXVI — Animal Husbandry — Rs. 5,12,91,000.

Demand No. XXXVII — Dairy Development—Rs. 4,83,03,000.

Demand No. XXXVIII — Fisheries — Rs. 1,36,89,000

Demand No. XXXIX — Forests — Rs. 6,77,92,000.

Demand No. XXXIII — Co-operation — Rs. 10,55,91,000

Sri J. Chokka Rao :—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 41,14,16,800 — under Demand No. XXXIV — Agriculture."*

"That the Government be granted a sum not exceeding Rs. 5,12,91,000 — under Demand No. XXXVI — Animal Husbandry."*

(శ్రీ జె చొక్కారావు :—అధ్యక్షా, మొన్న సభ్యులకు యీ డిమాండ్‌కు సంబంధించిన వివరాలు ఇవ్వటం జరిగింది అందులో అచ్చు పొరపాటు జరిగింది మొదటి పేజీలో అచ్చు పడింది 6 కోట్ల 11 లక్షల 22 వేలు. అది పొరపాటు. నిజమైన డిమాండ్ 5 కోట్ల 12 లక్షల 91 వేలు,

I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 4,83,08,000 — under Demand No. XXXVII — Dairy Development."*

Sri M. V. Krishna Rao :—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,36,89,000 — under Demand No. XXXVIII — Fisheries."* 12.10 p.m.

Sri Sagi Suryanarayana Raju :—I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 6,77,92,000 under Demand No. XXXIX — Forests."*

Sri Battina Subba Rao :—I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 10,55,91.000 — under Demand No. XXXIII — Co-operation."*

Mr. Speaker :—Motion moved.

Now, members will move cut-motions.

Motions for Reduction of Demands.

Demand No. XXXIII. Cooperation-10,55,91,000.

Sri M. Nagi Reddy
Sri Md Rajab Ali
Sri Vanka Satyanarayana } I beg to move;
Sri B. Rama Sarma
Sri B. Yella Reddy

To reduce the allotment of Rs. 10,55,91,000 for Cooperation by Rs. 100.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకుతో జరుగుతున్న ధన దుర్వినియోగాన్ని ఆపలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా.

Mr. Speaker :— Cut motion was moved.

Sri Ch. Parasuram Naidu
Sri P Srirammurthy
Sri B. Harappadu } I beg to move.
Sri K. K. V. S. Raju
Sri V. N. Rao

To reduce the allotment of Rs. 10,55,91,000 for Cooperation by Rs. 100.

In view of the failure of the Department to give satisfaction to the people.

Mr. Speaker;— Cut motion was moved.

Sri M Omkar :— I beg to move :

To reduce the allotment of Rs. 10,55,91,000 for Cooperation by Rs. 100.

---

*See Appendix for the explanatory Notes furnished to the House by the Ministers.

Since the Cooperative Department have not alloted Auto Rickshaws to the peoples. Auto Rikshas Cooperative Societies Hanumakonda in Warangal District.

To reduce the allotment of Rs. 10,55,91,000 for Cooperation by Rs. 100.

Since the Cooperative Department did not take steps to arrange loans to the Sheep breeding Cooperative Societies Laknepalli, Rekan Palli and Mandapelli in Narsarpet taluq, Warangal District.

M. Speaker:—Cut motions were moved.

Demand No. XXXIV-Agriculture-Rs. 41,14,16.8`0.

Sri M. Nagi Reddy
Sri Md. Rajab Ali
Sri Vanka Satyanarayana
Sri V. Srikrishna
Sri B. Yella Reddy
} I beg to move:

To reduce the allotment of Rs. 41,14,16,800 for Agriculture by Rs. 100.

ఫూల్-నాన్-ఫూల్ ఎరువులను సమన్వయపరచి ప్రభుత్వ యంత్రాంగం ద్వారానే పంపిణీ చేయలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 41,14,16.800 for Agriculture by Rs. 100.

చెరకు, పత్తి, పొగాకు, వేరుశనగ మొదలగు వాణిజ్య పంటలకు ప్రత్యేకముగా ఎరువులను ఇవ్వలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 41,14,16,800 for Agriculture by Rs 100.

అధిక దిగుబడి వంగడాలకేగాక సాంప్రదాయక పంటలకు కూడా ఎరువులను ఇవ్వలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా.

To reduce the allotment of Rs. 41,14,16,800 for Agriculture by Rs. 100.

రైతులకు ఎరువులను వారి విస్తీర్ణములను బట్టి కార్డులు ఇవ్వటం తద్వారా ఎరువులను సరఫరా చేయలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా.

Mr. Speaker:—Cut motions were moved.

Sri M. Nagi Reddy
Sri Md. Rajab Ali
Sri Vanka Satyanarayana
Sri B. Rama Sarma
Sri B. Yella Reddy
} I beg to move;

To reduce the allotment of Rs. 41,14,16,800 for Agriculture by Rs. 100.

ఎరువులలో కల్తీ నిరోధించుటకు రాష్ట్ర జిల్లా స్థాయిలలో ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమించలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Mr. Speaker:— Cut motion was moved.

Sri Ch. Parasuram Naidu
Sri P. Sriramamurthy
Sri V. Narasimha Rao
Sri K. K. V. S. Raju
Sri B. Harappadu } I beg to move:

To reduce the allotment of Rs. 41,14,16,800 for Agriculture by Rs. 100

In view of the most unsatisfactory nature of the amenities and facilities given to agriculturists.

Mr Speaker:—Cut motion was moved.

Sri M. Omkar:—I beg to move.

To reduce the allotment of Rs. 41,14,16,800 for Agriculture by Rs. 100

Since the Government have enhanced the rates of fertilizers abnormally and encouraging black market.

Mr. Speaker:— Cut motion was moved.

Demand No. XXXIX–Forests–Rs. 6,77,92,000.

Sri M. Nagi Reddy
Sri Md. Rajab Ali
Sri Vanka Satyanarayana
Sri V. Srikrishna
Sri B. Rama Sarma
Sri B Yella Reddy } I beg to move.

To reduce the allotment of Rs. 6,77,92,000 for Forests by Rs. 100

ఆడవుల్లోవుండే అన్ని రకాలసాగుకు లాయక్తైన భూములన్నిటిని గిరిజనులకు పట్టాలివ్వలేవి ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా.

Mr. Speaker:— Cut motion was moved.

Sri M. Omkar:—I beg to move.

To reduce the allotment of Rs. 6,77,92,000 for Forests by 100

Since the Forest Department did not accept to give the wage rate 0–12 paise per bundle containing 100 Beedi leaves to the leverors.

Mr. Speaker:— Cut motion was moved.

(శ్రీ) కె. రంగశాస్ :—. అధ్యక్షా, ఈరోజు సభముందు 6 డిమాండ్సు పెట్టారు. వాటిలో ప్రధానమైన వ్యవసాయం. ఈ వ్యవసాయ శాఖ నిర్వహించేవారు చాల అదృష్టవంతులు. వారు దేశానికి ఉపకారం చేయకపోయినా అత్యున్నత పదవికి పోయే అవకాశాలు ఉన్నాయి ఒకరు ఇండియాకు ప్రెసిడెంటు అవుతున్నారు. ఇక్కడ చొక్కారావుగారు ఇది వదిలి ఇంకే అత్యున్నత స్థానానికి పోతారో తెలియదు కాని మొత్తంమీద వ్యవసాయ శాఖ చేపట్టినవారు అదృష్టవంతులు.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

వీరు ప్రవేశపెట్టిన డిమాండులో చాల బ్రహ్మాండమైన లిస్టు ఇచ్చారు. అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలు రకాల గురించి 74-75 కు వీరు ఇచ్చిన నోట్ ప్రకారం 20 లక్షల హెక్టార్స్ వరి, 1,50,000 హెక్టార్స్ జొన్న, 1,75,000 హెక్టార్స్ సజ్జ, 60 వేల హెక్టార్స్ మొక్కజొన్న, 30 వేల హెక్టార్స్ గోధుమ. మొత్తం 24,17,000 హెక్టారులలో అధిక రాలుబడి వంగడాలను పండించాలని వీరి ధ్యేయం. వీరు చాల కష్టపడి సంపాదించిన ఎరసాయనిక ఎరువుల కోటా 1,33,000 టన్నులు. వీటిని అధిక రాలుబడి రకాలకే ఇచ్చినా కూడ ఎంత తక్కువగా ఇచ్చినా రెండు లక్షల హెక్టార్లకే సరిపోతుంది తప్ప అంతకంటె ఎక్కువ వాడడానికే వీలు లేదు. రెండు లక్షల హెక్టారులకు వీరు ఇచ్చే ఈ రసాయనిక ఎరువులు వేస్తె మిగతా 22 లక్షల హెక్టార్ల యొక్క గతి ఏమి కావాలి. ఇవి కేవలం హైబ్రిడ్ రకాలు వాడేదానికి మాత్రమే ఇవ్వదలచినా ఇంత షార్టేజ్ ఉన్నప్పుడు, ఇవి కాక సాధారణ రకాలు వాడిన ప్రజలకు వీరు యిచ్చే పరిస్థితి లేదని తెలుస్తున్నది. పోయిన సంవత్సరం కూడ అధిక రాలుబడి ఇచ్చే వంగడాలకు మాత్రమే ఎరువు కాస్తో కూస్తో సప్లయి చేశారు గాని మిగతా వాటికి సప్లయి చేయలేదు. ఈ సంవత్సరం పరిస్థితి చూస్తే అంతకంటె అధ్వాన్నంగా ఉంటుంది. ఈ కాస్త ఇచ్చేదానికంటె అసలు ఇవ్వము అనిచెబితే బాగా ఉంటుంది. ప్రతిసారి ఒక ఇబ్బంది చూపిస్తారు కేంద్ర ప్రభుత్వం మాకు ఇంతకంటె కేటాయించలేకపోతున్నది. వారికే రాలేదు. రానప్పుడు మనం ఏమి చేస్తామని మొసలి కన్నీరు కార్చి దానితో తృప్తిపరచే ప్రయత్నంచేస్తారు. ఈ రకంగా చేతకాని పనికి ఎందుకు పూనుకుంటారు? ఇట్లాంటి ప్రచారాలు ఎందుకు చేస్తారు? ఇన్ని లక్షల హెక్టారులలో అధిక దిగుబడి రాగలిగిన వంగడాలను వేయమని ఎందుకు సాహసిస్తున్నారు? వారికి సరైన నైట్రోజిన్ ఎరువులు ఎందుకు సప్లయి చేయలేకపోయారు? చేయనప్పుడు ఆ రైతులు నష్టపడకుండా ఆ రకంగా ప్రచారంలోకి తీసుకురావడం ఆపివేసి వెనకటి రకాలు ఫర్టిలైజర్ లేకపోయినా వాటినైనా వేయించేదానికి ప్రయత్నంచేస్తే బాగా ఉంటుంది. ఆ రకంగా చేయడం మంచిదని మంత్రిగారికి మీ ద్వారా గుర్తుకు తెస్తున్నాను. ఇక వీరు సప్లయి చేస్తున్న విత్తనాలు. మార్కెటులోనో, రైతుల దగ్గరనో తీసుకువచ్చి ధాన్యం ధర కంటె క్వింటాల్ 5 నుంచి 10 రూపాయలవరకు ధర పెంచించి యిస్తున్నారు. ఒకప్పుడు లాభనష్టాలు లేకుండా యిచ్చే పరిస్థితి ఉండేది. కిరాయిలు, అధికారులు వెళ్ళి వచ్చే టి. ఎ., డి. ఎ. లు యివన్నీ కలిపివేసి, ప్రభుత్వానికి నష్టం వస్తుంది కాబట్టి యిది రైతుమీద వేయకతప్పదనే పద్ధతిలో క్వింటాల్ 5 రూపాయలు, 10 రూపాయలదాకా పెంచించి యిస్తున్నారు. నిజంగా ఫౌండేషన్ సీడ్ ఎంత ప్రొక్యూర్ చేయగలుగుతున్నారు? ఫౌండేషన్ సీడ్, ఒక్కొక్క తాలూకాకు, డిస్ట్రిక్టుకు ఎంత యివ్వగలుగుతున్నారో ఒక పర్యాయం లెక్కచూపిస్తే బాగా ఉంటుంది. ఇందులో లేక పోయినా కనీసం వారి రిప్లయిలోనైనా ఫౌండేషన్ సీడ్ ప్రతి సంవత్సరం ఎంత

తయారు చేస్తున్నారు, ఎంత యిస్తున్నారనే సంగతి చూపించడం వారి విధి అని మనవిచేస్తున్నాను మిని కిట్స్ క్రింద 5,26,000 రూపాయలు కేటాయించారు. ఈ మిని కిట్స్ ఎప్పుడు రైతులకు అందుతున్నాయో ఒకసారి మినిష్టరుగారు సభ వారి దృష్టికి తీసుకురావాలి ఈ మిని కిట్స్ ఎప్పుడు వాడారో అప్పుడు యివ్వ కుండా నెల రెండు నెలల తరువాత యిస్తున్నారు, మళ్ళీ నెక్స్టు సీజన్‌కు పనికి రావు, మిని కిట్స్ పేరుతో రూ. 4,26,000 లు ఎవరి దుడ్డు అని తగలబెట్టి, ఈ ప్రకారంగా చేసి రైతుకు సకాలానికి అందించలేకపోతున్నారు? ఎక్కడ ఈ లోపం ఉన్నది దానిని నివారించేదానికి ఎందుకు ప్రయత్నం చేయరో చాల విచారకరమైన విషయం. ఈ ప్రజా ద్రవ్యాన్ని ప్రజలకు సక్రమంగా అందుబాటులో లేకుండా, మీ యిష్టం వచ్చినప్పుడు, మీ అధికారుల యిష్టం వచ్చినప్పుడు ప్రజలకు అందుబాటు చేసేటట్లయితే దీనిద్వారా సత్ఫలితం కలుగుతుందని అనుకోడానికి వీలులేదు ఈ విధమైన ధోకా జరుగుతోంది. ఈ సంవత్సరాలు కొన్నిచోట్ల వర్షాలుపడి జొన్నలు వేసిన నెల తరువాత వీరి దగ్గరనుంచి ఫ్రీ డిస్ట్రిబ్యూషన్ కొరకు కొన్ని జొన్నలు వచ్చినాయి నెల క్రిందట వేసిన జొన్నలకు దిక్కు లేకపోతే, తరువాత వచ్చిన జొన్నలగతి ఏమి కావాలి? అవి ఎందుకుగాను డబ్బు ఖర్చుపెట్టి తెప్పించారు? అవి సకాలానికి అందుబాటు చేయలేదు. ఇవన్నీ ఎవరైనా విచారించి ఎప్పుడైనా డిపార్టుమెంటును అడిగి ఈ లోపాలు ఎందుకు జరుగుతున్నాయో ఎందుకు సంస్కరించరో నాకు అర్థం కావడంలేదు. ఇది ప్రతి సంవత్సరం జరుగుతున్న పొరపాటు. ఈ విధమైన సమాధానాలు చెప్పలేక చెప్పలేక బాధపడుతూ వైకుంఠానికి ఏగారు కాకానిగారు. ఈ మంత్రిగారు ఈ బడ్జెట్‌ను ఏమి చేస్తారో నాకు అర్థం కావడంలేదు ఈ రకంగా డబ్బు నష్టం అవుతున్నదనేదానికి బాధ్యత మంత్రిగారి నెత్తిమీద అంటగడితేనేగాని యికమీదట అలాంటి నష్టాలు జరుగకుండా చూస్తారని నేను అనుకుంటున్నాను ఖరీఫ్‌లో మనకు 8,01,000 టన్నులు రసాయనిక ఎరువులు కావలసి ఉంటుంది. కాని మనకు కేటాయించినది 1,88,000 టన్నులు. మిగతా రెండుశాతాల ఎరువు మనకు కావలసిన దానికి ప్రత్యామ్నాయంగా ఏమి వేసుకుంటే సరిపోతుందని మంత్రిగారుగాని, డిపార్టుమెంటుగాని, తెలిపితే బాగా ఉంటుంది మనచేళంలో విచ్చలవిడిగా ప్రచారంచేసి ఈ ఎరువు వేయడం ద్వారా ఈ వంగడాలు బాగా పండుతాయని యివి వేసుకోవాలని, ఆ విధంగా కొన్ని కంపెనీలు, ప్రభుత్వము సప్లయి చేసిన తరువాత ఆ భూములకు అదే అలవాటు అయిపోయింది. మనకు ఎట్లాసిగరెట్లు, పాస్‌లుఅలవాటు అయిపోయి మనం ఉండలేకపోతున్నామో అట్లాగే ఆభూములకు అలవాటు అయిపోతున్నాయి అవిలేకపోతే వాటికి కడుపుకొప్పితల నొప్పివస్తాయి. అలాగే వాటికి తెగుళ్ళువస్తాయి తెగుళ్ళువచ్చి పంటలు పండడంలేదు. తెగుళ్లు వచ్చినతరువాత, ఆ తెగుళ్ళ నివారణకు మందులు యిచ్చే ప్రయత్నం 12 20p.m.
చేస్తున్నారా? అదేమీ లేదు పెట్రోలుధర పెరిగిందికాబట్టి దానితోబాటు అన్నీ విపరీతంగా పెరిగినవి. మందుల ధరలు పెరిగినవి; ఎరువుల ధర పెరిగింది. పెట్రోలు అయినా పెరిగినా దొరుకుతున్నదేమోగాని, వీటిని విక్రయించవద్దని ఆర్డరుకూడా వేశారు. వీటిని సవ్యంగా అందించే పరిస్థితి లేదు. విత్తనాలు సప్లయి

చేయడంలేదు. కాకపోతే 45 కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఈ 45 కోట్లు సద్వినియోగం అవుతున్నవని అనుకోవడానికి వీల్లేదు. నిష్పక్షపాతంగా విచారించినట్లయితే యిందులో కనీసం వన్‌థర్డ్ ఆఫ్ ది ఎమౌంట్ దుర్వినియోగం అవుతున్నదని నిరూపించడానికి వీలువుంటుంది. ఒక సంవత్సరం జరిగిన ఖర్చును చూస్తే యీ విషయం తెలిసిపోతుందని చెబుతున్నాను. ఆవిధంగా చూడవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాక, యిప్పుడు జరుగుతున్న దానినిబట్టి, యింక రైతులు రసాయనిక ఎరువులు మరచిపోండనే నినాదం మంత్రిగారు ఈ సభనుంచే ప్రారంభిస్తే బాగుంటుంది. రైతులుకూడా బాధపడడం మానుకుంటారు. నిజంగా యిది చాలా దురదృష్టకరమైన విషయం. మనకు 71-72 లో వచ్చిన అనావృష్టి పరిస్థితి ఇప్పుడు మళ్ళీ దాపురించింది. కొన్ని ప్రాంతాలలో మొదట రైతులు విత్తనాలు వేసుకున్నారు; ఆ పైర్లుకూడా ఇప్పుడు ఎండిపోతున్నవి. సమయానికి విత్తనాలు వెయ్యకపోతే పంట పండదు. ఆ తరువాత, వ్యవసాయావసరాలు ఏమిటో మీకు తెలుసు. నిజంగా చాలా దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఖరీఫ్ పంట మీరు ఎంతయితే ఆశించారో దానిలో 50 పర్సెంట్ వస్తుందనే పరిస్థితి లేదు. దైవికంగా వర్షాలువచ్చి, చెరువుల్లో నీళ్లువచ్చి, ప్రాజెక్టులలో నీళ్ళువచ్చి అవీకి వుపయోగపడవచ్చు, కనీసం దీనిలోనయినా సత్ఫలితాలు పొందడానికి వీలుగా, యీ ఎరువులు సాధ్యమైనంత త్వరలో ఎక్కువకు ఎక్కువ తెప్పించి రైతులకు త్వరగా అందుబాటులోకి తెప్పించే ప్రయత్నం చెయ్యాలి. మంత్రిగారు యింతకు ముందు అన్నట్లు సెప్టెంబరుదాకా యిది తెప్పించి యిస్తామనే పద్ధతి పెడితేమాత్రం అది సరియైన పద్ధతి కాదు. ఈ నెలాఖరులోగా మనకు రావలసిన మొత్తం కోటా తెప్పించడంకోరకు యింకా ఎక్కువ ప్రయత్నం చేసి, నిజంగా అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువ వోట్లు ప్రెసిడెంటుగారికి ఇప్పిస్తున్నారు; ఇస్తున్నాంకూడా, ఈ పరిస్థితిలో ఇంత ప్రేమ, భక్తి వొలకబోస్తూవున్నప్పుడు ఇందిరాగాంధీగారివద్ద, కాబోయే ప్రెసిడెంటుగారివద్ద మొరపెట్టుకుని మీకు యిన్ని వోట్లు వేస్తున్నాం, మా ఎరువుల కోటా డబుల్ చేయండని కోరితే తప్పేమిటి? అందుకు తక్షణమే ప్రయత్నం చేయండి. ఆ రకంగా ప్రయత్నం చేయకుండా కేవలం నేను అగ్రికల్చర్ మంత్రిని అని శాసనసభలో అనుకుంటే ప్రయోజనమేమిటి? దానివలన ప్రజకు ప్రయోజనమేమిటి? అందువలన ప్రజలకు వుపయోగం చేసేవిధంగా, అందుకు ప్రయత్నం చేయవలసినదిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంక అగ్రికల్చర్ డిపార్టుమెంటు తోటలగురించి ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. పండ్లు తినడంలో వున్న ఆసక్తి, పండ్లను పెంచే తోటలు, ఆ చెట్లకు వచ్చే వ్యాధులు, ఆ పంటలను అభివృద్ధి చేయాలనే ఆలోచన ఏమాత్రం వుండడం లేదు. ప్రత్యేకించి, మన రాష్ట్రంలో యీ పళ్ళతోటలు—మొసంబి, చీనీకాయలు—వంటివి కమర్షియల్ క్రాప్స్‌గా వున్నాయి. వీటికి ఏరులోనే ఒకవిధమైన వ్యాధి వస్తుంది. ఎట్లా వస్తుందోగాని, ఒకసారి పడితేమాత్రం క్రమంగా యీ తోట్లు నాశనం అయిపోతుంది. ట్రీట్‌మెంట్ ఎట్లా చేసినా తగ్గడంలేదు. ఈ విషయంలో యీ డిపార్టుమెంటు ఎలాంటి శ్రద్ధ తీసుకోవడంలేదు. కోట్ల రూపాయల ఆదాయం వచ్చే యీ తోటల విషయంలో ప్రభుత్వం చాలా చులకనగా చూస్తున్నది. ఏదయినా జరిగితే, అది ఉత్త ప్రచారమేతప్ప, తోటలకు సంబంధించి, యీ పళ్లు పండించే

రైతుల బాధలనుగురించి యీ డిపార్టుమెంటువారు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అంతా బోగస్. మార్కెటుకు పోయి పళ్ళు కొనుక్కుని తినడమే చేస్తున్నారుతప్ప, ఆ పళ్ళు పండించే రైతు పడుతున్న బాధలు గమనించడం లేదు. నూరుచెట్లు వేస్తే యాభై చెట్లుకూడా పళ్ళను యిస్తాయనే పరిస్థితి లేదు. ఈ పళ్ళతోటలకు వచ్చే వ్యాధులగురించి, వాటి నివారణకు యీ డిపార్టుమెంటు ఏమాత్రం ఆలోచించటంలేదు. ఎందుకు ప్రజాద్రవ్యం వేతనాలుగా వీరికి యివ్వబడుతున్నది? అదికూడా గమనించకపోతే, నిజంగా రైతులు ఏమి కావాలి? వారు పెట్టిన పెట్టుబడి ఏమి కావాలి? మంత్రిగారిని యీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, మెట్ట వ్యవసాయంలో కేవలం గాలిలో దీపంపెట్టి దేవుడిని తలుచుకునే పరిస్థితి వుంది. వర్షాపాతం తక్కువవున్న ప్రాంతాలలో దానిని తట్టుకొని పండగల వంగడాలు యిప్పుడు కనిపెట్టారు. వాటిని తెచ్చి వర్షాపాతం తక్కువగావుండే ప్రాంతాలకు అందజేస్తే అక్కడ పంటలు పండడానికి అవకాశ ముంటుంది. ఆ ప్రయత్నం చేయాలి. ప్రత్యేకంగా బొన్న, వరి యీ మధ్య ఇతర రాష్ట్రాలలో బాగా అభివృద్ధికి వచ్చాయి. అటువంటివాటిని తప్పకుండా తెచ్చి మన రాష్ట్రంలోకూడా రైతులకు విరివిగా అందజేసి, పంట పండించే పరిస్థితి రైతుకు కల్పించవలసినదిగా కోరుతున్నాను

ఇంక గిడ్డంగుల విషయమున్నది. దీనినిగురించి ముందు ఒక పర్యాయం మాట్లాడుకున్నాం. మన రాష్ట్రంలో మొత్తం 181 ప్రధానమైనవి, 40 చిన్నవి ఏర్పాటు చేశామన్నారు. వేర్‌హౌసింగ్ గోడౌన్స్—యివి లేకపోవడంవల్ల రైతులు చాలా బాధపడుతున్నారు. కళ్ళంలోనుంచే విక్రయించుకోవలసిన పరిస్థితి రైతుకు ఏర్పడింది. కనీసం తాలూకాకు ఒకటయినా యీ గిడ్డంగులు ఏర్పాటు చేస్తే రైతులకు అక్కడ దాచుకుని, దానిపయిన యిచ్చే 80 పర్సెంట్ తీసుకుని, వారి అవసరాలు తీర్చుకోనడానికి వీలవుతుంది. తిరిగి ధర వచ్చిననాడు విక్రయించుకుని, ఆ రకంగా చేసుకోనడానికి వీలవుతుంది. కనీసం తాలూకాకు ఒకటయినా ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. అసలు యీ గిడ్డంగుల గురించి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియటం లేదు. ఒకవైపున రైతు శ్రేయస్సుకొరకే అంతా చేస్తున్నామంటారు. మరొకవైపున రైతు కనీస అవసరాలు తీరడానికి కూడా డబ్బు కేటాయించే ప్రయత్నంచేయదు. వృధాగా మట్టిపాలు అయ్యే విధంగా కోటానుకోట్లు పాడుచేస్తున్నారు. అట్లాగాకుండా, అవసరమైన గోడౌన్స్ కట్టించి రైతుకు వుపయోగం చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మార్కెట్ కమిటీస్ చాలావరకు ఫెయిల్ అయినట్లు, ఎక్కడనో ఒకచోట—జడ్చర్ల, మహబూబ్‌నగర్, కరీంనగర్ వంటి ప్రదేశాలలో సౌష్టవంగా, తనలోతాను పోషించుకునే విధంగా వున్నాయిగాని, తాలూకా లెవెల్‌లో మార్కెట్ కమిటీస్ పని చేయడం లేదు. ఇలాంటి కమిటీస్ పని చేసేట్లు చూడాలి. లేకపోతే రైతు చాలా నష్టపడడం జరుగుతుంది. అక్కడకు

రైతు తీసికెళ్ళి విక్రయించే పరిస్థితి ఉండాలి, దీనిలో వ్యాపారస్థులు సహకరించని పరిస్థితివల్లకూడా నష్టం వస్తున్నది ప్రభుత్వ సహకారం మార్కెట్ కమిటీకి యివ్వడంలేదు, రక్షణ కల్పించడం లేదు. తమవారిని వేయడంకొరకు, పేరుకొరకు, లిస్టు తీసుకుని ఫలానావారు ప్రెసిడెంటు, ఫలానావారు సెక్రటరీ అని వేయడం తప్ప వీటిని సక్రమంగా ఫంక్షన్ చేయించడానికి ప్రభుత్వం పూనుకోవడం లేదు. వీటిని రైతుకు ఉపయోగపడే విధంగా, ఫంక్షన్ చేయించడానికి పూనుకోవలసినదిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, యీ గిడ్డంగులు యింత తక్కువ వున్నప్పటికి, గత సంవత్సరం యాభై వేల రూపాయలు లాభం వచ్చింది అన్నారు. చాలా పెద్ద విషయం ఇంత తక్కువ వున్నా, 50 వేలు రావడం గమనించి, దీనిలో నష్టం లేని విషయం గమనించి యీ గిడ్డంగుల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా నేను తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

పల్లెటూళ్ళలో పాలలో నీరు వేయండి కానీ నీళ్ళలోమాత్రం పాలు పోసి ఆమ్మకండి అంటూ వుంటారు. మన చొక్కారావుగారు సప్లయి చేయించే పాలు పాపాలపాలుగా ఉంటున్నాయి. మనకు యిప్పుడు ఎక్కువగా పౌడరుతో తయారుచేసిన పాలే వస్తున్నాయి. అర లీటరు పాటిలు 0.85 పైసలకు యిస్తున్నారు. రైతుల దగ్గిర కొనుగోలు చేస్తున్న ధరకూ, ప్రభుత్వంవారు తిరిగి మనకు యిస్తున్న ధరకూ చాలా తేడా ఉంటున్నది. సీసా ఒక్కింటికి 25 పైసలు పెంచించనిదే వారు అమ్మడం లేదు. రైతులనుంచి పాలు తెచ్చిన తరువాత అందులోనుంచి పచ్చి వెన్న తీస్తారు. ఆ వెన్నతో తయారు చేసిన నేయి సూపరు బజారులో కీ॥ 23–24 రూపాయలకు అమ్ముతున్నారు. ఆ వెన్న పోను కొన్న ధరకంటె ధరను పెంచించి అరలీటరుపాలను 85 పైసలకు అమ్మడం జరుగుతున్నది. చొక్కారావుగారు పాలను ఎంతకు కొంటున్నారు. ఎంతకు అమ్ముతున్నారు, ఆ పాలలోనుంచి తీసిన వెన్నద్వారా ఎంత వస్తున్నది అనేది వారి ఆఫీసర్సును కూర్చోబెట్టి ఒకసారి విచారించి తరువాత మాకు చెబితే బాగుంటుంది.

పశు సంవర్ధకశాఖ డిమాండుమీద 46 ఐటమ్స్‌మీద 8 కోట్ల 62 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇన్ని స్కీములు ఎందుకు? చేతకాని స్కీములన్నీ చేస్తామని తీసుకోవద్దని మనని చేస్తున్నాను చేయకలిగి, మంచి ఫలితాలు తీసుకురాగలిగిన స్కీములు కొన్ని చేస్తే బాగుంటుంది. కొన్ని స్కీములు చక్కగా అమలుచేసి, యివి చేశాము. దీనివల్ల లాభం ఉంది అని మాకూ, ప్రజలకూ వారు చెబితే బాగుంటుంది. దానిని ప్రజలుకూడా అనుసరించేట్లు చేయమని చెబుతున్నాను. ఏ రాష్ట్రంలోనో మంచిగా చేసిన స్కీమును తీసుకొని మనం యిక్కడ కాపీ కొట్టితే—మెట్రిక్యులేషను విద్యార్థి కాపీకొట్టి పాసైన తరువాత పైకి పోలేని విధంగానే ఉంటుంది. ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం కావడమేగాక, స్కీములు ఫెయిల్యూర్ అయి, అప్రతిష్టపాలు కావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నిజంగా లాభంవచ్చే స్కీములుంటే తీసుకొని ప్రచారం చేయాలి. చిల్లింగు సెంటర్సు, కూలింగు సెంటర్సు పెడుతున్నారు.

భాగానే ఉంది. మారుమూల తాలూకాలనుంచి—150 మైళ్ల దూరంనుంచి కూడా తీసుకొనే అవకాశాలున్నాయి. తాలూకా కేంద్రాలలో కూలింగు సెంటర్సు ఏర్పాటుచేసి నూటికి నూరుమంది రైతులకు యిది సైడ్ బిజినెస్‌గా—డెయిరీఫారం పెట్టుకోడానికి ఉపయోగపడేట్లుగా చేయాలని కోరుతున్నాను. దీనికి కొంచెం ఎక్కువ డబ్బు కేటాయించాలని చెబుతున్నాను.

వ్యవసాయం విషయంలో పచ్చ విప్లవం తేవాలని ప్రభుత్వం ఎప్పటినుంచో అనుకొంటున్నది కాని దురదృష్టవశాత్తు సదభిప్రాయంలేని కారణం చేత నల్ల విప్లవం వున్నది. అది బహుశ: కొంతకాలానికి ఎర్ర విప్లవం కావచ్చు.అటువంటి దురదృష్టకరమైన పరిస్థితి రాకుండా చూడవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అడవుల వ్యవహారం చూస్తే ఆరణ్య రోదనగానే కనబడుతున్నది. వీరికి దాదాపు 10 కోట్ల రూపాయల ఆదా వస్తే 5 కోట్ల చిల్లర ఖర్చు ఉన్నది.నాలుగు కోట్ల రూపాయల ఆమ్లూ చూపిస్తున్నారు ఇంత విశాలమైన అడవులు గల మన రాష్ట్రంలో చాలా తక్కువ ఆమ్లూ చూపిస్తున్నారు. ఇందులో రెండు కోట్ల చిల్లర తెలంగాణా నుంచే వస్తుంది.దీనిని కూడా కలిపే ఆటవీ శాఖవారు మొత్తం నాలుగు కోట్ల రూపాయల ఆమ్లూ చూపిస్తున్నారు బ్యాక్‌వర్డు ఏరియాలలో వున్న జిల్లాలను కలిపి ఒక కార్పొరేషను క్రిందకు తీసుకువచ్చి వాటిలోని అడవులను దానికి అప్పజెప్పి అభివృద్ధి చేసే పథకం తయారుచేయడం మంచిది.

కో ఆపరేషను విషయంలో సుబ్బారావుగారు పట్టుదలతో చేయాలనుకొంటున్నారు కాని కో ఆపరేషను డిపార్టుమెంటు ప్రజలకు మాత్రం భాగానాన్ కో ఆపరేషను చేస్తున్నది. లాండు మార్ట్‌గేజి బ్యాంకులిచ్చిన రుణాలు వసూలు చేయడానికి వారు నిర్దాక్షిణ్యంగా, మానవత్వం లేకుండా కూడా పొలాలు పంటల మీద వున్నప్పుడు రైతుల యింజనులు, నాజిల్సు వగైరాలు లాక్కుపోతున్నారు. పెద్ద పెద్ద మార్కెటింగు సొసైటీలు-డి.సి.ఎం.ఎస్‌లు యీ నాడు ప్రభుత్వానికి 6 కోట్ల రూపాయలకు పైగా బాకీపెట్టినట్లు వింటున్నాము.కోటాను కోట్ల రూపాయలు దిగమింగి కూర్చున్న పెద్ద మనుషుల విషయంలో ఏమీ చేయరు. పొలిటికల్ కన్సిడరేషన్సును దృష్టిలో పెట్టుకొని వారిని కనీసం పెచ్చరించరు. కాని సామాన్య రైతు 300-400 రూపాయలకు 15 రోజులు ముద్దతు కోరినప్పుడు యివ్వకుండా వసూలు చేస్తున్న పరిస్థితి ఉన్నది. సెంట్రలు బ్యాంకుల ప్రెసిడెంట్సు వారికి అనుకూలమైన సొసైటీలకూ,అనుకూలమైన వారికి రుణాలు యిస్తున్నారు తప్ప మిగతా వాటికి యివ్వడం లేదు.ఎక్కడ చూచినా పక్షపాతం, మోసాలతో కూడిన యీ కో ఆపరేషను డిపార్టుమెంటును సుబ్బారావుగారు ఎంతవరకు సంస్కరిస్తారనే విషయంలో నాకు అనుమానంగా ఉన్నది. ఆయన నిజాయితీ పరులేనని నాకు తెలుసు, ఇందులోవున్న కుళ్లును కడగాలంటే స్ట్రిక్ట్ ఆఫీసియల్సును వేసి-దానిని క్రొత్తగా సృష్టించడానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

గంగా పుత్రులు యీ ఉదయం యిక్కడకు వచ్చి మొత్తుకొంటున్నారు. చేపల పరిశ్రమ గురించి గ్రామ పంచాయతీలకు చెరువులు యివ్వడం వల్ల వారికి దక్కకుండా పోయాయని మొత్తుకుంటున్నారు వారు. బ్రహ్మాండంగా ప్రచారం

చేసిన కో అపరేటివు సొసైటీలున్నాయి. వాటికి ఆ గ్రామ పంచాయతీల ద్వారా యిప్పించడానికి సర్క్యులర్ జారీచేసి వారి వృత్తిని కాపాడవలసినదిగా కోరుతున్నాను. ఈ మంత్రులకు భగవంతుడు సద్బుద్ధి యిచ్చి ప్రజలకు మేలు చేయాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు :—అధ్యక్షా, ఈ నాడు చర్చలో వున్న డిమాండ్సును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. సహకార సంస్థ ఆంధ్ర ప్రదేశ్‌లో ఘోర్తిగా అనధికారులచేత నడపబడుతున్న సంస్థ. దీని క్రింద అనేక కార్యకలాపాలు నడపగలిగిన సంస్థలు విస్తృతంగా వ్యాపించి వున్నాయి సుమారు 80 వేల వరకూ సహకార సంస్థలు మన రాష్ట్రంలో వున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి. రిక్షా పుల్లర్స్ నుంచి కన్స్యూమర్స్ స్టోర్సు-సమాజంలో ప్రజలవివిధావసరాలను తీర్చడానికి అవకాశాలున్న అన్ని రంగాలలోనూ యీ సంస్థలున్నాయి. 12.40 p. m.
వాటి మేనేజిమెంటుకు కాని పెట్టుబడికికాని ఎడ్మినిస్ట్రేషన్‌కు కాని 10 కోట్ల చిల్లర ఎలాట్ చేసామని ఇందులో చెప్పారు యావత్తు సమాజం అవసరాలు 10 కోట్ల రూపాయలలో ఇముడ్చుకోవాలని చెప్పడం చాలా హాస్యాస్పదమైన విషయమని మనవిచేస్తున్నాను. అన్ని సహకార సంస్థలు నిర్వహించడానికి సదవకాశం లభిస్తే నిర్దుష్టంగా తీర్చిదిద్దితే అందుకు అవసరమైన నిధులు కేటాయిస్తే ఈ నాడు సమాజాన్ని పీడిస్తున్న అనేక అవకతవకలు ఈ శాఖద్వారా తీర్చవచ్చునని మనవిచేయదలచుకున్నాను. అనేక రకాలైన వీకర్ సెక్షన్స్ ఆర్గనైజేషన్స్ ఉన్నాయి వాటికి ఇచ్చే ఆర్థిక సహాయం బహు పరిమితంగా ఉంది. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. కాని అందుకు సహకారం అందించలేక పోతున్నాం. ప్రభుత్వ యంత్రాంగంతోపాటు అనధికారుల ప్రమేయం పర్యవేక్షణకు అండగా ఉండాలంటే వాటిని తీర్చిదిద్దడం చాలా అవసరం. వాటికి పెట్టుబడి అవసరం. పరిమితి ఎక్కువ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి బృహత్తర సంస్థలలో ఒక్కొక్కచోట లోటుపాట్లు ఉండవచ్చును. మానవ బలహీనత వల్ల వచ్చే స్థితి అది. ఎక్కడో ఒకచోట ఒక బలహీనత, ఒక దుర్గుణం బైటపడిందనేకారణంతో రాష్ట్రంలోని అన్ని సంఘాల పరిస్థితులు అట్లాగే ఉన్నాయని అపోహపడడంకాని నిందమోపడంకాని అనధికారులకు ఇవ్వవలసిన ప్రాముఖ్యత కాదని మనవిచేస్తున్నాను. వీటి ఎన్నికలు ఒక సంవత్సరంపాటు వాయిదా వేసామని ముఖ్యమంత్రిగారు సభలో చెప్పడం జరిగింది. ఎక్కడైనా నేరం ఉన్న సంఘాల ఎన్నికలు కొంచెం ఆపితేఅభ్యంతరం ఉండకపోవచ్చును. కాని అందరిని నేరస్థులుగా గుర్తించి ఒక సంవత్సరంపాటు డ్యూ కోర్స్‌లో జరుగవలసిన ఎన్నికలు వాయిదా వేయడం న్యాయంకాదు. దీనివల్ల సహకార వ్యవస్థలో ఉండే నమ్మకం తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయమై తిరిగి పరిశీలన జరిపి మరొకసారి మంచి సంస్థలుగా ఉండే వాటికి అన్నింటికి ఎన్నికలు పెట్టించాలని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం వాయిదా పడితే వచ్చే సంవత్సరం అనేక రకాలైన ఎన్నికలు రానున్నాయి. పంచాయతీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు, వాటికి తోటు సహకార సంస్థల ఎన్నికలు-ఈ ఎన్నికలవత్తిడి గ్రామీణ ప్రాంత ప్రజలమీద ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల

రాగద్వేషాలు గ్రామాలలో ఎక్కువ అవుతాయి. అందువల్ల తప్పు ఉన్న సంఘాలలో ఎన్నికలు వాయిదా వేసి మిగతా వాటిలో ఎన్నికలు పెట్టించాలని మనవి చేస్తున్నాను. స్పెషల్ ఆఫీసర్లు అందరూ బుద్ధిమంతులని అనుకోవడం పొరపాటు. నాన్ ఆఫీషియల్స్‌లోనే అందరూ బాగా ఉండడం లేదని అనుకునేటప్పుడు ఆఫీషియల్స్ చేతులలో పెడితే వాటిని డామినేట్ చేయడమే కాక ప్రజా అవసరములను గుర్తించకపోవడం కూడా జరుగుతుంది. దుర్వినియోగం చేసే వారికి ఒక్క సంవత్సరం చాలా పెద్ద సమయమని మనవి చేస్తున్నాను. నాన్ ఆఫీషియల్స్ స్థానంలో ఆఫీషియల్స్ మాత్రమే కర్మకర్తలు అనుకోడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ప్రభుత్వానికి పార్లల్‌గా ఉన్న ఆర్గనైజేషన్ అనధికారికంగా ఉండేది ఏదైనా ఉంటే అది కో-ఆపరేటివ్ సెక్టరు అని మనవి చేస్తున్నాను వీటి ద్వారా ఎక్కువ సేవ చేయడానికి అవకాశం ఉంది. ప్రభుత్వ వాటా వీటిలో చాలా పరిమితం. ప్రజల నుంచి వసూలు చేసిన షేర్ కాపిటల్, పెట్టుబడి, యితరత్రా సంపాదించుకున్నది చాలా ఎక్కువగా ఉండగా 10 కోట్లు మాత్రమే ప్రభుత్వం ఖర్చు చేస్తున్నామని అంటే మూడున్నర కోట్ల ప్రజలమధ్య పంచితే చాలా పరిమితమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ సందర్భంలో ఒక నాన్ ఆఫీషియల్ ఉద్యమాన్ని —అల్ ఫర్ వన్, వన్ ఫర్ ఆల్ —అనే సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ప్రపంచంలో అనేక దేశాలలో దినదినాభివృద్ధి పొందుతున్న విధంగా కో-ఆపరేటివ్ ఉద్యమాన్ని అందరి మధ్య సమాన పంపిణీ విధానం అనుసరించడానికి అనువుగా అభివృద్ధి చేసే బదులు దిగజారిపోతున్నదని మనవి చేస్తున్నాను. బలహీన వర్గాలకు చాలా ప్రొవిజన్ కల్పించారు. ఒకొక్కక్క సెక్టరును విడదీసి చూస్తే కొద్ది లక్షలు మాత్రమే కేటాయించారు. ఆర్గనైజేషనల్‌గా అవి అభివృద్ధి చెందడానికి తగిన ఆదాయం అందులో కనబరచలేదని మనవి చేస్తున్నాను. సహకార మంత్రిగారు చొరవ తీసుకుంటున్నందుకు ధన్యవాదాలు. కాని ప్రభుత్వ పాలసీని పూర్తిగా అమలు చేయడానికి తగినన్ని నిధులు సమీకరించాలని మనవి చేస్తున్నాను. ఒక్క సహకార మంత్రిగారివల్లనే కాదు. ప్రభుత్వం మొత్తంగా బలహీన వర్గాలను అదుకోవాలంటే కేబినెట్ మొత్తం ఈ సెక్టరును బలపరచడం, పరిశీలన చేయడం, అవసరమైన హంగు, పెట్టుబడి సమకూర్చడంవంటి బృహత్తర కార్యక్రమం తీసుకుంటే మనం ఆశిస్తున్న ఫలితం యిచ్చిన వారం అవుతాము. కొద్ది మొత్తం ఎదో ఎలాట్ చేయడంవల్ల ఈ మూవ్‌మేంట్‌కు న్యాయం చేసిన వారం కాదని మనవి చేస్తున్నాను. వీటిలో అనేక రకాలైన సంఘాలున్నాయి. వాషర్మెన్ సొసైటీలలో మనిషికి రూ. 250 లు ఉచితంగా ఇస్తున్నారు. ఆ డబ్బు ఒక ఇస్త్రి పెట్టె కొనుక్కోడానికి, ఒక బల్ల కొనుక్కోడానికి సరిపోతుంది. పట్టణాలలో డ్రై క్లీనింగ్ సంస్థలు ఎక్కువగా పని చేస్తున్నాయి. పెట్టుబడి ఉన్న వారు వాటిని పెడుతున్నారు తప్ప పని చేస్తున్న వాషర్మెన్‌కు కావలసిన మెషినరీ లభ్యం కావడం లేదు. పెద్ద పట్టణాలలో డ్రై క్లీనింగ్ మెషినరీ వాషర్మెన్ సొసైటీలకు ఎంత ఖర్చు అయినా ఇవ్వాలని మనవి చేస్తున్నాను. టాక్సీ డ్రైవర్ కో-ఆపరేటివ్ సొసైటీలున్నాయి. వీటిలో ఆటో రిక్షాలు, టాక్సీలు, బస్సులు ; లారీలు ఉంటాయి. వీటికి ఎలాట్‌మెంట్ చాలా తక్కువగా

ఉంది, సెల్ఫ్ ఎంప్లాయిమెంటు అంటున్నాం. ఎక్స్‌ప్లాయిటేషన్ తగ్గించాలి అంటున్నాం. ఈ రంగంలో ఎక్స్‌ప్లాయిటేషన్ తగ్గించాలంటే స్వయంగా వృత్తిదారులకు యిచ్చే సహాయం చాలా ఎక్కువగా చేయాలి. ఇప్పుడు చాలా స్వల్పంగా ఉంది. ఎలాట్‌మెంటు యిచ్చిన తరువాత కూడా వెహికిల్స్ ఉండడం లేదు. ఒక్కొక్క సొసైటీ మూడు సంవత్సరాలై రిజిస్టర్ అయినప్పటికి వెహికిల్స్ ఎలాట్‌మెంట్ విషయంలో చాలా చిక్కు పడవలసి వస్తున్నది. సహకార మంత్రిగారు హోం డిపార్టుమెంటుతో సంబంధం పెట్టుకుని ఏ ఏ సొసైటీలకు తాము ఆర్థిక సహాయం యిచ్చారో వాటికి తగినన్ని వెహికల్స్ ఎలాట్‌మెంట్ ఇప్పించాలని కోరుతున్నాను. వాటికి బ్యాంకులు 85 శాతం లోన్ ఇవ్వవలసి ఉంది సెక్యూరిటీ లేదనో ఏదో కారణం చెప్పి బ్యాంకులు ఎవాయిడ్ చేస్తున్నాయి. మనం ఇచ్చిన ఆర్థిక సహాయానికి బరాబరిగా లోన్ ఇవ్వడం లేదు. బ్యాంకులతో ఒక పద్ధతి ఏర్పాటు చేసుకుని ఏ ఏ సొసైటీ రిజిస్టర్ చేసి ఆర్థిక సహాయం ఇచ్చారో వాటికి కావలసిన లోన్ ఇప్పించే ఏర్పాటు చూడాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం 10 శాతం మాత్రమే. స్వంత పెట్టుబడి 5 శాతం, ప్రభుత్వం 15 శాతం ఇస్తే బ్యాంకు మిగిలిన 85 శాతం ఇవ్వవలసి ఉంది. 85 శాతం లోన్ ఇవ్వడానికి బ్యాంకులు అనుమానిస్తున్నాయి. ఇందులో ప్రభుత్వానిది 10 శాతం మాత్రమే, మెంబరుది 5 శాతం, 85 శాతం ఇచ్చినట్లయితే బ్యాంకు మునిగిపోతుందేమో అనే భయం బ్యాంకు వాళ్ళకు కలుగుతోంది. ప్రభుత్వం యిచ్చే సహాయం 20 శాతమైనా చేయాలని మనవి చేస్తున్నాను. 20 శాతం ప్రభుత్వం, 5 శాతం మెంబరు పెడితే మిగతా 75 శాతం బ్యాంకు లివ్వడానికి బాగా ముందుకు వస్తాయి ఆ రకంగా బాగా పనిచేయడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ నాడు అందరం అధిక ధరలు కారణంగా బాధపడుతున్నాం. వీటిని అరికట్టడానికి సాంపిల్‌గా సూపర్ బజార్లను ఏర్పాటు చేస్తున్నాం. ఇవి గ్రామీణ ప్రాంతాలలోకాక పెచ్చుగా పట్టణాలలోనే ఉన్నాయి. సూపర్ బజార్లకు ఎటాచ్ చేస్తూ 10 వేల జనాభాకలిగిన మేజర్ పంచాయతీలలో వికర్ సెక్షన్స్‌తో కన్‌స్యూమర్ స్టోర్సును ఆర్గనైజ్ చేయించి దానికి కావలసిన షేర్ కాపిటల్ ప్రొవైడ్ చేసి పెట్టుబడి పెంచి లేదా సెంట్రల్ స్టోర్సు ద్వారా పెట్టుబడి సమకూర్చి సూపర్ బజార్లకు ఎటాచ్ చేసి ఒక రకమైన పాటరన్ డెవలప్ చేస్తే ధరలు తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా చేస్తే పెచ్చుగా పెరిగిపోతున్న ధరలను చక్కగా కంట్రోలు చేయగలం. అంతేకాని కొద్ది పట్టణాలలో సూపర్ బజార్లు తెరచినంత మాత్రంచేత ధరలు కంట్రోలు అవుతాయని అనుకోడం చాలా పొరపాటని మనవిచేస్తూ ఈ డిమాండును బలపరుస్తూ దీనికి మరింత ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతూసెలవు తీసుకుంటున్నాను. జై హింద్.

12-50 p.m. శ్రీ ఎం. ఆర్. అప్పారావు (నూజివీడు) :—అధ్యక్షా, మన దేశంలో ఉన్న పరిస్థితులలో వ్యవసాయం అభివృద్ధి చెందడం చాలా అవసరం. దీనికి మన ప్రభుత్వం చాలా కృషిచేసి హైబ్రిడ్ వెరైటీస్‌ను అభివృద్ధి చేసి కెమికల్ మెన్యూర్సును

ఎక్కువగా వాడడంవలన, ఏడెనిమిది సంవత్సరాలనుంచి అగ్రికల్చరల్ ప్రొడక్షన్ ను ఎక్కువచేయడానికి ఉపయోగించిన కెమికల్ మెన్యూర్స్ లభ్యం కావడం సడెన్ గా తగ్గిపోయింది. మనకు కావలసినవి 3 లక్షల టన్నులైతే లక్ష టన్నులుమాత్రమే సప్లయిఅయినదిఅంటేమూడవవంతుమాత్రమేఅయినదన్నమాట. ఇంకా ఎక్కువ సంపాదించడానికి చొక్కారావుగారు ఢిల్లీ వెళ్లి కృషిచేసినందుకు సంతోషిస్తున్నాను. కాని ప్రపంచంలోనే ఎంతో పాట్టేజీ ఉన్నందున లాంగ్ టరమ్ ప్లాను క్రింద అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. వాటికి సబ్ స్టిట్యూట్స్ గురించి ప్రయత్నం చేసి మనకున్న మెన్యూర్స్ను గ్రిన్ మెన్యూర్సును కంపోస్టు మెన్యూర్సును తయారుచేసుకోవలసిన అవసరం ఉందని బడ్జెటులో చెప్పారు. టార్గెట్సు ఫిక్సు చేశారు. రూరల్ కంపోస్టు మునిసిపల్ కంపోస్టు గ్రీన్ మెన్యూరు అని వేసినప్పటికీ అవి సరిగా దొరకడం లేదు. దీని మీద స్పెషల్ అఫెన్సన్ తీసుకుని ప్రతి తాలూకాకు ప్రతి పమితికి ప్రతి విలేజికి రిసోర్సెస్ చూసి అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్సు ద్వారా ఇండిజినస్ మెన్యూర్స్ అభివృద్ధి చేసే కార్యక్రమం సరిగా జరగడం లేదు. అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది మినిస్టరు చొక్కారావుగారుగారు ఉత్సాహంతో ఉన్నారు. వారు మెన్యూర్సులో మంచి కృషిచేసి టార్గెట్సు తప్పకుండా ప్రతి విలేజిలోను ఎచీవ్ చేసేటట్లు చూడవలసిన అవసరం ఉందని మీ దృష్టికి తెస్తున్నాను. ఉన్నటువంటి ఫెర్టిలైజర్సును కూడా సక్రమంగా డిస్ట్రిబ్యూటు చేయడంలో కమిటీస్ వేశారు. కార్డ్సు ద్వారా సక్రమంగా అయితే కావచ్చు. సుగర్ కేన్ ఫ్యాక్టరీలకు సప్లయి చేసే సుగర్ కేన్ కి యిచ్చే ఎరువులు సరఫరా అయినట్లు ఖండసారి ఫ్యాక్టరీకి సప్లయిచేసే సుగర్ కేన్ కు ఎరువులు సరఫరా కావడం లేదు. రెండింటికి సమానంగా ఎరువులు పంచేటట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. కృష్ణా గుంటూరు జిల్లాలలో కాటన్ అభివృద్ధి చాలా ఎక్కువైనది. కనుక ఎక్కువ వెరైటీస్ ఆఫ్ కాటన్ అభివృద్ధిచేస్తే చాలా పెచ్చుగా పంట పండే అవకాశం ఉంది వరలక్ష్మి సైవ్ ఆఫ్ కాటన్ పండించాలని కోరేవారు 600—700 ఖర్చు పెట్టి తెచ్చుకుంటున్నారు. అగ్రికల్చరు యూనివర్సిటీవారు వరలక్ష్మి, పెచ్. 4 వెరైటీస్ ఎక్కువగా సీడ్స్ తయారుచేస్తే దానికి రైతులందరు చాలా ఉత్సాహంగా ఉన్నారు. బెంగుళూరువెళ్లి 600—700 రూపాయలకు తెచ్చుకునే పద్ధతినుంచి తప్పించి ఇక్కడే రైతులకు తక్కువధరకు సప్లయి చేయాలని కోరుతున్నాను, సాయిల్ టెస్టింగ్ లేబోరేటరీస్ పెట్టారు. ఎవరికీ అందుబాటులోలేవు. ఎగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్కు టార్గెట్స్ పెట్టి ఖచ్చితంగా యిన్ని సాయిల్స్ టెస్టు చేయాలని అమలు పరచాలి, ఫిషరీస్ డెవలప్మెంట్ చాలా ఆవసరం. జపాన్ దేశంలోగాని ఇంగ్లండు అమెరికా దేశాలలోగాని ఫిషరీస్ ద్వారా వారికి కావలసిన ఆహారంలో 30 శాతం ఫిషరీస్ ద్వారా సంపాదిస్తున్నారు. సి—ఫిషరీస్ కోసం మచిలీపట్నం హార్బరును డెవలప్ చేయవలసివుంది అట్లాగే ఫ్రెష్ వాటర్ ఫిషరీస్ కోసం కొల్లేరును డెవలప్ చేయాలి. పులికాట్ లేకుఉంది కాని అది ఉప్పునీరు కాబట్టి పనికిరాదు. కొల్లేరులో ఫిషరీస్ను డెవలప్ చేయవలసినదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ) పి. సన్యాసిరావు :—అధ్యక్షా, ప్రధానంగా కోఆపరేషన్ విషయంలో చాలా సొసైటీలు సొసైటీలుగా ముందు ప్రారంభించబడ్డాయి. దానికి అధిపతులుగా ఎన్నుకున్న పెద్దమనుష్యులు తరువాత కాలంలో దానిని రెండు రకాలుగా ఉపయోగించుకొంటున్నారు. ఒకటి రాజకీయ పలుకుబడిని పెంచుకోడానికి, రెండవది కొంతమంది పేర్లు పెట్టి డబ్బుతీసుకుని వడ్డీవ్యాపారం చేసే పర్సనల్ బ్యాంక్సుగా తయారౌతున్నవి. దీనిమీద వచ్చిన ప్రశ్నలకు మంత్రిగారు మొన్న సమాధానాలు యివ్వడంకూడా జరిగింది. ప్రధానంగా ఎవరైతే పాడుపనులు చేయడానికి పూనుకున్నారో వారిమీద తగుచర్య తీసుకోవాలనేది వారి ఉద్దేశ్యం అయినా ఈరోజున్న యంత్రాంగం బూజుపట్టిన యంత్రాంగం బిగ్ బిగ్ ఆఫీసర్స్ సహాయపడడంవల్ల మంత్రిగారు పాసుచేసిన ఆర్డర్స్ కాగితాలమీద ఉండిపోయిన విషయం వారికికూడా తెలుసు. అందుచేత ఎక్కడెక్కడైతే ఫ్రాడు చేశారో వారిమీద కఠినమైన చర్యతీసుకోవాలి. అందుకోసం చట్టాన్ని సవరించవలసివచ్చినా సవరించి గట్టిచర్యతీసుకోవాలి. ఉదాహరణకు మా పివ్యార్డు ఉన్నది అక్కడ కోఆపరేటివు సొసైటి పెట్టారు లక్షల రూపాయలడబ్బు మహాపెద్దలు కాజేయడం జరిగింది స్పెషల్ ఆఫీసర్‌ను వేశారు. అందులో ఫండ్స్ ఐపోగానే సొసైటీ ఎక్కడవుందో మంత్రిగారికి తెలియదు. తిరుపతిలోఉన్న వెంకటేశ్వర్లుకు తెలుస్తుందో తెలియదో. ఇటువంటివి చాలాచోట్ల ఉన్నాయి, ఎక్కడెక్కడైతే ఫ్రాడ్ జరిగిందో అక్కడ తగుచర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను అడవులు, ఇంతకుముందు బ్రిటిషువారి కాలంలో అడవులు, వాటిలో జంతువులు ఉండేవి. ఈరోజు అడవులున్నాయి, చెట్లులేవు. చెట్లు ఎక్కడికి పోయాయి కూపులు పాడిన మహానుభావులు ఎక్కడా చెట్లులేకుండా చేశారు చెట్లులేని ఫారెస్టును పాటపాడి ఫారెస్టు డిపార్టుమెంటువారు కంట్రాక్టర్ కు మ్మక్కయి ప్రక్కనున్నచెట్లను కొట్టేసి వచ్చేసంవత్సరం మళ్లా ఏమీ చెట్లులేని ప్రదేశాన్ని అడవిగా పాటపాడి ఈరకమైన దొంగవ్యాపారం ఫారెస్టు డిపార్టుమెంటులో జరుగుతోంది. ఫారెస్టు ఏమైపోయిందంటే చదువుకున్నాంకదా సమాధానం చెప్పవచ్చు ననుకుంటారు మధురవాడ ప్రాంతంలో ఫారెస్టు గార్డువస్తే రైతులు భయపడతారు. పండిన ప్రతిపంటలోనూ ప్రతిరైతు కుంచెడు ధాన్యం అతనికి యివ్వాలి.

1-00 p m.

మంత్రిగారు మా జిల్లావారు కాబట్టి వారికి బాగా తెలుసు. కొండలను ఫారెస్టుగా పెట్టి రిజర్వ్ ఫారెస్టు అని ప్రకటించారు. రిజర్వ్ ఫారెస్టుగా ప్రకటించడము అవసరమే. కాని అది ప్రజలకు ఎంత అవసరమనేది ప్రభుత్వము ఆలోచన చేయకుండా చేశారు. ఈ మంత్రిగారు చేయలేదు అనుకోండి పాత రోజులలో జరిగిన ప్రకటనలు. ప్రక్కనే గ్రామము వుంది. ఆ గ్రామమునుంచి కొండకు వెడితే ఫారెస్టు డిపార్టుమెంటువారు పట్టుకొంటారు. జుల్మానా విధిస్తారు. దానిని యిచ్చుకొనడముతో ఆగదు మేకలున్నవారు మంచి పోతును గార్డుకి అందచేయాలి. అది పైన వున్న పెద్దవారికి పోతూనే వుంటుంది. ఫారెస్టు డిపార్టుమెంటు రెండు విషయాలను చూడాలి. ఈరోజున మనకు వర్షపాతము తగ్గిపోతున్నది. మంత్రిగారు అక్కడక్కడ మొక్కలను నాటిస్తున్నారు; అవి పెరుగుతున్నవో లేదో పరిశీలించాలి లేకపోతే డబ్బు వృధా అవుతుంది.

పేరుకు మొక్కలు వేసినా వర్షాలు లేక ఎండిపోతున్నవి. ఎక్కువగా ఫారెస్టును డెవలప్ చేయడం అవసరమే కాని దొంగతనముగా అమ్మేవాకిమీద తగు చర్య తీసుకొనడానికి మన ప్రభుత్వము పూనుకోకపోతే మరొక 15 సంలలో ఫారెస్టు అనేది ఎక్కడా వుండదని మనవిచేస్తున్నాను. దీనిని ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించాలి. విశాఖపట్టణము, నల్గొండజిల్లాల్లోను పెద్ద పెద్ద కొండలు వుండి తుప్పలు కూడ లేనిచోట్లను రిజర్వ్ ఫారెస్టుగా ప్రకటించడంవల్ల రైతులకు అనేక యిబ్బందులు కలుగుతున్నవి పశుసంపదకు చాల నష్టము కలుగుతున్నది పాడి పంటలు ఎట్లా వస్తాయనేది ఫారెస్టు శాఖామంత్రిగారు ఆలోచించాలి. పాడి పంటలకు పశువులు వుండాలి. అంతా రిజర్వ్ ఫారెస్టు క్రింద చేస్తే పశుసంపదకు నష్టము వస్తుంది అందువల్ల కొండలను, తుప్పలను రిజర్వ్ ఫారెస్టుగా ప్రకటించక వాటిని మినహాయించేటట్లు చూడాలని కోరుతున్నాను. మత్స్యపారిశ్రామికులు యాంత్రిక పడవల ద్వారా చేపలను పట్టడము జరుగుతున్నది. ప్రధానముగా విశాఖపట్టణములో ప్రవేశపెట్టడమువల్ల కొంతవరకు ప్రజలకు ఎక్కువగా చేపలు దొరకడానికి, విదేశీమారకము దొరకడానికి మంచి అవకాశము కలిగిన దనేది అందరికి తెలిసినదే. యాంత్రిక పడవలలో చేపలు పట్టేవారికి గ్రామాలలో నాటుపడవలతో చేపలు పట్టేవారికి ఘర్షణ జరుగుతున్న విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. యాంత్రిక పడవలు ఎక్కడ చేపలు పట్టాలి, నాటుపడవలు ఎక్కడ పట్టాలి అనేది దానిపైన ప్రభుత్వం సరియైన నిర్ణయము చేయకపోతే యాంత్రిక పడవలు ఒడ్డున పట్టడంవల్ల ఈ చేపలవృత్తికి నష్టం కలుగు తున్నది అని అనేకసార్లు కలెక్టరు దృష్టికి తీసుకువచ్చాము అనేక వలలు చినిగి పోవుటవల్ల వందల రూపాయలు నష్టపడుతున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. ఈ సమస్యను పరిష్కరించడానికి తగు చర్య తీసుకొనుట చాల అవసరం. నాటు పడవలు ఏమేరకు పట్టాలి? ఆర్. డి. ఓ. దగ్గర జరిగిన పెద్ద మనుష్యుల ఒప్పందం ప్రకారం నాటు పడవల ద్వారా 20 బారల లోపల చేపలు పట్టుకోవాలి. దానికి అవతల యాంత్రిక పడవలు చేపలు పట్టాలని నిర్ణయించడం జరిగింది. దానిని అమలు జరిపే విధంగా చూడాలి యాంత్రిక పడవలవారిని, మత్స్యపారిశ్రామికులను ఒక నిర్ణయానికి తీసుకువచ్చేటట్లు చూడాలని కోరుతున్నాము. మత్స్య పారిశ్రామికులకు కావలసిన నూలు, నైలాను తక్కువ ధరకు యిచ్చే సదుపాయమును కలుగ చేయాలి. పడవలకు రేయి కర్ర కావాలి. దూలం 1500, 2000 రూ. లు అమ్ముతూవుంటారు, దానిని కంట్రోల్ రేటుకు యిచ్చే విధంగా చూడాలి. మత్స్యపారిశ్రామికులు వెనుకబడినజాతులు, హరిజనులకన్న హీనముగా వున్నారు, అగ్ని ప్రమాదాలకు, గాలి వానలకు గురిఅవుతున్నారు. అందువల్ల ఇళ్ల నిర్మాణ స్కీములో వీరికి కూడ సదుపాయమును కలిగించాలి అని మనవి చేస్తున్నాను. పంటలు పండిస్తున్న రైతు దేశానికి ఏ విధంగా సహాయపడుతున్నాడో సముద్రము లోకి పోయి చేపలు పట్టి అందించేవీరిని కూడ రైతులలో భాగముగా ట్రీట్ చేసి వారికి కావలసిన సదుపాయములను కలుగ చేయాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు):— అధ్యక్షా ! వ్యవసాయము మన దేశంలో నూటికి 80 మందికి ముఖ్యమైనవృత్తి. 60 శాతము వరకు వ్యవసాయము ప్రధాన వృత్తిగా గలవారే శాసన సభల్లోను, పార్లమెంటులోను ప్రతినిధులుగా వస్తున్నారు. అయినప్పటికి వారు పడుతున్న యిబ్బందులను ఎవరూ పట్టించు కొనడములేదు. Agriculture is getting less income when compared to professions. డ్రై ఏరియాస్‌లోని ప్రజలు పూర్తిగా టాంక్స్, వెల్స్ ఇరిగేషను మీద ఆధారపడివుండాలి. వర్షాలు ఎక్కువపడినపుడే వారి సమస్యలు కొంతవరకు తీరడానికిఅవకాశము కలుగుతుంది. మా నల్గొండ జిల్లాలో ఈ సం రం, అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో కొద్ది వర్షము తప్ప ఎక్కువ ప్రాంతములో ఇంతవరకు వర్షాలు లేక విత్తనాలు వేయలేదు. వర్షాలు లేకపోతే ఎట్లా బ్రతుకుతాము అనే ప్రజలకు కలుగుతుంది. జొన్నలు, సజ్జలు మొదలైన పంటలు వేసే సమస్య తీరిపోయింది. ఈ పైన పడ్డ వారు పోసే పరిస్థితి ఉత్పన్నమవుతుంది ప్రభుత్వము ఎటువంటి సహాయము చేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు, వ్యవసాయానికి కావలసిన ఇన్‌పుట్స్ ధరలు విపరీతముగా పెరిగినవి 2 బస్తాల కాంప్లెక్స్, ఒక బస్తా యూరియాకి దాదాపు 450 రూ.లు ఖర్చు అవుతున్నది. పెస్టిసైడ్, ట్రాన్స్ ప్లాంటేషన్, ఎలక్ట్రిసిటీ ఖర్చులు చూస్తే దాదాపు 750 నుంచి 850 రూ ల వరకు అవుతున్నవి గవర్నమెంటు క్వింటాల్ ధర 70 రూ లుగా నిర్ణయించినది ఏవరేజిన 15 క్వింటాల్స్ ధాన్యము పండుతుందనుకోండి కాని పెట్టుబడి ఖర్చు 1000, 1200 వరకు అవుతున్నది. ఎలక్ట్రిసిటి ఛార్జెస్ 1/3 వంతు పెంచారు. 12 నుంచి 16 పైసలకు పెంచారు ఎరువుల ధర చూస్తే 100, 120 శాతము పెరిగినది. పెస్టిసైడ్స్ ప్రయిసెస్ విషయము చెప్పవలసిన అవసరము లేదు. 200 శాతము వరకు పెరిగింది.

ఈ విషయాలన్ని చూస్తుంటే రైతు ఎందుకు వ్యవసాయం చేయాలా అని పిస్తున్నది. రైతు గిట్టుబాటు అయే విధానం ప్రభుత్వం చూడాలని మనవి చేస్తున్నాను వ్యవసాయం చేసేవారు 80 పర్సంటు మందివుంటే ఫిక్సెడ్ ఇన్‌కమ్ గల వారు, బిజినెస్ పీపుల్, అధికారులు కలసి 20 పర్సంటు మంది వున్నారు. 80 పర్సంటు వున్న వ్యవసాయదారుల సంగతి ఆలోచించకుండా వారు ప్రొడ్యూస్ చేసేవాటిని ఉపయోగించుకొనే 20 పర్సంట్ వారి గురించి ఆలోచిస్తున్నారు రైతుకు గిట్టుబాటు అయే ధర రాకుంటే ముందు ముందు వారికి వ్యవసాయంపై శ్రద్ధపోయే ప్రమాదం వుంది. అప్పుడు మన దేశం ఆహార ధాన్యాల విషయంలో పెద్ద ఇబ్బందిని ఎదుర్కొనవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. ప్రొక్యూరు మెంటు ప్రైయిస్ తక్కువగా వుంది. దానిని ఎక్కువ చేయటానికి ఆహార ధాన్యాల ధరలను పెంచాలని నేను చెప్పటం లేదు ప్రొక్యూర్‌మెంటు ప్రైయిస్ పెంచకుండా వున్నప్పుడు వారికి కావలసిన ఎరువులు, పెస్టిసైడ్స్, రైతులకు అవసరమైన ఇంపట్స్‌పై సబ్సిడీ ఇవ్వాలి. మన దేశంలో ఓధుషులు పండించే రాష్ట్రాలు వున్నాయి. 6 నెలల్లో రెండుసార్లు ధరలను పెంచాడు, కాని వ్యాడి ప్రొక్యూర్ చేసే రాష్ట్రాలలో ధర పెంచలేదు. ఈ నాడు వరి పండించే రాతు వరిమానుకొని

కమర్షియల్ క్రాప్స్ పండిస్తున్నారు ఇలాగే వుంటే ఆహార పదార్థాల పరిస్థితి తారుమారు అవుతుందని మనవి చేస్తున్నాను. రైతులకు సప్లయి చేసే సీడ్స్ కాస్టర్ సీడ్స్ కిలో 6 రూపాయలకు అమ్ముతున్నారు రైతులనుండి ప్రొక్యూర్ చేసే దానికి 4 రూపాయలు ఇస్తున్నారు. ఏ సీడ్ పడితే ఆ సీడ్ కొంటున్నారు కాని ప్యూర్‌గా వున్నదో లేదో చూడటం లేదు. కాస్టర్ ఎక్కువగా వున్నప్పుడు బావుల క్రింద కూడా సీడ్ తయారు కావటానికి అవకాశం వుంటుంది. స్టేటు ఫుడ్ కార్పొరేషన్ పెడతామన్నారు. స్టేటు సీడ్ కార్పొరేషన్ పెడతామన్నారు వాటి విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

రైతుకు క్రెడిట్ సొకర్యాలు కల్పించకపోతే ఎట్లా పండిస్తారు? నేషనలైజ్డ్ క్రెడిట్ స్కీమ్‌ఇజ్ అంటున్నది కోపరేటివ్ బ్యాంకులు 2 వేలు ఇస్తామని అంటున్నాయి. కోఆపరేటివ్ బ్యాంకులు ద్వారా రైతులకు అప్పులు సకాలమంగా అందించాలని మనవి చేస్తున్నాను మంచి క్రాప్ వచ్చే సమయంలో విద్యుచ్ఛక్తి ఫెయిల్ అవుతున్నది. అందువల్ల రైతులకు పెట్టుబడి కూడా గిట్టటంలేదు ఇవి నిర్బంధంగా లెవీ సమాలు చేస్తున్నారు 4 క్వింటాల్ను పండిస్తే 1, 2 క్వింటాల్ను లెవీ ఇవ్వ లేక 20, 30 రూపాయలు చెల్లిస్తున్నాడు. రైతుల విషయంలో జబర్దస్తీ జరుప కూడదని, కాంపల్సరీ ఇన్‌ఫ్యూరెన్సు పరిమేళ పెట్టాలని, విద్యుచ్ఛక్తి ఫెయిల్ అయినప్పుడు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

కుమారి ఎం. కమలమ్మ (నకిరికల్) —అధ్యక్షా. ముఖ్యమైన 6 డిమాండ్లు ప్రవేశ పెట్టటం జరిగింది వీటిని బలపరుస్తూ సహకార రంగం గురించి కొన్ని విషయాలు చెబుతాను పేద వారికి అనేక విధాల సొకర్యాలు కల్పించాలనే ఉద్దేశంలో ప్రభుత్వం అనేక సంఘాలను ప్రోత్సహిస్తున్నది. రకరకాల సంస్థలకు 2 లక్షలు ఇచ్చారు అది చాలదని, ఇంకా ఎక్కువ చేయాలని కోరుతున్నాను. కేవలం డబ్బు ఇచ్చినంత మాత్రాన చాలదు ఆ సహకార సంఘాలు సరిగా పని చేస్తున్నాయో లేవో ఎప్పటి కప్పుడు పరీక్ష చేస్తూ వుండాలి. ఇక్కడ ఆల్ సెయింట్స్ హైస్కూల్లు వద్ద ఆటోరిక్షాలు పడివున్నాయి అన్నీ పాడై ఉన్నాయి. ఏమిటిది అని అడిగితే వాటికి కావలసిన మెషిన్లు లేవని, బాగు చేసే మెకానిక్కు లేరని చెప్పారు. 11 లక్షల విలువ చేసే రిక్షాలు వున్నాయి. చెడి పోయిన రిక్షాలను వేలం వేస్తే 8 వేలకంటే ఎక్కువ రాదన్నారు. సహకార సంఘాలు సరిగా పని చేసేట్లు చూడాలి. న్యూ ఎం ఎల్ ఏ క్వార్టర్సులో ఒక కోపరేటివ్ క్యాంటీన్‌కు ప్రభుత్వం 15 వేలు ఇచ్చింది. అది కూడా మూత పడింది. ఎమ్. ఎల్. ఏలకు భోజనం కూడా దొరకటంలేదు. ప్రభుత్వం డబ్బు ఇచ్చినప్పుడు అధికారులు సక్రమంగా ఖర్చు అయ్యేట్లు, సక్రమంగా ఆ సంఘాలువని చేసేటట్లు చూడాలి.

ఇక పాడి పరిశ్రమ, అటవీశాఖ వుంది. గొర్రెలను పెంచాలని చెప్పారు, మొదట నిజాం ప్రభుత్వములో ఒక పద్ధతి వుండేది. బంజరు భూములలో బేరూన్ అడవులలో అవకాశం కలిగించేవారు. ఈ రోజులలో బంజరు భూములు లేవు గ్రామాలలో, బేరూన్ అడవులలో అవకాశము కల్పించడం లేదు. గుట్టలు కొండలు వున్నవి, వాటిలో మేకల్లు మేయడానికి పోతే పట్టి పుల్లర్లు వసూల్లు చేస్తున్నారు.

అట్లా చేయకుండా గుట్టలు కొండలు వీటిని 99 సంవత్సరాలు లీజ్‌కు అయినా యిచ్చి శేక పట్టా అయినా చేసి వారికి యిస్తే అవి వృద్ధి అవడానికి వీలు వుంటుంది. కోఆపరేటివ్ బ్యాంకులు అప్పులు యిస్తున్నాయి. ఈ బ్యాంకులు పశుసంపదకు, గొఱ్ఱెల పెంపకము కొరకు అప్పులు యివ్వడానికి ఒప్పుకోవడం లేదు. 5 మైళ్ళ దూరములో వున్న గొఱ్ఱెల పెంపకము కొరకు యిస్తామంటున్నారు, ఒక మంచి ప్లాను వేసినప్పుడు వృద్ధి చేయడానికి. 10 మైళ్ళు, 15 మైళ్ళ దూరము వున్నా యిచ్చేట్లు చేస్తే బాగుంటుంది. మాంసం యింపార్టెంట్. ప్రతివారు తింటున్నారు. అది అందరికి అవసరమైన ఆహారము గాబట్టి దానిని వృద్ధి చేయడం మంచిది పోతే పాల సరఫరా, మాకు మిర్యాలగూడలో నీటి అవకాశం వుంది, గడ్డి దొరికే అవకాశం వుంది, అన్ని చోట్ల డెయిరీలు వున్నవి. నల్లగొండలో డేరీ అనేది లేదు. చాలా సొసైటీలు చేసి పంపించడం జరిగింది ఆఫీసునుండి ఎందుకు బయటకు రావడము లేదని ఒకసారి అడిగితే-నర్సరీల్ సొసైటీ గురించి-చెదలు పట్టిపోయింది అన్నారు, ఆఫీసుల్లో యీ విధంగా పారవేస్తే, మేము యిచ్చే కాగితాలు చెదలు పడితే యీ సంఘాలు ఎట్లా వృద్ధిలోకి వస్తాయి? వేదవారు ఎట్లా పైకి వస్తారు? అగ్రికల్చర్ విషయం చిన్న చిన్న నీటి వనరులను ఎంత త్వరగా అభివృద్ధి చేస్తే అంత త్వరగా సన్నకారు రైతులు బాగుపడడానికి వీలుంటుంది బావులు త్రవ్వుకోడానికి సౌకర్యము లేదు, సహకార సంఘాల ద్వారా రైతులకు భూములు యిచ్చారు, వేదవారికి భూములు యిచ్చారు, సాగు చేసుకోండి అన్నారు గాని సరైన అవకాశాలు కల్పించలేదు వారు యీ భూములను అమ్మకొని తిన్నారు, మళ్ళీ భూమి కావాలంటున్నారు, భూమిఅయితే పిల్లలు పెట్టదుగదా, ఆ యిచ్చి నటువంటి భూమికి సరైన సౌకర్యాలు అగ్రికల్చర్ కొరకు కల్పించి వున్నట్లయితే ఆ భూమిని వారుఅమ్ముకోరు దానిమీద స్థిరంగా వుండడానికి అవకాశము వుంటుంది. ఆ విధంగా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం ఓంకార్ :—ఆధ్యక్షా, ఉన్న కొద్ది సైములో ఒకటి రెండు సమస్యల మీద నేను కేంద్రీకరించి నెప్పదలచుకున్నాను ముఖ్యంగా అటవీ శాఖ విషయము చూచినప్పుడు, తునికి ఆకు సమస్య, తునికి ఆకు కూలి రేటు సమస్య ముఖ్యంగా వుంది 1971 లో తునికి ఆకు బిజినెస్ నేషనలైజ్ చేశామని చెప్పారు, వాస్తవంగా చెప్పాలంటే అది పూర్తి నేషనలైజేషన్ గాదు. ఇంతవరకు కల్లాలు అంటే యూనిట్స్ మార్కాస్‌కు యిచ్చే బదులు యిప్పుడు స్టాండర్డు బ్యాగ్స్‌ను ఫిక్స్‌డ్ రేట్సుకు గుత్తెదారులకు అమ్ముతున్నారు. అంటే బజారు రేటుకన్నా తక్కువ ధరకు ప్రభుత్వము మధ్యన దళారీలకు-యిదివరకు వున్న కంట్రాక్టర్సుకు యిస్తున్నది. ప్రభుత్వము నుండి తక్కువ రేటుకు కొని మార్కెటులో బజారు రేటుకు అమ్ముకొని ఒక స్టాండర్డు బ్యాగ్‌కు సుమారు 80 రూపాయలకు తగ్గకుండా 50 రూపాయల వరకు ఆ విధంగా తాను లాభపడుతున్నాడు. ప్రభుత్వము 1971 లో చేసిన స్కీము ప్రకారముగా ఒక కట్టకు సుమారు 100 ఆకులు వుండాలన్నారు, దానిని మొన్న ఏమి చేశారంటే-ఇంతకుముందు 100 ఆకులు వుంటే, దానికి పది శాతం తక్కువ ఎక్కువ వుంటే వుండవచ్చునే రిలాక్సేషన్‌ను తొలగించి-110 ఆకులు తప్పనిసరిగా వుండాలని పెట్టారు. రెండవది, పరిశీ

సంవత్సరము, 100 ఆకులు కలిగినటువంటి యీ కట్టకు ఎంత కూలి రేటు నిర్ణయించాలి అనేదానికి ఒక సలహా సంఘము వుంటుంది. ఆ సలహా సంఘములో గవర్నమెంటు అధికారులు కంట్రాక్టర్సు వున్నారు తప్ప కూలి గురించి ఆలోచించే కూలి ప్రతినిధి వుండడు. కూలి ఎంత రేటు అనేది వీరు మాత్రము నిర్ణయము తీసుకోవలసి వుంటుంది ఇది చాలా విచిత్రమైన పరిస్థితి. ఈ కూలి రేట్సు నిర్ణయము ఎట్లా జరిగిందీ? చాలా అశాస్త్రీయమైన పద్ధతిలో అన్యాయమైన పద్ధతిలో జరిగింది. 1971 కి పూర్వము భద్రాచలం, వరంగల్ యిటువంటి ప్రాంతాలలో వ్యవసాయ కార్మికుల నాయకత్వాన కార్మికులు పోరాడి భద్రాచలములో 9 పైసలు, పది పైసలు వరకు సంపాదించారు సుమారు 100 ఆకులు వున్న కట్టకు. వరంగల్ లో 6 నుండి 8 పైసల వరకు సాధించుకున్నారు. కాని ప్రభుత్వము చేసింది ఏమంటే 4 పైసలు, 5 పైసలు, 6 పైసలు మూడు తరగతులుగా నిర్ణయించింది, అంటే పోరాటముపల్ల సాధించుకున్న రేట్సును చాలా చోట్ల తగ్గించివేసింది. ఈ తగ్గించడం అన్యాయమని 1971 నుండి ప్రతినిత్యం పోరాటాలు సాగుతున్నవి. కాని ప్రభుత్వము వాటి గురించి పట్టించుకునే పరిస్థితిలో లేదు. చివరకు గవర్నమెంటువద్దకు మేము అధికారయుతంగా వెళ్లాము ఈ ఫైలులో వున్న అగ్రిమెంట్సును అన్నింటిని చూపించాము, ప్రైవేటు కంట్రాక్టర్సు మాకు భద్రాచలము ప్రాంతములో వరంగల్ ప్రాంతములో ఎప్పుడెప్పుడు ఏ రకంగా కూలీ రేట్సు పెంచుతూ నిర్ణయము చేశారో అధికారులకు చూపించాము, కాని అది అంతా చెవిటివానిముందు శంఖు వూదినట్లు అయింది, తునికి ఆకు సమస్య మీద మా డిమాండు అరణ్యరోదనలాగా వుండిపోయింది. ఇకపోతే యీ సంవత్సరము జరిగిన అనుభవాన్ని చూస్తే, భద్రాచలం, ఖమ్మం ఏజన్సీ ఏరియాస్ లో వరంగల్ ఏజన్సీ ఏరియాలో చాలా తీవ్రంగా పోరాటాలు నడిచినవి. కొన్ని కొన్ని చోట్ల ఆకులు మూడు నాలుగు తడవలు కోయవలసినవి అగిపోయినవి. చివరకు పెద్ద ఎత్తున పోరాటం చేసిన తరువాత ప్రైవేటు కంట్రాక్టర్సు కట్టకు, ప్రభుత్వము యిచ్చిన రేటుకు అదనంగా ఒక్కొక్క పైస చొప్పున పెంచారు. దానికి ప్రాతమూలకంగా కూడా అగ్రిమెంటు వున్నది; మా వద్ద. ఆ రకంగా వారు ఎందుకు పెంచవలసి వచ్చిందంటే వారికి తగినన్ని లాభాలు వున్నవని మనవిచేస్తున్నాను. ఈ లాభాలు నికరంగా, రూలుకు కట్టుబడి వున్నప్పటికి ప్రతి స్టాండర్డు బ్యాగ్ కు—క్వింటాల్ అని చెప్పవచ్చు, ఒక క్వింటాల్ కు సగటున 1100 కట్టలు వుంటుంది—స్టాండర్డు బ్యాగ్ 1000 కట్టలు ఒకసారి వంద ఎక్కువ వుండవచ్చు, ఒకసారి వంద తక్కువ వుండవచ్చు—ఆకు సైజుమీద వుంటుంది. సగటున 1100 స్టాండర్డు బ్యాగ్ కు వుంటుంది;—80 రూపాయలనుండి 50 రూపాయలవరకు లాభము వస్తుంది. ఇది గాక అసలు లాభము వేరే వుంది. ఏమిటంటే, వారు ఏరుకునే ఆకులో సగానికి సగము ప్రభుత్వానికి తెలుపరు. మిగిలిన సగము ప్రభుత్వ లెక్కలలోకి రాదు, ఆ మొత్తము అంతా ప్రీగా మార్కెట్టులో అమ్ముకుంటారు, క్వింటాల్ ఆకు యీ సంవత్సరము కల్లాల తరుణములో 270 రూపాయలు అమ్ముడుపోయింది. కొన్ని సందర్భాలలో 300 వరకు పోతూవుంటుంది. ఆ రకంగా సగానికి సగము ఆకును ఎట్లా దొంగతనము చేయగలుగుతున్నారని అంటారేమో, దానికి క్రిందినుండి పైదాకా ఫిక్స్డ్

రేట్సు వున్నవి. ఉదాహరణకు ఒక యూనిట్ సుమారు 15 నుండి 80 వరకు కల్లాలు వుంటాయి అందులో 8 వేల రూపాయల మామూళ్ళు అన్నమాట. 1500,—బ్ డి ఎఫ్ ఓ. కు, 1000—డి. ఎఫ్. ఓ కు, 600—రేంజర్ కు, 800—క్లర్క్సు అందరికి, 150—గార్డ్సుకు, 1000—సేల్స్‌టాక్స్ ఆఫీసర్లకు మరి ప్రతి లారీకి వంద రూపాయలు చెక్ పోస్టు దగ్గర. ఈ రకంగా ఫిక్స్‌డ్ రేట్సు వున్నవి. కాఒట్టి రూలు ప్రకారము అమ్ముకునే దానిమీది ప్రతి స్టాండర్డ్ బ్యాగ్‌కు 80 నుండి 50 రూపాయలవరకు లాభము తీసుకోవడముతోపాటు, ఆ సగములో పచ్చే వంద రూపాయలకు వంద రూపాయల లాభములో 50 శాతము ప్రభుత్వ అధికారులకు యిచ్చి మిగిలిన 50 శాతము యీ కంట్రాక్టర్సు తీసుకోవడమువల్ల, వీరు అజ్ఞాధికారులు అవుతున్నారు. అందుకని నిజంగా నష్టము వస్తుందని మొత్తుకునేమాట దగా అన్నమాట. నష్టము వచ్చేప్పుడు అతను యింత తీవ్ర మైన కాంపిటేషన్‌లో కొనలేడు దానిలో కూగా వుంది. గుత్తేదారులు కోట్లకు కోట్లు ముంగుతుంచే ప్రభుత్వానికి ఏమి పట్టడం లేదు. ఈ సంవత్సరము సమ్మె సమయములో మా దగ్గరకు టూరిజం మినిస్టరుగారు వచ్చినప్పుడు నేను వెంటవుండి స్వయంగా అన్ని చెప్పడం జరిగింది. కేబినెట్‌లో చర్చించమని చెప్పాను, కేబినెట్ ఒప్పుకోలేనని తరువాత జవాబు వచ్చింది పోతే సైబల్ వెళ్ళేరు విషయాలు ఆలోచించడానికి భద్రాచలం ఏరియాకు కమిటీవారు వెళ్ళారు, వారు తీసుకున్న నిర్ణయము ఏమిటంచే, రోజు ఒక్కంటికి ఒక కూలి 20 రూపాయలు సంపాదిస్తున్నాడనే రాంగ్ నోషన్‌తో స్టార్టు అయినారు. అది పూర్తిగా అవాస్తవికం అని ఛాలెంజ్ చేస్తున్నాను. కావాలంచే కమిటీని వేయండి, విచారించండి, సగటున మనిషికి రూపాయ, రూపాయన్నర కంచే ఎక్కువ గిట్టదు. ఇది వాస్తవం. నా ప్రధానమైనటువంటి డిమాండు ఏమంచే, యీ నేషనలైజేషన్ అనేది కంప్లీటు నేషనలైజేషన్ జరుగవలసి వుంటుంది. సగము గుత్తదారులు తీసుకుంటుంచే పేరుకు ప్రభుత్వం అన్నమాట. పాక్తతాసి చేసేది గుత్తదారులు, ఆర్డరు కోయించడానికి కూళ్ళు యిచ్చేది వారే, ప్రభుత్వము మాత్రం పేరుకు వుంటుంది, కాగితము మీద రాయల్టీలు పుచ్చుకోడానికి, అధికారులు చెక్ చేయడముతప్ప, మిగతా బాధ్యత అంతా వారికే వుంది. నా డిమాండు ఏమంచే కూలీ రేటు కట్టకు 12 పైసలు కావాలి. అది అంగీకరించాలని మనవిచేస్తున్నాను. దానివల్ల ప్రభుత్వానికి నష్టములేదు, కూలి రేట్సు నిర్ణయించే కమిటీలో తప్పనిసరిగా మా కూలీ సంఘాల పైపునుండి ప్రతినిధులు వుండాలని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker :—Now the House stands adjourned till 8-30 A. M. on 9-7-1974.

1-30 p. m, The House then adjourned to meet again at 8-30 A. M. on Tuesday, the 9th July, 1974.

STATEMENT ON AGRICULTURE DEMAND FOR 1974-75.

Budget in General.

Mr. Speaker Sir,

The Budget Estimate for 1974-75 under Revenue account of Agriculture provides for a gross demand of Rs. 41.14 crores. Out of this Rs. 12.07 crores are under Plan and Rs. 29.07 crores are under Non-Plan. This includes provision made for purchase of seed and pesticides for the year 1974-75.

Out of a total provision of 101.00 lakhs under Plan for 1973-74 the expenditure was to the tune of Rs. 94.175 lakhs which works out to a percentage of 93 25.

The headwise details of expenditure are as folllws :

Rs. in lakhs.

Sl. No.	Item.	Provision.	Expenditure.	Percentage.
1.	Agriculture Production .. Normal Plan.	62.00	52.270	84 31%
2.	Soil Conservation	25.00	29.802	119 21%
3.	Ayacut Development	14.00	12.103	86.45%
	Total of State Plan Schemes ..	101 00	94 175	93.25%

In addition to the above Rs. 8.0 lakhs were provided in the Rayalaseema Development Scheme during 1973-1974. The expenditure was Rs. 2.160 lakhs which works out to 27%. The important schemes that were taken up under this programme are supply of plant protection equipments and pesticides on subsidy in the districts of Anantapur, Kurnool and Chittoor.

The main approach of the Department for the year 1974-75 envisages concentration of efforts in intensive areas so as to raise the per hectare yields of major crops of the State apart from covering extensive areas under High Yielding and Hybrid Varieties of both food and non-food crops. These High Yielding Varieties which are mostly of short duration amplify the scope for increasing the area under multiple cropping specially under conditions of assured irrigation Programme-wise details are furnished below :

High Yielding Vairetues Programme :

The main strategy of Agricultural Programmes for the year 1974-75 is to increase the per acre productivity of irrigated and dry crops by

replacing the local varieties with the high yielding varieties over extensive areas and by improving the managerial practices followed by farmers through adoption of improved package of practices for different crops. Management minikit demonstrations have been taken up on a large scale to demonstrate, how management plays a vital role in increasing yields.

High Yielding Varieties are gaining popularity in the state. The following targets have been proposed during 1974-75 as against the coverage of 1972-73 and 1973-74.

Area in lakh Hectares.

Sl. o.	Crop.	Coverage with High Yielding Varieties during		Target for 1974-75.
		1972-73	1973-74	
1.	Paddy	9.88	18 11	20.00
2.	Jowar .. .	1.02	1.34	1.50
3.	Bajra .. .	0 67	1.71	1.75
4.	Maize	0 46	0 57	0.60
5.	Wheat ..	0 26	0.29	0.32
	Total ..	12.29	22.02	24.17

To make the programme successful it is essential to supply quality seed duly supported by suitable demonstrations to convince the farmers about the high yielding potential of these varieties. In order to popularise these varieties the Department has made available about 9,735 M.T. of Paddy seed during Khariff 1973 which is sufficient to cover about a fourth of the total targetted area. About 4,500 M.T. and 320 M.T. of Paddy and Wheat seeds respectively were also made available departmentally for Rabi 1973-74 to supplement the seed supplies through private sources, Panchayat Samithis and Seed Trade. For producing the quality seed for departmental distribution, the Department is maintaining 36 Seed Farms. Steps have been taken to improve the irrigation and other facilities for these farms during 1974-75 to improve their productivity.

A new strategy developed recently to tide over the build up of pests and diseases normally experienced in late Rabi plantings, was to take up early plantings in November-December instead of January-February which paid high dividends in the districts of East Godavari, West Godavari, Krishna and Guntur.

It is also proposed to have a State Seed Corporation to meet the seed requirements and help in organising seed production programmes in the State.

The two seed testing laboratories located at Rajendranagar and Tadepalligudem are meeting the needs of seed testing in the State The Laboratory at Tadepalligudem started in April 1972 needs furhter strengthening by way of latest equipment, etc. The seed processing unit established at Mahadevamangalam in Chittoor District has started functioning . The units at Jangameheshwarapuram in Guntur district and Malthumeda in Nizamabad will commence functioning during 1974-75.

Minikit Programme for 1974-75 :

On the lines of last year's programme the varietal Paddy Minikit Programme for 1974-75 will be taken up in all the districts of the State

The Government of India minikit programme envisages distribution of 350 minikits in 7 districts The varieties to be tried in this programme are IET 2914, IET 2923, IET 2254, IET 2295, IET 2113, IET 1789

The Department minikits programme is to distribute 2,400 minikits in all the districts. This includes Gallmidge resistant varieties which will be tried in Warangal, Mahaboobnagar, Karimnagar, Nizamabad, Hyderabad, East Godavari, West Godavari, Krishna and Guntur districts. The varieties to be tried are RPW 6-12 RPW 6-13, R 9-4, RPW 6-17, Kakatiya besides this the other varieties to be tried are RP 270-48-4, RP 193-1, RP 193-3, IET 1789, IET 2923, IET 2914, RP 5-40, RP 4-14, IET 2508, IET 849, IET 2812, RP 20-5.

Management ..inikits :

The department has taken up the management minikit demonstration of Rice crop in all the districts. The main object of this demonstration is to emphasise the importance of crop management and how the Nitrogenous fertilisers can be efficiently used under conditions of shortage of fertilisers. It was decided to organise the management minikit plots at the rate of one for each Agricultural Extension Officer during Kharif 1974.

Jowar Minikit Programme :

During Kharif 1974-75 it is programmed to distribute 3,800 jowar minikits with the following varieties in the districts of Kurnool, Anantapur, Mahaboobnagar, Adilabad, Prakasam, Cuddapah, Nalgonda, Medak, Nizamabad and Karimnagar.

604, 302, CS 3541, 329 and 370.

Besides the above the Government of India has also allotted 325 minikits on Jowar, 100 minikits under Bajra 50 maize and 200 Ragi and they will be taken up.

Multiple Cropping .

The development of high yielding varieties which are shorter in duration increases the scope for multiple cropping, as more crops can be grown in a year particularly in areas of assured irrigation.

Keeping this objective in view a pilot project on multiple cropping was started as a Centrally Sponsored Scheme during the year 1971-72 in three blocks of the State, i.e., Kurnool, Metpalli and Peravali in the districts of Kurnool, Karimnagar and West Godavari respectively.

The scheme is proposed to be continued during 1974-75 with an outlay of Rs. 4 26 lakhs under State Plan.

Fertilisers :

Fertilisers are an essential input for increasing Agricultural Productivity. The Department has taken concerted efforts during the past few years, as a result of which cultivators of Andhra Pradesh have become fertiliser conscious.

During the year 1973-74 the requirements of fertilisers in terms of N, were of the order of 2 18 lakh tonnes for Kharif 1973 and 1.68 lakh tonnes for Rabi respectively. During Rabi 1973 only 1.31 lakh tonnes of N was allotted. the actual supplies of N made during 1973-74 Rabi was only 75,000 tonnes. There was thus a short fall of 0 55 lakh tonnes.

However, during Kharif 1974 the original allotment of 1.24 lakh tonnes has been increased to 1.33 lakhs tonnes of N on representation from the State Government. This however falls short of the state requirements of 3 01 lakhs tonnes of N. Out of this a quantity of 0.73 lakh tonnes of N has been received so far and efforts are continuing to get the balance For the ensuing Rabi an increased allotment of 1.65 lakh tonnes of N has been made by the Government of India against out requirements of 1.80 lakh tonnes.

However, in view of the general scarcity of Fertilisers, it is not possible to meet the full requirements of fertilisers and hence steps are being taken to ensure proper and equitable distribution, on fertilisers cards to farmers. Committees have been set up at state, district, samith and village levels to allot fertilisers to individuals on identity cards.

As per the revised distribution procedure the entire quantity, i.e., 100% of fertilisers both from pool and non-pool are controlled by the Department.

Although Government of India have enhanced the prices from 1-6-1974, the State has taken steps under Defence of India Rules to price the stocks as on 31-5-1974 and arrange its sales 'only at old rates.

The manufacturers have also agreed for selling of fertiliser stocks on hand on 31-5-1974 at old rates.

The following schemes both under Plan and Non-Plan are under implementation at present.

1. Scheme for Fertilisers control order 1957 implementation.
2. Scheme for Fertiliser Control Order 57 surpirse squad for quality control of Fertilisers.
3 Scheme for movement of Fertilisers from ports (Madras, Visakhapatnam and Kakinada).
2 Integrated Scheme for development of local manurial resources.

In view of the scarcity of fertiliser, stress is now being laid on the development of urban and rural compost and green manuring to make good for the fertiliser shortage.

Plant Protection :

Plant Protection plays a vital role in stabilising and increasing agricultural production especially in the context of intensive farming adopted by increasingly large number of farmers in the State Timely supply of pesticides and timely detection and initiation of control measures are essential for successful pest control

To ensure timely supplies, 3,000 dealers have been licensed to stock and sell pesticides in all the 21 districts of the State. Private trade generally meets the bulk of demand from farmers, though the Department of Agriculture also makes available pesticides through sale depots spread all over the State. The number of such Departmental depots, is 232 and the number of seed Stores run by Panchayat Samithis is 580 A few Gram Panchayats and Co-operatives also supply pesticides directly to farmers. Generally the Department meets the needs of the backward and interior areas where private trade is not well established. It also meets the requirements during pest out-breaks.

The targets for coverage under Plant Protection for the first year of the V Plan is 104 lakh hectares, for which the requirement is about 10,000 tonnes in terms of technical grade. About a tenth of this quantity is programmed to be distributed through Departmental Depots and Seed Stores.

The insecticides Act 1968 (Central Act No. 46) of 1968 has been implemented in the State with effect from 15-12-1972. The Director of Agriculture has been declared as authority competent for issue of manufacturing and formulating licences for Insecticide Units and the Deputy Directors of Agriculture in the districts are declared as the

authority for issue of dealers licences. A Chief Inspector of Insecticides has been appointed to assist the Director of Agriculture at Headquarters to implement and enforce the Act. At District Level 30 Inspectors have been appointed on stipendiary basis who will be continued under Plan Scheme during 1974-75. Two Laboratories are also being established at Rajendranagar and Guntur for testing of insecticides for quality control to prevent distribution of sub-standard pesticides to farmers.

To economise the use of pesticides, it is necessary to closely watch the level of pest population at different periods of crop growth to take up timely prophylactic measures. For this purpose pilot projects for Rice and Cotton have been taken up recently, for pest Surveillance and control in Nagarjuna Sagar Project Right Canal areas in Guntur and Prakasam Districts.

Commercial Crops

Due importance has been given for the Development of important Commercial Crops of the State, *viz.*, Cotton, Oilseeds, Mestas, and Tobacco etc The salient features of each of the crops are detailed below ·

Fibre Crops :

(*A*) *Cotton* :

Cotton is an important commercial crop occupying an area of 10.00 lakh acres and yielding an average production of about 3.50 lakh bales in the State The notable achievement during the year has been the rapid development of M.C.U. 5 Cotton an extra long staple variety, in the Nagarjunasagar Project area of Prakasam and Guntur districts.

During 1973-74 an area of 2,25,000 acres was sown with this variety and it is anticipated that the production from this area will be in the range of 3 to $3\frac{1}{2}$ lakh bales. Potentialities exist for increasing the area to 5 lakh hectares in another 2 - 3 years. The cultivators in this area are trying out hybrid varieties of cotton like H-4 and Varalaxmi which on average, yield about 16 quintals of Kapas per acre. Government of India have launched a scheme at a total cost of Rs. 59.00 lakhs this year which will be continued during 1974-75 also.

In Tungabhadra Project low level canal area of Kurnool District, a Centrally Sponsored Scheme for the Development of extra long staple super fine cotton like Sea-Island and Giza-7 is in operation this year in an area of 1,050 acres.

Another notable feature this year has been the successful introduction of H-4 Cotton under rainfed conditions in Adilabad District. This is likely to catch up and spread to larger areas.

(B) . *esta* :

A Scheme for increasing the production of Mesta by use of improved seeds and soil and foliar applicatior of Fertilisers has been taken up during the year 1973-74.

1 lakh acres under intensive Mesta District Programme, 5,000 acres under Special Package Programme and about 22,000 acres by aerial spraying of Urea in New Package areas have been covered in Srikakula District. These schemes will be continued during 1974-75 also

Oil seeds :

Oilseeds play an important role in Agricultural economy of the State The major oilseeds grown in Andhra Pradesh are Groundnut, Castor and Sesamum while sunflower which is a newly introduced crop is also gaining popularity in Andhra Pradesh For the development of these crops a number of schemes both Plan and Centrally Sponsored are under implementation. These schemes contemplate covering larger areas with improved and high yielding varieties along with suitable package of practices. The schemes that are under implementation during 1974-75 are as follows :

Rs. in lakhs

1. Development of Castor Cultivation . . 3.00

It is programmed to cover 6,000 hectais with newly released improved varieties of Aruna, R-63 and 157-B in Castor growing districts of the State.

Rs. in lakhs

2. Development of Sunflower cultivation .. 1 25

Under this scheme it is proposed to cover an area of 2,500 hectares under improved varieties live S F-11 and Anigere-30 in important sunflower growing districts of Andhra Pradesh.

Rs. in lakhs

3. Scheme for Intensive Oilseeds Development and Extentsion of oilseeds to new irrigated areas 34.00

The main feature of the scheme is to have a diagnostic team to localise low production areas and to investigate the causes of low production and suggest remedial measures.

The total cost of the scheme proposed is Rs. 34.00 lakhs, where as Government of India provided Rs. 14 lakhs for Intensive Oilseed Development Programme and Rs. 16 lakhs for Extension to newly irrigated areas, i.e., Total Rs. 30 lakhs.

	Rs. in lakhs
4. Sunflower Development Scheme . .	7.00

Development of Sunflower as a non-traditional oilseed crop has been proposed as a Centrally Sponsored Scheme to bring 1.00 lakh hectares under the crop with an expected production of 67,500 tonnes during the year 1974-75. The total cost of the Scheme is Rs. 7 00 lakhs. Government of India have provided Rs. 7.00 lakhs towards this scheme.

Tobacco :

Andhra Pradesh is the most important Tobacco growing State in India, growing both Flue Cured Virginia type of tobacco and Natu tobacco. 95% of the total area cultivated under Flue Cured Virginia tobacco is in Andhra Pradesh Taking into consideration the export potential of Flue Cured Virginia tobacco and certain types of Natu tobacco. the following schemes are being implemented in the State.

1. *Tobacco Extension Scheme* :—

The object of the scheme is to increase the production of exportable types of Flue Cured Virginia tobacco by way of adopting improved agronomical practices.

2. *Centrally Sponsored Scheme for Development of Flue Cured Virginia Tobacco in Light Red Soils of Andhra Pradesh.*

Due to cultivation of irrigated crops in Nagarjuna Sagar Project areas it has been found necessary to locate suitable areas for cultivation of Flue Cured Virginia tobacco in other places to compensate it, to meet the demands of foreigr markets and also to meet the increasing requirements of internal consumption. During the year 1973-74 an area of 65,700 acres was covered under the scheme. The scheme will be continued during 1974-75 also.

Horticulture :

The State has a great potential for export of a number of fruit varieties which play a considerable role in processing industries, trade and commerce.

In order to accelerate the development of Horticulture in the State several schemes both Plan and Centrally Sponsored are being taken up in important fruit growing districts of the State.

Vegetable development programme has also been given due importance in twin cities of Hyderabad and Secunderabad and other important towns of Andhra Pradesh

Pulses Development ·

The area sown under Pulses in Andhra Pradesh constitutes about 10 6% of the total cropped area and the production is about 4% of the total foodgrains production in the State.

During 1973-74 a beginning has been made for development of Pulses by implementing a Centrally Sponsored Scheme at a cost of Rs. 7 36 lakhs. It is proposed to continue the scheme on an expanded scale during the year with a provision of Rs. 7.99 lakhs providing special staff to take up this programme.

Soil Survey and Soil Testing :

The object of the soil testing service is to analyse soil samples to assess the inherent production capacity of soil and to recommend fertiliser dosages suitable for the soil for different crops.

Soil testing is becoming increasingly popular and serves to rationalise application of fertilisers for maximum results.

During the year 1973-74 a total number of 1,60,421 soil samples, 2,479 water samples and 4,979 fertiliser samples were analysed and fertiliser recommendations furnished. Each district laboratory has prepared one block fertility map under Intensive Soil Testing.

The two mobile soil testing laboratories have conducted on the spot analysis of 18,603 soil samples and fertiliser recommendations furnished.

For the year 1974-75 it is targeted to analyse 1,58,000 soil samples. The mobile soil testing laboratories Rajendranagar and Bapatla will tour the blocks and villages for conducting on the spot analysis of about 20,000 soil samples and furnish fertiliser recommendations.

Dry Farming Projects :

Vast areas in the State depend on rainfall for crop production. The rainfall in these areas is not only scanty but also erratic. In order to cope up with the problem of dry farming two pilot projects have been taken up in the State as a Centrally Sponsored Scheme one at Ibrahimpatnam and the other in Anantapur.

These projects aim at the practical utilisation of the results of research conducted so far in evolving new techniques for dry land farming The projects envisage a composite area approach to cover large areas in both the centres over a period of four years to tackle all

the dry land problems in an integrated manner including development of land through improved practices, sinking of wells, introduction of new crops and implements, use of fertilisers, development of cattle fodder and farm forestry. The results of the previous years have already aroused awareness of the new techniques among the farmers particularly in the use of fertilisers in dry areas which was to them a strange thing till recently.

Farmers benefitted :

During the four years at Ibrahimpatnam the total number of farmers benefitted are 695 out of which 295 are small farmers (upto 10 acres of. holding)

At Anantapur during the three years of implementation the total number of farmers benefitted are 671 out of which 124 are small farmers.

During 1974-75 an amount of Rs. 7.67 lakhs has been provided for each project

Farmers Training and Education Programme :

The object of the scheme is to involve large number of farmers big and small, and to impart to them the knowledge and skills necessary for getting higher yields by adopting improved cultural and agronomical practices.

For this purpose there are 7 Farmers Training Centres now functioning in the State. During 1974-75 these centres will be continued as Centrally Sponsored Scheme and in addition to this three Farmers Training Centres will be established during the current year, two under Centrally Sponsored Scheme and one under State Plan provision.

Publicity and Propaganda :

The knowledge, skills and attitudes of the farmers have to be improved on a massive scale for transforming traditional Agriculture into a modern one A number of publicity media are pressed into service to achieve this object . Publicity through Radio has been a potent instrument and a special mention is to be made of the daily popular news bulletin " Padi-Panta " from All India Radio, Hyderabad and " Polampanulu " from All India Radio, Vijayawada which have a large number of listeners from the farming community. Similar response is also noticed for the programmes like " School on Air " matter for the young farmers, questions and answers and qiz programme lessons to extension workers etc.

A large number of extension pamphlets and publications are also brought up every year covering major crops of the State, Cultural

Practices, efficient utilisation of fertilisers as also timely and appropriate pest control measures.

Soil Conservation :

Soil Conservation Programmes are gaining popularity both in low rainfall areas and other tracts in the State as they have proved useful in increasing crop production in the areas of implementation.

During 1974-75 the provision for soil conservation programme is Rs. 35.00 lakhs, it is proposed to utilise the total provision for soil conservation works. In addition to this Drought Prone Area Programme funds to a tune of Rs. 25.00 lakhs are expected during 1974-75, which will also be utilised for soil conservation works in Rayalaseema area Mahaboobnagar and Nalgonda districts of Telangana Area.

The area targetted to be covered during 1974-75 is 38,000 hectares with the Plan Provision and also Drought Prone Area Programme funds.

The soil conservation works that are being executed at present are mostly contour or graded earthern bunding and stone terracing supported by suitable Agronomical Practices. Other mechanical measures such as gully control works, farm ponds, etc., are not being taken up due to paucity of funds.

Training Programme :

At present there are two Soil Conservation Training Centres one at Hyderabad and the other At Anantapur in the State to impart training to the Assistants and Sub-Assistants. The duration of training for soil conservation Assistants, is five months and so far 764 Assistants have been trained.

The duration of training for Sub-Assistants is 4 months and so far 899 Sub-Assistants have been trained.

The existing facilities for the training of Assistants and Sub-Assistants in the State are adequate. It is proposed to continue these two Training Centres during V Plan Period under Non-Plan and also strengthen them at a cost of Rs. 10.00 lakhs.

AYACUT DEVELOPMENT :

Ayacut Development comes under Command Area Development Programme. During Fifth Plan Period the working Group set up by the Planning Commission to consider A. P. Fifth Five Year Plan have recommended an outlay of Rs. 1,100.00 lakhs for Command Area Development Programme. Out of this outlay for Ayacut Development during the First Year of the Fifth Plan *i.e.*, 1974-75 a sum of Rs. 42.00 lakhs have been made available.

The water supply is reported to be inadequate in the minor irrigation sources of Srikakulam, in upland areas of West Godavari and Krishna and in some parts of Prakasam, Nellore, Kurnool and Chittoor Districts. More rains are needed for successful transplantation of Paddy and for sowings of dry crops. Dry crops sown in small patches are likely to wither away if the monsoon is delayed further.

1974-75 వ్యవసాయ డిమాండు -- సాధారణ బడ్జెటు

సభాపతి మహోదయా :

వ్యవసాయ రెవిన్యూ ఖాతా క్రింద 1974-75 బడ్జెటు అంచనాలలో చేర్చిన వెరశి మొత్తం రూ. 41.14 కోట్లు. ఇందులో రూ. 12.07 కోట్లు ప్రణాళిక క్రిందకు రూ 29.07 కోట్లు ప్రణాళికేతరం క్రిందకు వస్తాయి. 1974-75 లో విత్తనాలు, తెగుళ్ళ మందులు కొనుగోలు నిమిత్తం చేసిన కేటాయింపు కూడా ఈ మొత్తంలోనే చేరి ఉంటుంది.

1973-74 కు ప్రణాళిక క్రింద చేసిన మొత్తం కేటాయింపులో రూ. 101.00 లక్షలు, ఇందుకుగాను అయిన ఖర్చు రూ. 94,175 లక్షలు, ఆ విధంగా ఖర్చు శాతం 93.25.

ఖర్చుకు సంబంధించిన పద్దువారీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

వరుస సంఖ్య	అంశం	రూ. లక్షలలో.		
		కేటాయింపు	ఖర్చు	శాతం
1	2	3	4	5
1.	వ్యవసాయ ఉత్పత్తి మామూలు ప్రణాళిక ...	62.00	52.270	84.31%
2.	భూసార రక్షణ ...	25.00	29.802	119 21%
3.	ఆయకట్టు అభివృద్ధి ...	14.00	12.103	86.45%
	రాష్ట్రాల ప్రణాళిక పథకాల మొత్తం ...	101.00	94 175	93.25%

పై మొత్తాలకుతోడు, 1973-74 లో రాయలసీమ అభివృద్ధి పథకం క్రింద చేసిన కేటాయింపు రూ. 8.0 లక్షలు. ఇందుకుగాను అయిన ఖర్చు రూ. 2.160 లక్షలు. ఆ విధంగా ఖర్చు శాతం 27. ఈ కార్యక్రమం క్రింద చేపట్టిన కార్యక్రమాలలో ముఖ్యమైనవి—అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో సబ్సిడీపై సస్యరక్షణ పరికరాలను తెగుళ్ళ మందులను సరాఫరా చేయడం.

1974-75 సంవత్సరంలో ఈ శాఖ సాంద్ర కార్యక్రమం ప్రాంతాలలో తన కృషిని లగ్నం చేస్తుంది. దీనివల్ల ప్రధాన పంటల హెక్టారు దిగుబడి పెంచడానికి వీలుపడుతుంది. అంతేకాకుండా ఆహార, ఆహారేతర పంటలు రెండింటికి అధిక దిగుబడినిచ్చే వంగడాలను, సంకర రకాలను ఎక్కువ విస్తీర్ణంలో వేయడం జరుగుతుంది. ఈ అధిక దిగుబడినిచ్చే వంగడాలు తక్కువ కాలంలోనే పంటకు

The marketing societss are being provided with a subsidy of Rs 5,000 to meet the cost of additional staff appointed by them for this purpose spread over a period of 3 years. Additional share capital contribution has also been provided to some good working marketing societies under the scheme to the extent of Rs. 1,90,000 during 1969-70 and 1970-71 for strengthening share capital base to enable them to deal with the scheme of distribution of consumers articles in rural areas effectively. Steps are also being taken to establish an effective link between rural consumers activity an the urban Consumers stores by affiliation of Primary Co-operative Marketing Societies to Central Consumers Stores. So far, 46 Primary Cooperative Marketing Societies have been affiliated to Central Consumers Stores. During 1974-75, a provision of Rs. 48,000 is made to provide manegerial subsidy to the Marketing Societies under the scheme

Distribution of Chemical Fertilizers through co-operatives :

At present the distribution of Chemical Fertilize s is carried out by various agencies at different levesls. The Andhra Pradesh State Co-operative Marketing Federabtion is the main agency in the dist ibution of fertilizers in the Co-operItive Sector of the State. It is distributing chemical fe tilise s to the Dist ict Co-operative Marketing Soci ites, prima y marketing societss and some growers co-operative societes and othe societies. The Marketing Federation has programmed to procure 2,43,000 Metiic Tonnes of Chemical Fertilizeis valued at Rsl 25 cores du ing 1973-74 As against the above target, the sachievement for 1973-74 is 73,054 Metric Tonres valued at Rs. 10,79,710/. The short fall is due to non-availability of fertilziers in required quantities.

During the year 1973-74 a sum of Rs. 15 lakhs was given as a margin money (additional share capital) to the Andhra Pradesh State Co-operative Marketing Federaion to augment its borrowing powers needed for procurement of chemical fertilizers. During the year -974-75, a sum of Rs. 40 lakhs has been p ovided in the budget as ma gin money to the Andhra Pradesn State Co-operative Marketing Federatior and the District Co-operative Marketing Soc ieties.

MARKETING.

Co-operative Marketing Sodieites in the State are organised on a three tier system with the Andhra Pradesh State Co-opetative Marketing Federation at State level, District Co-operative Marketing Societies at District level and primary Marketing Societies at taluk or Mandi level. There are 295 primary co-operatife Marketing Societies and 20 District Co-operative Marketing Societies in the Sate.

The Andha Pradesh State Co-operative Marketing Federation has been assisting the Co-operatives for procurement of paddy and rice and also in the sale of pool fertilisers.

CO-OPERATIVE STORAGE.

Finanial assistance of Rs. 227.299 lakhs has so far been sanctioned to Co-operative Societies for taking up construction of 1,261 Godowns in the State, out of which 97 godowns have been dropped subsequently. Out of the balance of 1,164 godowns, 922 godowns have been constructed. Action is being taken to complete construction of the remaining 242 godowns at an early date.The storage capacity of these godowns is 2.66 lakhs mertic tonnes. An amount of Rs. 7.50 lakhs is provided in the Budget for the current year 1974-75.

Co-operative Processing Units.—The Co-operative Societies have been sanctioned financial assistance of Rs. 389.82 lakhs upto 31-3-1974 for

Setting up of different types of processing units. During 1973-74. National Co-operative Development Corporation has sanctioned four schemes for setting up of medium sized processing units, *viz.*, Cotton Ginning and Pressing Unit at Adilabad, Oil-cum-solvent Extraction Unit at Karimnagar, Vegetable Ghee Units at Karimnagar and Jute Mill at Salur. During the current year (*i.e.*,) 1974-75, it is proposed to obtain sanction of financial assistanc from the State Government and the NationalCo-operativeDevelopmentCorporation for implementation ofseven more schemes for setting up of small, medium and large sized processing units under Central Sector scheme at a total cost of Rs. 362.00 lakhs for which State Government may have to invest a sum of Rs. 69 35 lakhs. A plan provision of Rs. 10,.000 lakhs only is proposed for inclusion in the Budget for the year 1974-75 due to restriction on plan ceilings.

Procurement of Paddy:—During the year 1973-74, Government had appointed the Andhra Pradesh StateCo-operative Marketing Federation Limited, Hyderabad as one of their agents to collect paddy under producer's levey. A target of 1.20 lakhs Metric Tonnes of paddy was fixed under producers levey and 0 30 lakhs Metric Tonnes to be purchased in open market. The Andhra Pradesh State Co-operative Marketing Federation Limited, Hyderabad assisted by its constituent co-operatives has procured 45,14.00 Metric Tonnes of paddy under producers levey and purchased 6,822.00 Metric Tonnes of paddy in open market as on 31-3-1974. The total quantity procured by them is thus 52,636 00 Metric Tonnes worth Rs. 408.14 lakhs.

Government furnished guarantee of Rs. 6 00 crores to enable the A. P. State Co-operative Marketing Federation, Hyderabad to obtain loan of 4.00 crores from the State Bank of India and Rs. 2.00 crores from the Andhra Pradesh State Co-operative Bank, Hyderabad for procurement operations. The Federation obtained an advance of Rs. 2.45 crores from the State Bank of India, Hyderabad and Rs. 1.93 cores from the Andhra Pradesh State Co-operative Bank Limited. Hyderabad against the Government guarantee and passed on the same to its constituent societies for purchase of paddy.

Assistance to State Co-operative Union Ltd., Hyderabad. Under this scheme, the Andhra Pradesh State Co-operative Union ispaid a grant of

Rs. 23,000 every year to meet the expenditure in connection with propagation of Co-operative Principles in the State through publication of magzines, pamphlets etc., In view of the increase in the cost of paper, printing material etc. It is proposed to pay Rs. 50,000 as grant during 1974-75.

Memeber Education Scheme :—This scheme is being implemented by the Anshra Pradesh State Co-operative Union Ltd., Hyderabad with the assistance of a Special Cadre Deputy Registerar/Chief Education Officer through twenty two Educational Instructors who are the employees of the Andhra Pradesh State Co-opeerative Union, at the rate of one for each district. There is one instructor attached to propaganda van at Hyderabad These Educational Institutions, Office bearers, Managing Committee members,Potential andprospective members of Co-operative Institutions in the principales and practices of Co-operation.

During 1973-74, The entire expenditure of Rs. 1 16 lakhs incurred for the implementation of the scheme was met by the Government. It is porposed to implement the scheme during 1974-75 also on the same lines.

Training of Junior Personnel .—There are four Junior Co-operative Training Centres functioning under this scheme at Hyderabad, Vijayawada, Rajahumundry and Ananatapur,. They impart basic Training to the Non-Official employees of the Co-operative Institutions the Principles and practices of Co-operation and other allied subjects for a period of 30 weeks. In addition to the above four training centres, there is a Central Co-operative Institute at Hyderabad for imparting training to the directly recruited junior Inspectors and Senior Inspectors. Deputy Registrars andCo-operative Sub-Registrars are working in all the Training Centres as Principales and Lecturers respectively. During 1973-74, *i.e.*, the Current session which will come to an end in July, 1974, 584 candidates are undergoing training in all the 34 centres. An amount of Rs. 3.02 lakhs was spent for the implementation of this scheme during 1973-74. It is proposed to implement the scheme during 1974-75 also at a cost of Rs. 3 lakhs.

Stipends to Trainees:—The Non-Official trainees who are under-going training in the four Co-operative Training Centres are paid a stipend of

Rs. 40 p.m. and T.A. of Rs. 20 p.m. each during Practical Training During 1973-74 an amount of Rs. 1 071 lakhs was spent under the scheme. During 1974-75 an amount of Rs. 1 32 lakhs has been provided for the purpose.

Training of Intermediate and Senior Officers —Under the Scheme, the Departmental Officers of various categories are being deputed for the different training cources offered by the various agencies During. 1973-74, 13 Senior Inspectos and I Co-operative Sub-Registrar were deputed for H.D C. Training at the Co-operative Training College, Rajendranagar at a cost of Rs 41,663. It is proposed to depute officers for the training courses during 1974-75also, and an amount of Rs. 1,351 lakhs is provided for the purpose.

Conclusion — The policy of the Government will continue to be the Orientation of the Co-operative Institutins to help, serve the Weaker Sections of the society While this can be acheived to some extent by allocating more funds for programmes intended for them a great amount of efforts has to be put in by both the officials and non-Officials involved in the movement The administrative machinery of the Co-operative Department will be streamlined so as to be of effective use in the implementation of Government policy of rehabilitating use the economy of weakers sections through co-operative societies It has been decided to earmark one Joint Registrar of Co-operative Societies in the Office of the Registrar.of Co-operative Societies exclusively for attending to misappropriation cases etc ,if necessary the question of sanctioning supporting staff will also be examined. In their very nature, the co-operatives are voluntary organisations run exclusively by the non-officials. The Government Department of Co-operation function as the friend, philosopher and guide of the non-official co-operators. It is in this context that the Government expect devoted service and whole hearted support of the non-official co-operators and also of the Honourable Members of this Legislature in making the Co-cperative Movement purposeful. It is hoped that such support will be availabe to the Government in an abundant measure.

సహకారం

ఒక దేశంయొక్క అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో సహకారోద్యమం వహించవలసిన పాత్రను గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ముఖ్యంగా దేశ ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు ఈ ఉద్యమం వ్యాప్తవ్యమైవున్న ఈ తరుణంలో దీనికి ఎంతైనా ప్రాధాన్యత వున్నది గతంలో 1973-74 సంవత్సరానికి సహకారశాఖ డిమాండును గురించిన వివరణ గౌరవనీయ సభ్యులు అందజేయబడింది. ఆ వివరణలో, సహకార సభ్యులు సామాజిక ఆర్థికప్రగతికి శక్తివంతమైన చైతన్యవంతమైన సాధనాలుగా రూపొందాలంటే సహకారోద్యమానికి నూతన స్వరూపం ఇవ్వడం అవసరమని సూచించిన సంగతిని ఈ సందర్భంలో గుర్తుచేస్తున్నాను. గత రెండు మూడేండ్లలో ప్రభుత్వం సహకారోద్యమానికి పరిక్రోత్తరూపం ఇవ్వగలగడం ముదావహమైన విషయం. అయితే అంతటితో తృప్తిపడి వూరుకోవడానికి వీలులేదు. అయిదవ పంచవర్ష ప్రణాళికలో ఇది మొదటి సంవత్సరం. బలహీనవర్గాలవారికోసం ఇంకా అధిక సంఖ్యలో సహకార సంఘాలను ఏర్పాటుచేయటం, అలాంటి సంఘాలకు తగినంతగా ఆర్థిక సహాయం అందజేయడం, బలహీన వర్గాలకు ఆర్థిక స్థిరత్వం చేకూర్చేందుకు తోడ్పడడం ప్రభుత్వం విధానంగా వుండగలదు. అయినప్పటికి, పరపతి, వినియోగదార్లు, మార్కెటింగువంటి ఇతర రంగాలలోకూడా సహకారోద్యమాన్ని పెంపొందించవలసిన అవసరాన్నికూడా ప్రభుత్వం గుర్తించింది.

పైన పేర్కొన్న అంశాల దృష్ట్యా సహకారశాఖ తాలూకు XXXIII నెంబరు డిమాండు పరిశీలనార్థం సభకు సమర్పించబడుతున్నది. ఈ డిమాండు క్రింద రాష్ట్రంలోని వివిధ వర్గాల సహకార సంఘాలకు రుణాలు, గ్రాంట్లు, వాటా మూలధనం ఏర్పాటుకయ్యే వ్యయంక్రింద రూ. 10,55,91,000 ల మొత్తం కోరబడుతున్నది. సహకారోద్యమం వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని గురించి, ప్రభుత్వ భావి విధానం గురించి దిగువ పేరాలలో చర్చించ బడింది.

సహకార పరపతి :

సహకారోద్యమం దేశ ఆర్థిక జీవనంలోని సమస్త ప్రధాన రంగాలకు పరి వ్యాప్తమైనప్పటికీ, పరపతి సహకార సంఘాల అత్యంత ముఖ్యమైన ప్రధాన కార్యకలాపంగా వున్నది. ఆంధ్రప్రదేశ్‌లో సహకార పరపతి వ్యవస్థ స్వల్ప కాలిక పరపతికి సంబంధించినంతవరకు మూడు దశలలో పనిచేస్తున్న సంగతి గౌరవనీయసభ్యులకు విదితమే. రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసహకార బ్యాంకు పని చేస్తుంది. దానికి 25 సహకార కేంద్ర బ్యాంకులు అనుబంధమై వున్నాయి. ఈ కేంద్ర బ్యాంకులకు దాదాపు 15,000 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు అనుబంధమైవున్నాయి ఈ పరపతి వ్యవస్థద్వారా అందులో

అధిక సంఖ్యాకులుగా ఉన్న సన్నకారు రైతులు, మధ్యకారు రైతులు, వ్యవసాయ పనివారలు, భూమిలేని పేదలు, షెడ్యూల్డు కులాలు, చేతిపనివారలు, ఇతర నిరుద్యోగులకు సహాయం విస్తరింపజేయాలన్నదే సమస్య వీరికి సహాయం చేసేందుకు నేడు సహకార సంఘాల ద్వారా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోబడుతున్నది. ఈ అవసరం నిమిత్తం, బలహీనవర్గాల ప్రయోజనం నిమిత్తం సహకార సంఘాల విధానాలను పద్ధతులను తీర్చిదిద్దాలన్నది స్థూలంగా అనుసరిస్తున్న మార్గం. పరపతి విధానాలకు క్రొత్త రూపం ఇవ్వడానికి అదనంగా లేబరు కంట్రాక్టు సహకార సంఘాలను పటిష్ఠవంతం చేసే కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుపరచ బడుతున్నాయి

సమాజంలోని బలహీనవర్గాల సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడంతోపాటు వారు దోపిడికి గురికాకుండా కాపాడటానికి, వారికి మరింత రాబడి చేకూర్చడానికి రిక్షా నడిపేవారికి టాక్సీ, లారీ, ఆటోరిక్షా డ్రైవర్లు, క్షౌర కారులు, రజకులు, ప్రింటర్లు, బెండర్లు, దిక్కులేని స్త్రీలు, పరిత్యక్తలైన భార్యలు వీరందరికి సహకార సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. బలహీనవర్గాలకు ఉద్దేశించిన ఈ సంఘాలకు ప్రభుత్వం 1973-74 లో ఉదారంగా ఆర్థిక సహాయం చేసింది. 1973-74 లో రాష్ట్ర ప్రణాళిక నుండి రూ 17 352 లక్షలు ప్రత్యేక ఉపాధి పథకం క్రింద కేంద్రం సమకూర్చిన నిధినుండి రూ. 28 71 లక్షలు ఆర్థిక సహాయం చేయబడింది

(i) సమాజంలోని బలహీనవర్గాల కోసం ముఖ్యంగా రజకులు, క్షౌర కారులు, దిక్కులేని స్త్రీలు, పరిత్యక్తులైన భార్యలకోసం సంఘాల ఏర్పాటును ఎక్కువ చేయడం.

(ii) ఇంతకుమునుపు సహాయం అందని రజక, క్షౌరకార సహకార సంఘాల సభ్యులకు ఇంకను కొత్త సభ్యులకు ఆర్థిక సహాయాన్ని కలిగించడం.

(iii) వాటా మూలధనం, నిర్వహణ మూలధనం, సబ్సిడీలను పెద్ద ఎత్తున సమకూర్చి లేబరు కాంట్రాక్టు సహకార సంఘాలను పటిష్ఠవంతం చేయడం—1974-75 లో ఈ కార్యక్రమాన్ని అమలుపరచడానికి ఉద్దేశించబడింది. 1974-75 లో రాష్ట్ర ప్రణాళిక క్రింద బలహీన వర్గాల సహకార సంఘాలకు సుమారు రూ. 1 కోటి సహాయం చేయాలని ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమం క్రింద రాష్ట్ర ప్రణాళికలో ప్రభుత్వం ఇదివరకు కేటాయించిన మొత్తాల్లోకెల్ల ఇది పెద్దది.

టాక్సీ డ్రైవర్ల, స్త్రీ సంక్షేమ క్షౌరకారుల, రజకుల సహకార సంఘాలు, ప్రింటింగు సహకార సంఘాలకు ప్రభుత్వం వాటా మూలధన విరాళం మార్జిన్ వైకం మున్నగు రూపాలలో సహాయపడటం జరిగింది. ప్రభుత్వం సమకూర్చిన సహాయాన్ని పురస్కరించుకొని సహకార, వాణిజ్య బ్యాంకుల నుండి అవసరమైన నిధులను తెచ్చుకొనే విషయం ఈ సంఘాల అభీష్టం మీద ఆధారపడి వుంటుంది. 1974-75 లో సమకూర్చిన, సమకూర్చదలచిన సహాయాన్ని సంబంధించిన వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

(ఎ) టాక్సీ డ్రైవర్ల సహకార సంఘాలు :

టాక్సీ డ్రైవర్ల జీవన ప్రమాణాన్ని మెరగుపరచి ప్రైవేటు టాక్సీ యజమానుల అధీనంనుండి బయటపడేందుకు వీలుగా వారికి తోడ్పడడం ఈ పథకంయొక్క ప్రధాన లక్ష్యమై ఉన్నది. ఈ పథకం ప్రకారం వాహనం ఖరీదులో 5% సభ్యులు భరించాలి. ప్రభుత్వం 10% సమకూరుస్తుంది. వాణిజ్య బ్యాంకులనుంచి 85% పొందాలి 1973-74 వరకు 43 టాక్సీ డ్రయివర్ల సహకార సంఘాలకు టాక్సీల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వం రూ 29 57 లక్షలు సహాయం చేసింది. అద్దె కొనుగోలు పద్ధతిపై టాక్సీలు డ్రయివర్లకు కేటాయించబడుతున్నాయి. జాతీయ బ్యాంకులు ఇంతవరకు రూ. 2.88 కోట్లు మంజూరుచేశాయి. 1973-74 లో 58 మంది టాక్సీ డ్రయివర్లకు తోడ్పడే నిమిత్తం రూ 1 51 లక్షలు మంజూరయింది 1974-75 లో టాక్సీ డ్రయివర్ల సహకార సంఘాలకు రూ. 2 50 లక్షల మేరకు ఆర్థిక సహాయం సమకూర్చాలని తలపెట్టబడింది.

(బి) ఆటోరిక్షా డ్రైవర్ల సహకార సంఘాలు :

ఆటోరిక్షా డ్రయివర్ల సహకార సంఘాల పథకం ఆశయాలు, వారికి ఇచ్చే ఆర్థిక సహాయ స్వరూపం టాక్సీ డ్రయివర్ల సహకార సంఘాల విషయంలో మాదిరిగానే వుంటాయి. 1973-74 సంవత్సరంవరకు 36 సంఘాలద్వారా 1644 మంది ఆటోరిక్షా డ్రయివర్లకు ప్రభుత్వం సహాయపడే నిమిత్తం రూ. 16.98 లక్షలు మంజూరు చేసింది 891 మంది డ్రయివర్లకు తోడ్పడేందుకు 1973-74 లో 16 సంఘాలకు మొత్తం రూ. 4 00 లక్షలు మంజూరు చేయబడింది. (ఇందులో రూ. 1 50 లక్షలు కేంద్రంనుంచి లభించింది.)

ఈ సంఘాలకు మరికొంత ఆర్థిక సహాయాన్ని విడుదల చేయటానికి ముందు మిగిలిన సభ్యులకు ఆటోలను సరఫరా చేసేందుకు కృషి జరుగుతున్నది.

(సి) లారీ రవాణా సహకార సంఘాలు :

లారీలులేని లారీ డ్రయివర్లు లారీలను సంపాదించుకుని ప్రయివేటు లారీ యజమానుల ఆధీనంనుంచి బయటపడేందుకు వీలుగా లారీ రవాణా సహకార సంఘాలు ఏర్పాటయ్యాయి. వీటివల్ల ఆ డ్రయివర్లు తమ సంపాదనను యితోధికం చేసుకోగలుగుతారు. ఈ సహకార సంఘాలకు చేకూర్చే ఆర్థిక సహాయ స్వరూపం, టాక్సీ, ఆటోరిక్షా డ్రయివర్ల సహకార సంఘాల విషయంలో మాదిరిగానే వుంటుంది.

1972-73 వరకు 90 లారీలు, 25 కాంపోల ఖరీదులో 10 శాతం క్రింద ప్రభుత్వం రూ. 8.1125 లక్షలు మంజూరుచేసింది. 1973-74 లో ప్రభుత్వం ప్రత్యేక ఉపాధి పథకంక్రింద కేంద్రంనుంచి అందిన సహాయంనుంచి 75 లారీల ఖరీదులో 10 శాతం క్రింద 8.76 లక్షల రూపాయలు మంజూరుచేసింది. ఈ సంఘాలకోసం ప్రాధాన్యత ప్రాతిపదికపై వాహనాలు సేకరించడానికి కృషి జరుగుతూ ఉన్నది.

1974-75 లో వాహనాల విలువలో 10 శాతం పైకం కోసం రూ. 2.00 లక్షల మొత్తం సమకూర్చాలని సంకల్పించబడినది.

(డి) సైకిలు రిక్షాలు నడిపేవారి సహకార సంఘాలు :

అత్యధిక రేట్లు వసూలు చేస్తున్న ప్రైవేటు యజమానుల బారినుండి కాపాడడంకోసం రిక్షాలు నడిపేవారికి స్వయం ఉపాధి సౌకర్యాలు సమకూర్చే ఉద్దేశంతోను రిక్షాలాగేవారు తమ శ్రమకు లభించే ప్రతిఫలాన్ని తామే అనుభవించేటట్లు చేసి ఉద్దేశంతోనూ రిక్షాలు నడిపేవారి సహకార సంఘాలు ఏర్పాటు చేయ బడ్డాయి. ప్రస్తుతం అమలులో ఉన్న సహాయ విధానం ప్రకారం రిక్షాల కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహాయ రూపంలో ప్రభుత్వం రిక్షాల పూర్తి ఖరీదును మంజూరు చేస్తున్నది. ఈ సంఘాలు సభ్యులకు రిక్షాలు కేటాయిస్తాయి. రిక్షా ఖరీదులో 25% పైకం సబ్సిడీగా పరిగణించబడుతుంది. మిగిలిన 75% పైకాన్ని వడ్డీలేని రుణంగా పరిగణించి దానిని రోజుకు రూపాయి చొప్పున సభ్యులనుండి వసూలు చేయడం జరుగుతుంది. సభ్యులనుండి ఆ విధంగా వసూలు చేసిన పైకాన్ని ఒకరి తరువాత ఒకరికి ఇచ్చే నిమిత్తం పరిభ్రమణ నిధిగా నిర్వహించడం జరుగుతుంది. ఆ మొత్తాన్ని ముమ్మందు కొత్తగా రిక్షాలుకొనే వారి సహాయార్థం వినియోగించడం జరుగుతుంది యిప్పటివరకు 6,798 మంది రిక్షాలాగేవారికి తోడ్పడే నిమిత్తం రూ. 38.11 లక్షల మొత్తం 166 రిక్షా సహకార సంఘాలకు యివ్వడం జరిగింది 1978-74 లో స్వయం ఉపాధి కార్యక్రమం క్రింద 1920 మంది సభ్యులకు తోడ్పడే నిమిత్తం 107 సంఘాలకు రూ. 18.45 లక్షల మొత్తం మంజూరు చేయబడింది 1974-75 కార్యక్రమం రాష్ట్ర ప్రణాళికలో రూ. 10.00 లక్షల మేరకు ఆర్థిక సహాయం అందచేయాలని సంకల్పిస్తున్నది.

(ఇ) రజక, నాయీబ్రహ్మణ సహకార సంఘాలు :

రజకులు ఐస్త్రీ పట్టెలు, వాషింగ్‌సోడా మొదలైనవి కొనే నిమిత్తం నాయీబ్రాహ్మణులు కత్తెరలు రేజర్లు ఇతర పరికరాలు కొనే నిమిత్తం ప్రతి సభ్యునికి రూ. 200 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడంకోసం సంఘాలు ఏర్పాటుచేసే పథకం 1978-74 లో కొనసాగించబడింది. 6,020 మంది రజకులకు తోడ్పడే నిమిత్తం రూ. 8.42 లక్షలు 2,850 మంది నాయీ బ్రాహ్మణులకు తోడ్పడే నిమిత్తం ఇప్పటివరకు రూ. 8.28 లక్షలు రజక, నాయీ బ్రహ్మణ సహకార సంఘాలకు మంజూరు చేయబడ్డాయి. 1978-74 సంవత్సరంలో 2,070 మంది రజకులకు రూ. 4.14 లక్షలున్నూ, వెయ్యిమంది నాయీ బ్రహ్మణులకు 2.00 లక్షల రూపాయలున్నూ సహాయముగా యివ్వటమైనది. 1974-75 లో ఈ సంఘాల వాటా మూలధనం చెల్లింపు నిమిత్తం రజక సహకార సంఘాలకు రూ. 8.00 లక్షలు, నాయీబ్రహ్మణ సహకార సంఘాలకు రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయం సమకూర్చాలని ప్రతిపాదించబడింది.

(ఎ5) స్త్రీ నంక్షేమ సహకార సంఘాలు :

అనాథ స్త్రీలు, పరిత్యక్తులైన భార్యలు మున్నగువారికి ఉపాధిసౌకర్యాలు కల్పించి పునరావాసం చేకూర్చేనిమిత్త స్త్రీ సంక్షేమ సంఘాల పథకం కొనసాగించ బడింది. ఇప్పటివరకు 80 స్త్రీ సంక్షేమ సంఘాలకు రూ. 7 98 లక్షల మొత్తం సహాయంగా అందజేయబడింది. 1973-74లో ఈ సహకార సంఘాలకు రూ.2 88 లక్షల మొత్తం మంజూరుచేయబడింది 1974-75 లో ఈ సంఘాల వాటా మూల ధనవిరాళం క్రింద రూ. 2 00 లక్షలు కేటాయించాలని తలపెట్టబడినది. సంఘాలు వాణిజ్య బ్యాంకులనుండి, సహకార బ్యాంకుల నుండి అదనపు నిర్వహణ మూల ధనాన్ని సేకరించేందుకు ఈ పైకాన్ని మార్జిను పైకంగా ఉపయోగించుకోవాలని ఆశించబడుతున్నది. కుట్టు యంత్రాలు కొనే నిమిత్తం పాడి పశువులను కొని పోషించే నిమిత్తం గృహోపయోగ వస్తువులను తయారుచేసి విక్రయించే నిమిత్తం సంఘాలు సభ్యులకు సహాయాన్ని సమకూర్చవచ్చును. ఈ సంఘాలు లెక్కలు నిర్వహించ లేకపోతున్నాయి. అందుచేత గుమాస్తాలను నియమించే నిమిత్తం 1974-75 లో సంఘాలకు నిర్వహణ సబ్సిడీ సమకూర్చాలని సంకల్పించబడినది.

(జి) ముద్రణ సహకార సంఘాలు-రచయితల సహకార సంఘాలు :

ముద్రాపకులకు, బైండర్లకు, ముద్రణ పనులలో అనుభవం గడించిన తదితర వ్యక్తులకు ఉపాధి కల్పించడంకోసం రచయితల సహకార సంఘాలకు చెందిన రచయిత-సభ్యుల పుస్తకాలను ప్రచురించడం కోసం ముద్రణ ప్రచురణ సంఘాలను రచయితల సహకార సంఘాలను ఏర్పాటు చేసేపని చేపట్టబడింది 1973-74 వరకు అటువంటి 28 సహకార సంఘాలను రూ. 7.77 లక్షల మొత్తం ఇవ్వబడింది. 1973-74 లో హైదరాబాదులోని జర్నలిస్టు సహకార సంఘానికి రూ, 0.26 లక్షల మొత్తం మంజూరు చేయబడింది.

1974-74 లో ఈ సంఘాల వాటా మూలధన విరాళం క్రింగ రూ 0.70 లక్షలు ఇవ్వాలని ప్రతిపాదించబడింది. వాణిజ్య, సహకార బ్యాంకుల నుండి బ్లాకు మూలధనం, నిర్వహణ మూలధనం సేకరించేందుకై సహకార సంఘాలకు వీలు కల్పించడానికి ఈ పైకం వాటా మూలధన విరాళంగా కేటాయించబడింది.

(హెచ్) లేబరు కాంట్రాక్టు సహకార సంఘాలు :

సమాజంలోని బలహీనవర్గాలలో ఎక్కువభాగం శారీరక శ్రమ చేసేవారై ఉంటారు ఈ వర్గాలకు చెందిన హరిజనులు, షెడ్యూల్డు తెగలు మొదలైన వారి ప్రయోజనార్థం కార్మిక సహకార సంఘాల కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడింది. కూలీలకు తగు మజూరీలు అందేటట్లు చూడడంకోసం, కంట్రాక్టర్ల దోపిడీ నుండి వారిని కాపాడడం కోసం పబ్లికు వర్క్సు నిర్వహణలో ఇప్పుడున్న కంట్రాక్టు విధానాన్ని క్రమేణా మార్చాలని ఈ కార్యక్రమం ఉద్దేశిస్తున్నది.

ప్రస్తుతం ప్రభుత్వ సహకార రంగాల ద్వారా వెనుకబడిన ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాలదృష్ట్యా కార్మిక సహకార సంఘాలు ఆతోధికమైన ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి.

1972-73 లో కార్మిక సహకార సంఘాలకు రూ. 1.99 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడింది. 1973-74 లో ఈ మొత్తం రూ. 4 562 లక్షలకు పెంచబడింది వివరాలు యీ క్రింది విధంగా ఉన్నాయి.

		రూ.
(1)	నిర్వహణ సబ్సిడీ ..	20,000.00
(2)	వాటా మూలధన విరాళం ...	1,96.200.00
(3)	నిర్వహణ మూల ధనం ...	2,40,000.00
	మొత్తం ...	4,56,200.00

పబ్లిక్‌వర్క్స్‌శాఖ, రైల్వేలు మొదలైనటువంటి పబ్లిక్ సంస్థలు ఈ సహకార సంఘాలకు పనులు కల్పించే అవకాశం ఉన్నది కాబట్టి పబ్లిక్‌వర్క్స్‌శాఖ వద్ద రైల్వేలు మున్నగు పబ్లిక్ సంస్థలవద్ద కంట్రాక్టర్లుగా రిజిస్టరు చేయించుకోవలసిందిగా లేబరు కాంట్రాక్టు సహకార సంఘాలకు సలహా ఇవ్వబడింది.

ఎక్కువ పనులు చేపట్టి ఎక్కువమంది సభ్యులకు ప్రయోజనం కల్పించేందుకై సహకార సంఘాలకు వీలు కల్పించే నిమిత్తం 1974-75 లో కార్మిక సహకార సంఘాకు రూ 6.85 లక్షల మొత్తం సమకూర్చాలని తలపెట్టబడింది. ఈ సంఘాలకు నిర్వహణ మూలధనం యావత్తూ సమకూర్చేందుకు ప్రభుత్వానికి వీలు కాందున నిర్వహణ మూలధనార్థం ఈ సంఘాలు సహకార బ్యాంకులను, వాణిజ్య బ్యాంకులను కోరవలసి ఉన్నది. ఋణాలు, అడ్వాన్సులపై బ్యాంకులు 11 శాతం నుండి 12 శాతం చొప్పున వడ్డీని విధిస్తున్నందున సంఘాలు తమకు లభించే మార్జిను పైకాలనుండి వడ్డీని తీర్చడానికి కష్టమౌతున్నది. 6 నుండి 7 శాతం వడ్డీ చొప్పున రుణాన్ని పొందడానికి సంఘాలకు వీలు కల్పించే నిమిత్తం 1974-75 లో 5 శాతానికి మించని రేటు చొప్పున వడ్డీ సబ్సిడీ ఇవ్వడానికి సంకల్పించబడింది. 1974-75లో పరికరాల కొనుగోలు నిమిత్తం యీ సంఘాలకు రుణాన్ని, సబ్సిడీని సమకూర్చాలని ప్రతిపాదించబడింది.

(ఐ) ఉపాధి, ఉత్పత్తిదోహక సంఘాలు:

విద్యావంతులైన నిరుద్యోగుల కోసం ఈ శాఖ కార్యక్రమాలను చేపట్టింది. వివిధ అధ్యయనాంశాలలో విద్యావంతులైన నిరుద్యోగులకు తోడ్పడే నిమిత్తం ఈ క్రింది సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి :

(1) పైలెట్లు, గ్రౌండ్ ఇంజనీర్లు, వ్యవసాయ పట్టభద్రులకు తోడ్పడే నిమిత్తం వ్యవసాయ, సాధారణ విమానయాన సంఘం ఈ సంఘం వాణిజ్య పద్ధతిపై వ్యవసాయ విమానయానపు పనిని చేపడుతుంది.

(2) రవాణా రంగంలో ప్రవేశించదలచిన, డ్రైవింగు లైసెన్సులున్న విద్యావంతులైన వ్యక్తులకు మిని బస్ సొసైటీ

(3) హోమియోపతి డాక్టర్లు, ఎం. బి. బి. ఎస్. డాక్టర్లు మొదలైన వారికి సహకార డిస్పెన్సరీలు, ఔషధశాలలు.

(3) రవాణా రంగంలో చేరదలచిన. డ్రైవింగు లైసెన్సులు కలిగిఉన్న విద్యావంతులైన వారికి ఉపాధి, ఉత్పత్తి దోహక సహకార టాక్సీ సంఘాలు.

(4) భూగర్భ శాస్త్రవేత్తలు, భూ భౌతిక శాస్త్రవేత్తలుమున్నగువారు ప్రయోజనార్థం సహజ వనరుల అభివృద్ధి సహకార సంఘం. భూగర్భ జలాలు సర్వే చేయడం, బావులు త్రవ్వడానికి అనువైన స్థలాలు నిర్ణయించడం నీటి నిర్వహణను గురించి రైతులకు సలహాలు ఇవ్వడం-ఈ పనులను ఈ సంఘం చేపడుతుంది.

(6) శాస్త్రీయ పద్ధతులపై ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు రైతుల సర్వీసు కేంద్రాలు.

(జె) పనివారికోసం సహకార కాంటీన్ :

ప్రైవేటు కాంట్రాక్టరు నడుపుతున్న కాంటీన్ మూసివేయబడిన ఫలితంగా ఉద్యోగంలో నుండి తొలగించబడిన పనివారలకు ఉపాధి కల్పించే నిమిత్తం 29-3-1974 తేదీన "న్యూ ఎం ఎల్.ఏస్. కాన్‌టీన్ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ" అనే పేరుగల సంఘం ఒకటి రిజిస్టరు చేయబడింది. 1974-75లో కాంటీన్ వాటా మూలధనం విరాళం కోసం రూ 15,000 లు, మేనేజరు ఖర్చులను భరించడానికి రూ. 10,000 లు రాష్ట్రం వాటా క్రింద కేటాయించాలని ప్రతిపాదించబడింది. పెట్టుబడి వ్యయంలో కొంత భాగాన్ని భరించేందుకు, బ్యాంకుల నుండి అవసరమైనమేర నిర్వహణ మూలధనం సేకరించేందుకు సంఘానికి వీలుకల్పించే నిమిత్తం ఈ వాటా మూల ధనం ఉద్దేశించబడింది.

(కె) ఆటోమొబైలు విడిభాగాల సహకార సంఘాలు :

లారీ. టాక్సీ, ఆటోరిక్షా డ్రైవర్ల కోసం పెక్కు సహకార సంఘాలు ఏర్పాటు చేయబడినందున ఈ సహకార సంఘాల డ్రైవర్లకు సబ్సిడైన రేట్ల ప్రకారం విడిభాగాలు సరఫరాచేసే అవసరం ఏర్పడింది. ఇందుకోసం సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. అవసరమైన విడిభాగాల సేకరణ నిమిత్తం ఆర్థిక సహాయం అంద జేయ బడుతున్నది ఈ సహకార సంఘాలు పెట్రోలు బంకులను కూడా నడుపుతున్నాయి.

(ఎల్) బలహీన వర్గాల సహకార సంఘాలకోసం ప్రత్యేక సిబ్బంది :

సమాజంలోని బలహీనవర్గాల వారికోసం 1972-73 నుండి అనేక సహకార సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. సంఘాలు సక్రమంగా పనిచేసేటట్లు చూడడానికి లెక్కలు నిర్వహించడానికి సంఘసభ్యులను మార్గదర్శక సలహాలు అవసరమైనందున 1974-75 లో బలహీనవర్గాల వారి సహకార సంఘాల పర్యవేక్షణ మార్గదర్శిత్వం నిమిత్తం ఒక్కొక్క డివిజనుకు ఒక సీనియరు ఇన్స్పెక్టరును నియమించాలని సంకల్పించబడింది ఇంతేకాక జంటనగరాలలో బలహీన వర్గాలకు చెందిన సహకార సంఘాలు అనేకం ఉన్నాయి. వాటికి ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందజేసి అవి సక్రమంగా పని చేసేటట్లు చూడడం కోసం ప్రత్యేక విభాగం ఒకటి ఏర్పాటుచేయాలని ప్రతిపాదించబడింది.జంటనగరాలలోని బలహీన వర్గాల వారి సహకార సంఘాల పర్యవేక్షణ నిమిత్తం ఈప్రత్యేక విభాగం పనిచేస్తుంది. ఇందులో ఒక డిప్యూటీ రిజిస్ట్రారు, తదితర సిబ్బంది ఉంటారు.

సహకార వ్యవసాయం

భూమిలేని పేదవారికి, సన్నకారు రైతులకు లాభదాయకమైన ఉపాధి సౌకర్యాలు సమకూర్చటమే కాకుండా భూమిలేని పేదవారికి భూమి సమకూర్చడానికి ఆవశ్యకోత్పత్తిని ఇనుమడింపచేయడానికి గాను సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలు, సహకార ఉమ్మడివ్యవసాయ సంఘాలను అభివృద్ధి పరచాలని సహకార వ్యవసాయ పథకం ఉద్దేశిస్తున్నది, ఇప్పటివరకు రాష్ట్రంలో 774 సహకార సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి ఇప్పటివరకు సాధారణ వ్యవసాయ విధానం క్రింద వ్యవసాయ సంఘాలకు రూ 15.74 లక్షల మేరకు ఆర్థికసహాయం మంజూరు చేయబడింది. సాధారణ వ్యవసాయ విధానం క్రింద సహకార వ్యవసాయ సంఘాలకు వాటా మూలధన విరాళం మధ్యకాలిక రుణం, గోదాము పశువుల పెద్దు నిర్మాణం కోసం ఋణం. సబ్సిడీ, నిర్వహణ సబ్సిడీ రూపంలో రూ 12,200 మేరకు ఆర్థిక సహాయం అందజేయబడింది.

(ఎ) తూర్పు గోదావరిజిల్లా కోనసీమ ప్రాంతంలో సహకార వ్యవసాయం అభివృద్ధి :

నేను గత బడ్జెటు ప్రసంగంలో వివరించిన విధంగా ఆప్పుడున్న శ్రేత్రకూలీల సహకార సంఘాల స్థానే, తూర్పుగోదావరి జిల్లా కోనసీమ ప్రాంతంలో 200 సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలను ఏర్పాటుచేసే బృహత్ ప్రణాళికను ప్రభుత్వం ఆమోదించింది ఇప్పటివరకు 142 సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సంఘాలు 9 928 ఎకరాల మేరకు లంక భూములను కౌలుపై సేకరించాయి. బృహత్ ప్రణాళిక క్రింద పనిచేసే వ్యవసాయ సంఘాలకు ప్రభుత్వం రూ. 11.25 లక్షల ఆర్థిక సహాయాన్ని

సమకూర్చింది. కోనసీమ బృహత్ ప్రణాళిక పరిధిలోని వ్యవసాయ సంఘాల పటిష్ఠీకరణ పర్యవేక్షణ పనులు చూసే నిమిత్తం ఒక డిప్యూటీ రిజిస్ట్రారు, కొంత సిబ్బంది ఉన్నారు.

(ii) కృష్ణా జిల్లా దివిసీమ ప్రాంతంలోని సహకార వ్యవసాయ అభివృద్ధి.

ఈ బృహత్ ప్రణాళిక క్రింద దివిసీమలో గల 29,047 ఎకరాల ప్రభుత్వ బంజరు భూములు, లంక భూములలో సుమారు 10,900 మంది భూమిలేని పేద వారికి నివాసమేర్పరచాలని లాభదాయకమైన ఉపాధి సమకూర్చాలని తలపెట్ట బడింది ఇప్పటివరకు 220 సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సంఘాలకు రూ 7.06 లక్షల ఆర్థిక సహాయం లభించింది. దివిసీమ బృహత్ ప్రణాళిక ప్రాంతంలోని సహకార వ్యవసాయ సంఘాల ఏర్పాటు నిర్వహణ పనులు చూసేందుకు డిప్యూటీ రిజిస్ట్రారు ప్రాజెక్టు ఆఫీసరుతో సహా ప్రత్యేక సిబ్బంది నియమించబడినది.

(iii) బంజరు భూములను సేద్యార్హం చేసి భూములులేని పేదలకు పునరావాసం కల్పించే పథకం (ఉప్పల్ సంఘం పథకం):

సాగు చేయదగిన బంజరు భూములలో భూములులేని వ్యవసాయ కూలీలకు, వారి కుటుంబాలకు నివాసం కల్పించేందుకు ప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసింది. ప్రభుత్వం బంజరు భూముల విషయంలో సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు ఏర్పాటు అవుతాయి ఇంతవరకు ఈ పథకం క్రింద 58 సంఘాలు ఏర్పాటయ్యాయి ఈ సంఘాలకు 7,738 ఎకరాల భూమి అప్పగించబడింది ఇంతవరకు ఈ పథకం క్రింద రూ. 36.97 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడింది.

1973-74 లో చిత్తూరు జిల్లాలో 3,440 ఎకరాలు బంజరు భూమి సేద్యార్హం చేసి భూమిలేని వ్యవసాయ కూలీలకు పునరావాసం కల్పించే నిమిత్తం 11 సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. ఈ సంఘాలను ఉప్పల్ సంఘం పథకం క్రింద ఏర్పాటయిన సంఘాలతో సమానంగా పరిగణిస్తారు. బంజరు భూములను సేద్యార్హం చేసే నిమిత్తం రాయలసీమ ప్రత్యేకాభివృద్ధి నిధుల నుంచి రూ. 9.95 లక్షల మేరకు ఆర్థిక సహాయం కూడ ఇవ్వబడింది.

(iv) ప్రత్యేక ఉపాధి కార్యక్రమం:

ఈ ప్రత్యేక ఉపాధి కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిక్రింద భారత ప్రభుత్వం సమీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాన్ని ఆమోదించింది. ఈ కార్యక్రమం రెండు పథకాలు చేరుతున్నాయి అవి ఏవంటే (1) భూమి కాలసైజేషను, సమిష్టి వ్యవసాయ సంఘాలకు సంబంధించిన పథకం. (2) భూమి, నీటివనరుల అభివృద్ధికి సంబంధించిన ఉమ్మడి పథకం ప్రభుత్వం భూమి కేటాయించిన భూమిలేని వ్యక్తులు, ఆదివాసులు, హరిజనులకు సహాయం

అంచనా వేసి వారు రైతులుగా నిలబడ గలిగేటట్లు తోడ్పడం, కేటాయించిన భూములు బాగా సాగుక్రిందకు వచ్చేటట్లు చూడటం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అయివున్నది భూమి, నీటివనరుల అభివృద్ధి పథకంక్రింద హరిజనులు, గిరిజనులు, భూమిలేని కూలీలు బావులు త్రవ్వుకుని, ఆ బావులనుంచి విద్యుచ్ఛక్తి సహాయంతో నీరు తోడుకునే సౌకర్యం కలిగించేందుకు ఆర్థిక సహాయం అంద జేయబడుతుంది ఇంతవరకు రూ. 229 06 లక్షల మేరకు ఆర్థిక సహాయం అంద జేయబడింది

సాధారణ విషయాలు

మాజీ శాసన సభ్యులు శ్రీ జి. శివయ్యగారు అధ్యక్షులుగా ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది సహకార వ్యవసాయ సంఘాలు పని చేస్తున్న తీరు తెన్నులను సవివరంగా పరిశీలించి సహకార వ్యవసాయ విధానాన్ని అభివృద్ధి పరిచేందుకు తగు మార్గాలు సూచించడంకోసం ఈ సంఘం ఏర్పాటు అయింది. ఈ సంఘం ఇటీవలనే పరిశీలనకు నివేదికను అంద జేసింది ఈ నివేదిక పరిశీలనలో వున్నది.

పర్యవేక్షక సిబ్బంది ఖర్చు క్రింద రూ 8.00 లక్షలు సమకూర్చడానికి అదనంగా 1974–75 లో 21 సహకార వ్యవసాయ సంఘాలకు రూ. 8.20 లక్షల మేరకు ఆర్థిక సహాయం సమకూర్చేందుకు సంకల్పించబడింది, ఇప్పుడున్న సహకార వ్యవసాయ సంఘాలను తిరిగి పటిష్టవంతం చేసేందుకు ఒక కార్యక్రమం రూపొందించబడుతున్నది.

వాడకందార్ల సహకార సంఘాలు :

ధరలను అదుపులోపెట్టి వాడకపు వస్తువులు సరసవు ధరలలో అందరకు లభించేటట్లు చూడడంకోసం నగరాలు, పట్టణ ప్రాంతాలు, ఒక మాదిరి పట్టణ ప్రాంతాలలో పెక్కు వాడకపుదార్ల సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పెక్కు చర్యలు తీసుకున్నది ఇందుకు భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం సమకూర్చింది రాష్ట్రంలో 28 సహకార కేంద్ర స్టోర్లు ఉన్నాయి. వీటిలో దిగువతెల్పిన 12 స్టోర్లు డిపార్టుమెంటల్ స్టోర్లు నడుపుతున్నాయి.

"హైదరాబాదు, (సికిందరాబాదు, పాతబస్తీ,) విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, గుంటూరు, కర్నూలు, ఆదోని, అనంతపురం, చిత్తూరు, నిజామాబాదు, వరంగల్లులలో కేంద్ర స్టోర్లు హైదరాబాదు సహకార కేంద్ర వ్యాపార సంఘ డిపార్టుమెంటు స్టోరు నెలకొల్పే నిమిత్తం ఇటీవలనే భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేసింది. హైదరాబాదు సహకార కేంద్ర వ్యాపార సంఘం లిమిటెడు మినహా మిగిలిన డిపార్టుమెంటు స్టోర్లు అన్నీ పని చేస్తున్నాయి. ఈ సంఘంకూడ త్వరలోనే పని ప్రారంభించగలదు. మన రాష్ట్రంలో 50 వేలకు పైబడి జనాభావున్న అన్ని పాపులలోను కేంద్ర స్టోర్లు వున్నాయి. 25,000 జనాభాను మించిన ప్రతిచోట దశల వారీగా వినియోగదార్ల స్టోర్లను నెలకొల్పాలని సంకల్పించబడింది, పౌర సరఫరాశాఖ కంట్రోలు వస్తువుల

పంపిణీ పనిని డిపార్ట్ మెంటు స్టోర్లకు, ఇతరి సహకార కేంద్ర స్టోర్లకు అప్పగించడం జరిగింది. నిత్యావసర సరుకులు అన్నిటిని సరసమైన ధరకు ప్రజలకు పంపిణీ చేయడంలో ఈ కేంద్ర స్టోర్లు ముఖ్య ప్రాత వహిస్తున్నాయి.

అంతేకాకుండా ఉస్మానియా, ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాలలోని విద్యార్థులకు, సిబ్బందికి ఉపకరించే మూడు వినియోగ సహకార స్టోర్లుకూడా వున్నాయి. అనుబంధమైన సహకార కేంద్ర స్టోర్ల కార్యక్రమాలకు సమన్వయం చేయడం కోసం హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార కేంద్ర వాడకందార్ల స్టోర్ల సమాఖ్య ఒకటి ఉన్నది. జప్తు చేసినట్టి వస్తువులు, ఇతర అరుదుగా లభించే సరుకులతో పాటు కంట్రోలు బట్టను టోకున పంపకంచేసే పనిని ఈ సమాఖ్య, కేంద్ర స్టోర్ల ద్వారా నిర్వహిస్తున్నది. ఐదవ ప్రణాళికా కాలంలో వినియోగదార్ల ఉద్యమాన్ని పటిష్టంచేసి, సుస్థిరంచేయటానికి తలపెట్టబడింది. ఐదవ ప్రణాళికలో వాడకపు స్టోర్ల కోసం రూ. 80.00 లక్షలు కేటాయింపుచేయబడింది.

ప్రభుత్వ ఉద్యోగుల వాడకపు దార్ల స్టోర్లతోసహా ప్రాథమిక వాడకపుదార్ల స్టోర్లు.

జంటనగరాలలోని ఇర్రమంజిలు, విజయనగరు, మలక్ పేట ప్రభుత్వ ఉద్యోగుల కాలనీలలో మూడు, కృష్ణా జిల్లాలోని విజయవాడలో ఒకటి వీటితో కలుపుకొని (కొత్తగా ఏర్పాటైన ప్రకాశం జిల్లా మినహా) జిల్లా కేంద్రం ఒక్కొక్కదానికి ఒకటి చొప్పున రాష్ట్రంలో ఇరవై నాలుగు ప్రభుత్వ ఉద్యోగుల వాడకపుదార్ల స్టోర్లు వున్నాయి వీటిలో తొమ్మిది స్టోర్లు-హైదరాబాదు, కర్నూలు, విజయవాడ, చిత్తూరు, నల్గొండ, ఆదిలాబాదు, మలక పేట, విజయనగర్ కాలనీ, అనంతపురంలోని స్టోర్లు రద్దు అయ్యాయి ప్రభుత్వ ఉద్యోగుల వాడకపు దార్ల సహకార స్టోర్లలో సభ్యులుగా జిల్లా పరిషత్తు, పంచాయత్ సమితి, మునిసిపాలిటీలలోని, ఉద్యోగులను కూడా చేర్చుకోవడం జరిగింది ఈ స్టోర్ల మొత్తం సభ్యత్వం 85,487. వాటా మూల ధనం రూ. 5.71 లక్షలు, సాలుసరి టర్నోవరు రూ.1.48 కోట్లు.

రూ 31.44 లక్షల వాటా మూలధనంతోటి, 2 49 లక్షల సభ్యత్వం కలిగిన 787 ప్రాథమిక వాడకపుదార్ల స్టోర్లు వున్నాయి. రాష్ట్రంలో 800 మంది అంతకు ఎక్కువమంది పనిచేస్తున్న పారిశ్రామిక సంస్థలు అన్నింటిలోను వాడకపుదార్ల సహకార స్టోర్లు నడుస్తున్నాయి. వాటి మూలధనం, నిర్వహణ మూలధనం మేనేజీరియల్ సబ్సిడీవగైరాలకు ఆర్థికసహాయం చేయవలసిందిగా యాజమాన్య వర్గాలను కోరడంజరిగింది, ఇంతవరకు పారిశ్రామిక సంస్థలలో 88 వాడకపుదార్ల స్టోర్లు ఏర్పాటు చేయబడ్డాయి. వీటికితోడు రైల్వే ఉద్యోగులకోసం 28 వాడకపు దార్ల స్టోర్లు కూడా వున్నాయి

రాష్ట్రంలోని ప్రాథమిక వాడకపుదార్ల స్టోర్లకు తోడ్పడటంకోసం 1974-75 లో వాటి మూలధనం కింద రూ. 2.00 లక్షలు మేనేజీరియల్ సబ్సిడీ క్రింద రూ. 32,000 కేటాయించటానికి సంకల్పించబడింది.

గ్రామీణ ప్రాంతాలలో వాడకపువస్తువుల పంపిణీ :

రాష్ట్రంలో ఈ పథకం 1968–69 నుంచి అమలులోవున్నది. ఈ పథకం లక్ష్యాల ప్రకారం, దేశం మొత్తంమీది ధరలను అదుపులో వుంచడం కోసం రూపొందిసి ఏకీకృత కార్యక్రమం క్రింద సహకార పద్ధతిమీది గ్రామీణప్రాంతాలలో వాడకపుదార్ల కార్యకలాపాలను నిర్వహించవలసి వున్నది ప్రస్తుతం గ్రామ ప్రాంతాలలో వాడకపువస్తువులను మార్కెటింగు సంఘాలు, గ్రామీణ సంఘాలు లేదా సర్వీసు సహకార సంఘాలు పంపకం చేస్తున్నాయి, ఈ కార్యకలాపాల క్రింద 600 గ్రామీణ సంఘాలు, 100 మార్కెటింగు సంఘాలు ఏటా ఆరుకోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నాయి

మార్కెటు సంఘాలు ఈ పనిగురించి నియమించిన అదనపు సిబ్బందికి అయ్యేఖర్చును భరించడంకోసం మూడేండ్లపాటు ఐదువేల రూపాయల సబ్సిడీ వీటికి కేటాయించబడింది. బాగా పనిచేసే కొన్ని మార్కెటింగు సంఘాలు గ్రామీణ ప్రాంతాలలో వాడకపు వస్తువులను పంపిణీని సమర్థవంతంగా నిర్వహించడంకోసం వాటి వాటా మూలధనాన్ని ఎక్కువ చేయడం కోసం 1969–70, 1970–71 లలో రూ 1,90,000 లు సమకూర్చడం జరిగింది కేంద్ర వాడకపుదార్ల స్టోర్ల ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలను అనుబంధించడం ద్వారా గ్రామీణ, పట్టణ వాడకపుదార్ల మధ్య ఎక్కువ సంధానాన్ని కలిగించడం కోసం చర్యలుకూడా తీసుకోబడుతున్నాయి ఇంతవరకు 46 ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలను, కేంద్ర వాడకపుదార్ల సంఘాలకు అనుబంధించడం జరిగింది. ఈ పథకం క్రింద మార్కెటింగు సంఘాలకు మేనేజీరియల్ సబ్సిడీని సమకూర్చడం కోసం 1974–75 లో రూ 48,000 సమకూర్చబడింది.

సహకార సంఘాలద్వారా రసాయనిక ఎరువుల పంపిణీ :

రసాయనిక ఎరువుల పంపిణీ ప్రస్తుతం వివిధ ఏజెన్సీల ద్వారా వేరు వేరు స్థాయిలలో జరుగుతున్నది. రాష్ట్రీ సహకార రంగంలో ఎరువుల పంపిణీకై ఆంధ్ర ప్రదేశ రాష్ట్రీ సహకార మార్కెటింగు సమాఖ్య ప్రధాన ఏజెన్సీగా పని చేస్తున్నది. ఇది రసాయనిక ఎరువులను జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు ప్రాథమిక మార్కెటింగు సంఘాలకు, పెంపకందార్ల సహకార సంఘాలు కొన్ని టికి, ఇతర సంఘాలకు సరఫరా చేస్తున్నది. 1973 74 లో రూ. 25 కోట్లు విలువచేసే 2,43,000 మెట్రిక్ టన్నుల రసాయినిక ఎరువులను సేకరించే కార్యక్రమాన్ని మార్కెటింగు సమాఖ్య రూపొందించింది. ఈ లక్ష్యానికిగాను, 1973–74 సంవత్సరంలో రూ. 10,79,710 ల విలువచేసే 78,054 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించడం జరిగింది. అవసరమైన పరిమాణాల్లో ఎరువులు లభించకపోవడమే యిందుకు కారణం.

రసాయనిక ఎరువుల సేకరణ నిమిత్తం 1973-74 సంవత్సర కాలములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య యొక్క ఋణసామర్థ్యాలను పెంపు జేయడానికి గాను వారికి మార్జిను పైకంగా (అదనపు వాటా మూలధనం) రూ. 12 లక్షల మొత్తం యివ్వబడింది. 1974-75 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్యకు, జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు మార్జిను పైకంగా బడ్జెటులో రూ. 40 లక్షల మొత్తం సమకూర్చబడింది.

మార్కెటింగు

రాష్ట్రంలో సహకార మార్కెటింగు సంఘాలు మూడు స్థాయిలలో పని చేస్తున్నాయి. రాష్ట్రస్థాయిలో ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య, జిల్లా స్థాయిలో సహకార మార్కెటింగు సంఘాలు, తాలూకా లేదా మండి స్థాయిలో ప్రాథమిక మార్కెటింగు సంఘాలు వున్నాయి. రాష్ట్రంలో 295 ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలు, 20 జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు వున్నాయి. ధాన్యం బియ్యం సేకరణలోను, రాశి ఎరువుల అమ్మకంలోను ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య సహకార సంఘాలకు సహాయం చేస్తున్నది.

రాష్ట్రంలో 1261 గోదాములను నిర్మించే నిమిత్తం సహకార సంఘాలకు యింతవరకు రూ. 2277.299 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది. వీటిలో తర్వాత 97 గోదాములను వదలివేయడం జరిగింది మిగిలిన 1164 గోదాములకుగాను, 922 గోదాముల నిర్మాణం జరిగింది. త్వరలో మిగిలిన 242 గోదాముల నిర్మాణం పూర్తి చేయడానికి చర్య తీసుకొన బడుతున్నది. ఈ గోదాముల నిల్వశక్తి 2.66 లక్షల మెట్రిక్ టన్నులు-ప్రస్తుత 1974-75 బడ్జెటులో ఇందుకోసం రూ. 7.50 లక్షల మొత్తం సమకూర్చబడింది.

వివిధ రకాల ప్రాసెసింగు యూనిట్లు నెలకొల్పడం కోసం 31-3-1974 వరకు సహకార సంఘాలకు రూ. 389.82 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది. 1973-74 లో ఆదిలాబాదులో ప్రత్తి గిన్నింగు, ప్రెస్సింగు యూనిట్లు, కరీంనగరులో నూనె మరియు సాల్వెంట్ యూనిట్లు, కరీంనగర్ లో వనస్పతి యూనిట్లు, సాలూరులో జీడిపప్పు మిల్లు-ఈ నాలుగు మధ్య తరహా ప్రాసెసింగు యూనిట్లను నెలకొల్పడానికి సంబంధించిన పథకాలను జాతీయ సహకార అభివృద్ధి సంస్థ మంజూరుచేసింది. ప్రస్తుత సంవత్సరం, అనగా 1974-75 లో రూ. 862.00 లక్షల మొత్తం వ్యయంతో కేంద్ర రంగం పథకం క్రింద చిన్నతరహా, మధ్యతరహా, పెద్దతరహాకు చెందిన మరొక ఏడు ప్రాసెసింగు యూనిట్లను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి, జాతీయ

సహకార అభివృద్ధి సంస్థ నుంచి ఆర్థిక సహాయ మంజూరు పొందడానికి సంకల్పించ బడింది. పై మొత్తానికిగాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 69.85 లక్షల మొత్తం పెట్టుబడి పెట్టాల్సి వుంటుంది. ప్రణాళిక గరిష్ఠ పరిమితులపై వున్న నిర్బంధాల మూలంగా 1974-75 సంవత్సరానికి బడ్జెటులో ప్రణాళికా కేటాయింపుగా రూ. 10 00 లక్షలు మాత్రమే చేర్చేందుకు సంకల్పించబడింది.

1973-74 సంవత్సరంలో, ఉత్పత్తిదార్ల లెవీ క్రింద ధాన్యం వసూలుచేయ డానికై ప్రభుత్వం, తమ ఏజెంటుగా హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్యను నియమించింది. ఉత్పత్తిదార్ల లెవీ క్రింద 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యంగా నిర్ణయించబడింది బహిరంగ మార్కెటు నుండి 0.80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయవలసివున్నది. ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య తమకు సంబంధించిన సహకార సంఘాల తోడ్పాటుతో 31-3-1974 నాటికి ఉత్పత్తిదార్ల లెవీ క్రింద 45,814-00 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించింది, బహిరంగ మార్కెటులో 6,822-80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది ఆ విధంగా సమాఖ్య రూ. 403 14 లక్షల విలువజేసే మొత్తం 52,686-00 మెట్రిక్ టన్నుల పరిమాణం గల ధాన్యాన్ని సేకరించింది.

సేకరణ కార్యకలాపాలు నిర్వహించడానికిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి రూ. 4.00 కోట్లు, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార బ్యాంకు నుండి రూ. 2 00 కోట్లు రుణం తీసుకోవడానికి వీలుగా ప్రభుత్వం రూ. 6.00 కోట్లకు పూచీని యిచ్చింది. ప్రభుత్వ పూచీమీద సమాఖ్య హైదరాబాదులోని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి రూ. 2.45 కోట్లు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకారబ్యాంకు లిమిటెడు నుండి రూ. 1.93 కోట్లు అడ్వాన్సులు తీసుకుని ధాన్యం కొనుగోలు నిమిత్తం ఆ మొత్తాన్ని తనకు సంబంధించిన సహకార సంఘాలకు అందజేసింది.

హైదరాబాదులోని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడుకు సహాయం

ఈ పథకం క్రింద, పత్రికలు కరపత్రాలు ప్రచురణద్వారా రాష్ట్రంలో సహకార సూత్రాల ప్రచారానికయ్యే ఖర్చు నిమిత్తం ప్రతి సంవత్సరం రూ. 28,000లు గ్రాంటు ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార సంఘాల యూనియనుకు చెల్లించబడుతుంది కాగితం, ముద్రణ సామగ్రి ధరలు పెరిగిన దృష్ట్యా, 1974-75 లో రూ. 50,000 లు గ్రాంటుగా యివ్వాలని సంకల్పించడం జరిగింది.

సభ్యుల బోధనా పథకం : హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార యూనియను లిమిటెడు. వారు యీ పథకాన్ని అమలుపరుస్తున్నారు. జిల్లాకు ఒకరుచొప్పున 22 మంది ఎడ్యుకేషనల్ ఇన్స్ట్రక్టర్లు ఈ పథకంక్రింద పని చేయుచున్నారు, ఈ 22 మందికి ప్రత్యేక శ్రేణికి చెందిన డిప్యూటీ రిజిస్ట్రారు/ చీఫ్ ఎడ్యుకేషను అధికారి సహాయం చేస్తారు. హైదరాబాదులోని ప్రచార శాకటంలో ఒక ఇన్స్ట్రక్టరు పనిచేస్తున్నాడు. సహకార సంస్థల ఉద్యోగులకు, కార్యవర్గ సభ్యులు, యాజమాన్యసంఘ సభ్యులు సహకార సంస్థలలో సభ్యులుగా చేరబోయేవారికి సహకార విషయాలకు సంబంధించి సూత్రాల గురించి, పద్ధతులు, గురించి ఈ ఇన్స్ట్రక్టర్లు శిక్షణ ఇస్తారు.

1973–74లో పథకాన్ని అమలు జరపడంలో అయిన రూ. 1.16 లక్షల వ్యయాన్ని పూర్తిగా ప్రభుత్వం భరించింది. ఇదే పద్ధతిలో 1974–75లో కూడ పథకాన్ని అమలు జరపాలని సంకల్పించబడింది.

జూనియర్ సిబ్బందికి శిక్షణ : ఈపథకం క్రింద హైదరాబాదు, విజయవాడ, రాజమండ్రి, అనంతపురంలలో నాలుగు జూనియర్ సహకార శిక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇవి సహకార సంస్థలలో పనిచేస్తున్న అనధికార ఉద్యోగులకు సహకార సూత్రాలగురించి, పద్ధతులు గురించీ, ఇందుకు సంబంధించిన తదితర విషయాలలోను 30 వారాలపాటు శిక్షణ నిస్తాయి. పైనపేర్కొన్న నాలుగు కేంద్రాలు కాక నేరుగా నియమించబడే జూనియర్ ఇనస్పెక్టర్లకు. సీనియర్ ఇనస్పెక్టర్లకు శిక్షణ నిచ్చేందుకు హైదరాబాదు కేంద్ర సహకార సంస్థ ఒకటి వుంది. అన్ని శిక్షణా కేంద్రాల్లో డిప్యూటీ రిజిస్ట్రార్లు ప్రిన్సిపాళ్ళుగాను, సహకార సబ్ రిజిస్ట్రార్లు లెక్చెరర్లుగాను పని చేస్తున్నారు. 1973–74లో అనగా 1974 జూలై తో అంతమయ్యే ప్రస్తుత కాలంలో నాలుగు కేంద్రాలలో 58 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతున్నారు. 1973–74లో ఈ పథకం అమలు జరగడానికిగాను రూ. 3.02 లక్షల మొత్తం వెచ్చించబడింది. 1974–75లో కూడ రూ. 3.00 లక్షల వ్యయంతో ఈ పథకాన్ని అమలుజరపాలని సంకల్పించ బడింది.

శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఉపకారవేతనం : నాలుగు సహకార శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న అనధికారులైన అభ్యర్థులకు ఆచరణాత్మక శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి నెలకు రూ, 40.00ల చొప్పున ఉపకార వేతనం, నెలకు రూ. 20·00ల ప్రయాణ భత్యం చెల్లించబడుతుంది. 1973–74లో ఈ పథకం క్రింద రూ. 1.071 లక్షలు వ్యయమయింది. 1974–75లో ఇందునిమిత్తం రూ. 1.32 లక్షలు కేటాయించాలని సంకల్పించబడింది

ఇంటర్మీడియట్, సీనియరు అధికారులకు శిక్షణ : ఈ పథకం క్రింద, వివిధ ఏజన్సీలు నడిపే వేర్వేరు శిక్షణ కోర్సులలో శిక్షణకై వివిధ తరగతులకు చెందిన శాఖలో అధికారులను పంపడం జరుగుతున్నది. హెచ్.డి పి శిక్షణకై 13 గ్రూరు సీనియర్ ఇనస్పెక్టర్లు, ఒక సహకార సబ్ రిజిస్ట్రారు పంపబడ్డారు. దీనికి అయిన వ్యయం రూ. 41,883లు. 1974–75లో కూడ శిక్షణ కోర్సులకు అధికార్లను పంపాలని సంకల్పించబడింది. ఇందుకై రూ. 1 351 లక్షలు కేటాయించబడింది,

ముగింపు

బలహీన వర్గాల వారికి సేవచేసేందుకు వీలుగా సహకార సంస్థలను తీర్చి దిద్దాలన్నది ప్రభుత్వ విధానంగా కొనసాగగలదు. ఇందుకై ఉద్దేశించిన కార్యక్రమాలకు ఆతోధికంగా నిధులను కేటాయించడం మూలంగా కొంతవరకు దీనిని సాధించవచ్చును. అయితే సహకారోద్యమంలో అధికారులూ, అనధికారులూ ద్విగుణీకృతంగా కృషి చేయడం అవసరం. సహకార సంఘాలద్వారా బలహీన వర్గాల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచాలనే ప్రభుత్వ విధానాన్ని అమలు జరపడంలో శక్తివంతమైన సాధనంగా ఉపకరించేటట్లు సహకార శాఖ పరిపాలనా యంత్రాంగం రూపొందించబడుతుంది. దుర్వినియోగం కేసులు మొదలైనవాటి పనిచూసే నిమిత్తం సహకార సంఘాల రిజిస్ట్రారు కార్యాలయంలో సహకార సంఘాల జాయింటు రిజిస్ట్రారును నియమించాలని నిశ్చయమయింది అవసరమయితే సహాయక సిబ్బందిని మంజూరు విషయంకూడ పరిశీలించడం జరుగుతుంది. స్వాభావికంగా, సహకార సంఘాలు కేవలం అనధికారులు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలు సహకార సంఘాల అనధికార నిర్వాహకులకు మిత్రుడుగా, తాత్వికునిగా, మార్గదర్శకునిగా ప్రభుత్వ సహకార శాఖ పనిచేస్తుంది. ఈ సందర్భాన్నివురస్కరించుకుని సహకార ఉద్యమాన్ని ప్రయోజనాత్మకంగా తీర్చిదిద్దడంలో సహకార సంఘాల అనధికార నిర్వాహకులు, గౌరవనీయులైన శాసన సభ్యులు తమ సహాయ సహకారాలను, అండదండలను అందజేయగలరని ప్రభుత్వం ఆశిస్తున్నది అట్టి సహాయ సహకారాలు, అండదండలు సంపూర్ణంగా ప్రభుత్వానికి లభించగలవని విశ్వసించబడుతున్నది.